ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 272 పేజీలు: 12 వెల: 6.50

'మహా' ఎన్నికల్లో రాజుకుంటున్న అసమ్మతి 5లో

హెజ్బుల్లా అధినేతగా నయీం ఖాసిమ్



మంగళవారం న్యూఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ కొత్తపథకాన్ని ప్రారంభించి లబ్దిదారుకు కార్డు అందచేస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో ఆరోగ్యమంత్రి జెపి నడ్డా తదితరులు

## వృద్ధుల ఆరోగ్యానికి రూ.5లక్షల కొత్తపథకం

### ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యబీమా పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

### 70యేళ్లు పైబడిన వారికి వర్తింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయుష్మాన్‌భారత్ హెల్త్ బీమా పథకాన్ని ఢిల్లీ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు అమలు చేయడం లేదనిప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆక్షేపణ వ్యక్తం చేసారు. ఆయుష్మాన్‌భారత్ స్కీమ్‌ను 70 యేళ్ల వయో పరిమితికి తాము విస్తరించిన >>2

# 'అక్రమ ఇసుక'పై కొరడా

### మద్యం ధరలు పెంచి అమ్మినా క్షమించం

## ఈ వ్యవహారాల్లో రాజకీయ జోక్యాన్ని సహించం

### ప్రజాప్రతినిధులు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు



**విజయవాడ, అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మద్యం ధరలు పెంచి అమ్మినవారిపై ,ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు ఉంటాయని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఈ విషయంలో రాజకీయ జోక్యాలను సహించేది లేదన్నారు.ప్రజా ప్రతినిధి,మంత్రులు,ఇతర నాయకులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.మద్యం ధరలు, ఇసుక లభ్యత సరఫరాలపై అధి కారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్షను నిర్వహించారు. కొత్త మద్యం పాలసీ అమలు విధానాన్ని ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు. మద్యం ధరల విషయంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి. మద్యం షాపుల్లో ఎవరైనా ఎంఆర్‌పి ధరలకు మించి ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా ఉపేక్షించవద్దని అధికారులకు సీఎం ఆదేశించారు. ఎంఆర్పికి మించి మద్యం అమ్మకాలు జరిపినట్లు రుజువైతే మొదటిసారి అయితే రూ.5 లక్షలు ఫైన్ వేయాలని తురువాత కూడా తప్పు చేస్తే సదరు షాపు లైసెన్స్ రద్దు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్ట్ షాపులను అనుమతించవద్దని అధికారులకు తెలిపారు. లిక్కర్ షాపుల యజమానులు ఎవరైనా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ వారిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. బెల్ట్ షాపులకు మద్యం అమ్మే లిక్కర్ షాపులకు మొదటిసారి తప్పు చేస్తే రూ.5లక్షలు అపరాధ రుసుము విధించాలని మళ్లీ నిబంధనలు ఉల్లంఘిస్తే వారి లైసెన్స్ రద్దు చేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మద్యంపై కఠినంగా ఉండాలన్న సీఎం ఎన్‌డిపిఎల్ రాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశం. ఆదేవిధంగా ఐడి లిక్కర్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి . ప్రతి షాపులో సిసి కెమేరాలు ఉండేలా చూడాలని ఫిర్యాదుల కోసం ఒక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశం. ఈ రెండు వ్యవస్థల పర్యవేక్షణకు సెంట్రల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం. ప్రతి షాపు వద్ద మద్యం ధరల పట్టిక తప్పకుండా ఉండేలాచూడాలని ఆదేశం. మదన యం షాపుల వద్ద ఆకస్మిక తనిఖీలు, మద్యం అక్రమ నిల్వలపై దాడులు చేయాలని సూచన. అనంతరం ఇసుక లభ్యత సరఫరా అంశాలపై తాజా పరిస్థితిని వివరించిన అధికారులు. ఇసుక లభ్యత పెంచాలని, అన్ని రీచ్‌ల నుంచి ఇసుక సులభంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం. పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ ఇసుక కూడా తరలిపోవడానికి వీల్లేదని అధికారులకు స్పష్టం చేసిన సీఎం.ఇసుక విషయంలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే మొదటగా సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్న సీఎం. ఇసుక విష యంలో తప్పులు జరిగితే ముందుగా అధికారులపైనే చర్యలు ఉంటా యని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి.మద్యంపాలసీ ఇసుక విషయంలో ప్రభు త్వం స్పష్టమైన విధానంతో ఉందని, దాన్ని క్షేత్రస్థాయి వరకు సక్రమంగా అమలు అయ్యేలా చూడాల్సి న బాధ్యత అధి >>2



అటవీ శాఖ యాంటీ పోచింగ్ సెల్ రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం విడుదల చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, తదితరులు

## వేటాడితే కఠిన చర్యలు

### వన్య ప్రాణులను కాపాడుదాం

### అటవీ అధికారులు నిఘా పెంచాలి

### డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** వన్య ప్రాణులను వేటాడడం చంపడం అక్రమ రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఉంటాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల హెచ్చరించారు. అడవులను సంరక్షించడం, వన్యప్రాణులను కాపాడటం మనందరి బాధ్యత. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు మనది వసుదైక కుటుంబమన్నారు. భూమ్మీద మనతో పాటు సహజీవనం చేస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదుల పట్ల కరుణ చూపాలని, వాటికి మన లాగే బతికే హక్కు ఉందన్నారు. తన క్యాంపు కార్యాలయంలో వన్యప్రాణాల సంరక్షణ కోసం అటవీశాఖలోని యాంజీ పోచింగ్ సెల్ రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. వన్య ప్రాణుల వేట, అక్రమ రవాణా సమాచారం ఉంటే యాంటీ పోచింగ్ సెల్‌కు తెలిపేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్య ప్రాణులను వేటాడడం, చంపడం, అక్రమ రవాణా చేయడం నిషేదం, ఎవరైనా వన్యప్రాణులను వేటాడటం. అటవీ సంపదన నాశనం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇది మంచి ప్రభుత్వం బాధ్యతగల ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నుంచి ప్రభుత్వం తో పాటు బాధ్యత గల ప్రభుత్వం. ముఖ్యంగా అటవీశాఖ అధికారుల విధులకు కట్టుబడి ఉన్నారు. చిత్తూరు జిల్లాకౌండిన్య అభయారణ్యంలో ఇటీవల >>2

## 32 మంది డిప్యూటీ కలెక్టర్ల బదలీ

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో భారీగా డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు 32 మందిని బదిలీ చేస్తూ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం ఏడుగురు డిప్యూటీ కలెక్టర్లకు ఏపీ సీఆర్డీఏలో పోస్టింగ్ ఇచ్చారు. ప్రోటోకాల్ డైరెక్టర్‌గా టి.మోహన్ రావును నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పి. రచనను నియమించారు. శ్రీకాళహస్తి దేవాలయం ఈవోగా టి.బాపిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏపీ శిల్పారామం సొసైటీ సీఈఓగా వి.స్వామినాయుడును నియమించారు. సీసీఎల్ఏ సహాయ కార్యదర్శిగా డి.లక్ష్మి రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

### విజయవాడలో ఈవెంట్ డ్యాన్సర్ అనుమానాస్పద మృతి

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** నగరంలోని అజిత్ సింగ్‌నగర్‌లో ఈవెంట్ డ్యాన్సర్ అనుమానస్పద స్థితిలో మృతిచెందారు. మృతురాలిని బంటుపల్లి వెంకటలక్ష్మిగా గుర్తించారు. ఆమె కాకినాడ నుంచి వచ్చి గత కొంతకాలంగా విజయవాడలో ఉంటున్నారు. అద్దెకు ఉంటున్న ఇంట్లోనే ఉరి వేసుకున్న స్థితిలో వెంకటలక్ష్మి మృతదేహం కనిపించింది. శరీరంపై గాయాలు ఉండ >>2



మంగళవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

## గవర్నర్‌తో ముఖ్యమంత్రి భేటీ

### రేపటి నుంచి అమలయ్యే దీపం పథకం, బడ్జెట్ సమావేశాలపై గవర్నర్‌తో చర్చించిన సిఎం చంద్రబాబు

### గవర్నర్ సతీమణి ఆరోగ్యంపై పరామర్శించిన సిఎం దంపతులు

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నగర శివారుల్లోని ఉండవల్లి నుంచి రాజ్‌భవన్‌కు ఈ సాయంత్రం తరువాత సీఎం చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరితో కలిసి చేరుకున్నారు. ఆ సందర్భంలో రాజ్‌భవన్ అధికారులు వారికి స్వాగతం పలికారు. అనం తరం వారిని గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సం దర్భంగా గవర్నర్ సతీమణి సమీరా ఆరోగ్యపరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు అడిగి తెలుసుకున్నారు.ఆమె తర్వగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆ తరువాత ఇరువురు బేటీ అయ్యారు. ఈ క్రమంలో వారిద్దరి నడుమ పలు అంశాల ప్రస్తావనకు వచ్చాయి. ఏపీలో ఈ నెల 31 నుంచి దీపం పథకం ఆరంభమవుతుంది. వచ్చేనెల 2వ వారంలో ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి.ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి ఆర్థిక ప్రణాళికను ప్రభుత్వం ప్రవేశపెట్టడంతోపాటు పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నది.రాష్ట్రంలో ఉచిత ఇసుక, మద్యంపాలసీ అమలుల్లోకి వచ్చాయి. వీటితోపాటు పలు కీలక నిర్ణయాలు ప్ర >>2



అమెరికాలో సత్యనాదెళ్లతో మంత్రి నారా లోకేశ్

## మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్లతో మంత్రి నారా లోకేశ్ భేటీ

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్ మైక్రోసాఫ్ట్‌సీఈవో సత్యనాదెళ్లతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఐటీ నైపుణ్యాభివృద్ధి అంశాలపై ఆయనతో చర్చించారు. రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు సాంకేతిక సహకారం అందించాలని లోకేశ్ కోరారు. అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తీర్చి దిద్దేందుకు సహకరించాలని ప్రతిపాదించారు. ఏపీని సందర్శించాలని ఈ సందర్భంగా సత్య నాదెళ్లను లోకేశ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్‌తో పాటు క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ రంగాల్లో మైక్రోసాఫ్ట్ సంస్థ గ్లోబల్ లీడర్‌గా ఉందన్నారు. ఈ ఏడాది అక్టోబర్‌కు మైక్రోసాఫ్ట్ 3.1 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌గా ఉందని తెలిపారు. 2023లో మైక్రోసాఫ్ట్ 211.9 బిలియన్ డాలర్ల ఆదాయం ఆర్జించిందన్నారు.

## ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభం

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కోసం బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఆధార్, రేషన్ కార్డు ఉన్న ప్రతి గ్యాస్ వియోగదారుకు రూ.851 రాయితీ రానుంది.

నాలుగు నెలలకొక సిలిండర్ చొప్పున ఏటా 3 ఉచిత సిలిండర్లు పంపిణీ చేయనున్నారు. వినియోగ దారుడు చెల్లించిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాకు నగదు బదిలీ అవుతుంది. నవంబర్, డిసెంబర్ , జనవరి , ఫిబ్రవరి, మార్చి నెలలకు మొదటి సిలిండర్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం ఈ నెల 31 నుంచి ప్రారంభం కానుంది.

## సమస్యను నాబిడ్డలే పరిష్కరించుకొంటారు..

### వారిని రెచ్చగొట్టకండి.. అన్యాయం జరిగిన బిడ్డ వైపు ఉండడం తల్లిగా నా ధర్మం, సామాజిక మాధ్యమాల్లో కల్పిత కథలు రాయకండి

### వైఎస్సార్ అభిమానులకు విజయమ్మ బహిరంగలేఖ



**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** "రెండు చేతులు ఎత్తి మనవి చేస్తున్నా మీ అందరికి, మీ ఆడబిడ్డగా విజ్ఞప్తి చేస్తున్నా, దయ చేసి ఈ కుటుంబం గురించి,నా పిల్లల గురించి తక్కువ చేసి మాట్లాడవద్దని కోరుతున్నా, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో కల్పిత కథలు రాయవద్దు,దూషణలు చేయవద్దు,ఈ కుటుంబం మీద నిజమైన ప్రేమ ఉంటే, ఇంతకంటే ఎక్కువ మాట్లాడవద్దు, నీటి కన్నా రక్తం చిక్కనైనది" అంటూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సతీమణి వైఎస్సార్ అభిమానులకు బహిరంగ లేఖ రాసారు. నా కుటుంబానికి ఏ దిష్టి తగిలిందో అర్థం కావట్లేదని లేఖలో విజయమ్మ పేర్కొన్నారు, జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే చాలా చాలా బాధవేస్తోందన్నారు.జరగకూడనివన్ని నా కళ్ళ ముందే జరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఎవ్వరికి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు మాట్లాడుతున్నారు. రాజశేఖర్‌రెడ్డిని ప్రేమించే ప్రతి హృదయానికి,ఈ కుటుంబాన్ని ఆదరించి అక్కున చేర్చుకున్న ప్రతి ఒక్కరికి మీ విజయమ్మ చేస్తున్న అభ్యర్థన,ఇప్పుడు జరుగుతున్న సంఘటలను చూస్తుంటే మనసుకు చాలా,చాలా బాదేస్తుంది. ఇంటిగుట్టు,వ్యాధి రట్టు అని పెద్దలంటారు. తెరిచిన పుస్తకం అని రాజశేఖరరెడ్డి ఎప్పుడు అనేవారు. అయితే ఇలా కాదు, చెప్పాలంటే రాజశేఖరరెడ్డి,నేను,నా పిల్లలు చాలా సంతోషంగా ఉండే వాళ్ళం.,నా కుటుంబానికి ఏ దిష్టి తగిలిందో నాకు అర్థం కావడం లేదు.నేను అడ్డుకోవడానికి ఎంత ప్రయత్నించినా, జరగకూడనివి అన్ని నా కళ్ళ ముందే జరిగిపోతున్నాయి. మా కుటుంబం గురించి ఎవ్వరికి తోచింది వాళ్ళు మాట్లాడుతున్నారు. అబద్దాల పరంపర కొనసాగుతుంది. తెలిసి కొంత,తెలియక కొంత మాటాడుతున్నారు.అవి ఎక్కడెక్కడికోపోతున్నాయి, ఇవి కొనసాగకూడదు, నా పిల్లలిద్దరికి కాదు,చెప్పాలంటే రాష్ట్రానికి కూడా ఇది మంచిది కాదు, నేను మీ ముందుకు ఈ విషయంగా రాకూడదనుకున్నా,అయినా రావాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఈ కుటుంబం గురించి తప్పుగా మాట్లాడే వారందరిని ఒకటి అడుగుతున్నా,ఈ కుటుంబాన్ని ప్రేమించిన వారు మీరు,మా జీవితంలో మీరందరూ భాగమనుకుంటున్నాను,ఇది రాజశేఖరరెడ్డి కుటుంబం >>2

## వెలిగొండ త్వరలో పూర్తి

### ప్రాజెక్టు మొదటి, రెండు టన్నెల్స్‌ను పరిశీలించిన మంత్రి రామానాయుడు



మంగళవారం వెలిగొండ ప్రాజెక్టును పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు, తదితరులు

**పెద్దదోర్నాల, అక్టోబరు 29, ప్రభాతవార్త:** వెనుకబడిన ప్రాంతాల జీవనాడి, దుర్భిక్ష ప్రాంత వరప్రసాదిని శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి సాగు, తాగునీరందిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం కొత్తూరు సమీపంలోని వెలిగొండ ప్రాజెక్టు మొదటి, రెండు టన్నెల్స్‌ను మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట >>2

## ఎంపి మిధున్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

**విజయవాడ.అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నేత,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. పుంగనూరు అల్లర్ల కేసులో ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన మిథున్‌రెడ్డి పిటిషన్లను హైకోర్టు విచారించింది.ఈ రెండు కేసుల్లో ఆయనతోపాటు మరో అయిదుగురికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది.ఇకవారిపై ఎటువంటి చర్యలకు ఉపక్రమించవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

**ముంబాయి నటి జత్వాని కేసులో నిందితుడు విద్యాసాగర్‌ను కస్టడీ కోరిన పోలీసులు:** ముంబాయి నటి జత్వాని కేసులో కీలక నిందితునిగా ఉన్న కుక్కల విద్యాసాగర్‌ను >>2


మంగళవారం వెలిగొండ ప్రాజెక్టు వద్ద అధికారులతో మాట్లాడుతున్న మంత్రి రామానాయుడు

# వెలిగొండ త్వరలో పూర్తి

>> శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, మార్కాపురం, సంతనూతలపాడు, కనిగిరి, గిద్దలూరు, కందుకూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, కందుల నారాయణరెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఏపీ టూరిజం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ పర్యాటక అభివృద్ధి శాఖ సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకరన్, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల టీడీపీ ఇన్‌ఛార్జిలు లక్ష్మీ, గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఛీఫ్ ఇంజనీరింగ్ శ్యాంప్రసాద్, ఎస్ఈఈ అబూతాలిబ్‌లు కలిసి మంగళవారం వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి పర్యటించారు. అక్కడ నేరుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, కలెక్టర్ తీవ్రమైన ఎండలో మోటారు సైకిళ్లపై రెండున్నర కిలోమీటర్లు ప్రయాణించి ఇటీవల కురిసిన వర్షాలకు కడప రాజుపాలెం వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ గట్టు వద్ద కోతకు గురైన ప్రదేశం వద్దకు చేరుకున్నారు. కోతకు గురైన ఫీడర్ మెయిన్ కాలువను పరిశీలించి మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తయినట్లు రైతులను మోసం చేశారని, వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేస్తున్నామన్న భ్రమ కల్పించిన రోజును చూస్తే నిర్వాసితులకు ప్రారంభోత్సవం రాకుండా నిర్వాసితులకు నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేసి వెలిగొండ ప్రాజెక్టును నిర్వీర్యం చేశాడన్న దానికి ఉత్తుత్తి ప్రారంభోత్సవమే నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం లాగా మోసం, దగా లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వెలిగొండ ప్రాజెక్టును త్వరలో పూర్తి చేసి సాగు నీరు, తాగునీరు అందించేందుకు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులకు సంబంధించి ఒక రోడ్ మ్యాప్‌ను తయారు చేసుకుని ఎన్ని రోజులకు పనులు పూర్తి చేసుకోగలుగుతాం, ఎన్ని నిధులు అవసరమవుతాయి అనే విషయాలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి నివేదించి పనులు ఎంత త్వరగా పూర్తి చేయాలో అంత త్వరగా పూర్తి చేసి సాగు, తాగునీరు అందించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి వివరించారు. ఫీడర్ కాలువ ఏడు ఎనిమిది ప్రదేశాల్లో గండ్లు పడ్డాయని, నిర్వాసితులకు సుమారు 900 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉన్న గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిర్వాసితులకు చెల్లించలేదని మాయమాటలతో ప్రాజెక్టు పూర్తయిందని ప్రారంభోత్సవం చేయడం సిగ్గుచేటన్నారు. ఈ పనులను మిగిలిపోయిన పనులు పెండింగ్ పనులు పూర్తి చేయాలంటే మరో రెండు సంవత్సరాలు కూడా పడుతుందని, ఈ పనులు పూర్తి చేయకుండానే నీరు వదిలితే ఫీడర్ కాలువ మరి కొన్ని గండ్లు పడటమే కాక దిగువ భాగం నున్న గ్రామాలకు ప్రమాదం ఏర్పడుతుందని, అందుకే వెలిగొండ ప్రాజెక్టులో ఉన్న అన్ని పెండింగ్ పనులు, ఫీడర్ కాలువ పనులు, టన్నెల్ పనులు గురించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందించాలన్నదే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామని ఉద్ఘాటించారు. ఐదేళ్ళ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వెలిగొండ ప్రాజెక్టు అడుగు ముందుకు వేయలేదని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏటికేడు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తానని ప్రజలను నమ్మబలికిస్తూ తన ఐదేళ్ల పాలనను వెల్లదీసుకొనిపోయాడని, పనులు మాత్రం చేయకుండా యధాతధంగా ఉంచి పోయాడని వివరించారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రజల రైతుల ఆశాజ్యోతి అయిన వెలిగొండ ప్రాజెక్టును పోలవరం తర్వాత ప్రాజెక్టుగా గుర్తించడం జరిగిందని, మొన్న వరదలప్పుడు బుడమేరు వద్ద స్వయంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గర ఉండి గండ్లు పూడ్చారు. ఈ ప్రాజెక్టును కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

# 'అక్రమ ఇసుక'పై కొరడా

>> కారులపై ఉందన్న ముఖ్యమంత్రి. ప్రజల జేబులు గుల్ల చేసేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించాల్సిన పనిలేదని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఈ ఇసుక,మద్యం అంశాలపై నిఘా ఉంచాలన్నారు. వీటిపై సమీక్షలకు అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. ఇసుక విషయంలోతప్పులు జరిగితే అధికారులు పైనే ముందుగా చర్యలు తీసుకుంటామని ఉల్లంఘనలకు వారే బాధ్యత వహించాలని చంద్రబాబు తేల్చిచెప్పారు. ఇసుక లభ్యత పెంచండి రీచ్‌ల వద్దకు సులభంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయండి. పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ ఇసుక కూడా వెళ్లడానికి వీల్లేదు. ఇసుక, మద్యం విధానాల్లో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉంది. ఇది క్షేత్రస్థాయి వరకు సక్రమంగా అమలయ్యేలా చూడాలి. ప్రజల జేబుల్ని గుల్ల చేసేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించొద్దు అని చంద్రబాబా సూచించారు. వీటి పర్యవేక్షణకు త్వరలో సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# వృద్ధుల ఆరోగ్యానికి రూ.5లక్షల కొత్తపథకం

>> ప్పటికీ ఉచిత చికిత్స అందనందుకు ఢిల్లీ, బెంగాల్ వయోవృద్ధులకు ప్రధాని క్షమాపణలు చెప్పారు. 70 ఏళ్లుపైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్యబీమా సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా మంగళవారం ఈపథకాన్ని ప్రధానిమోడీప్రారంభించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను చిన్నారుల వ్యాక్సినేషన్‌కు ఉద్దేశించినయూవిన్ పోర్టల్‌కూడా మోడీప్రారంభించారు. ఆయుష్మాన్ భారత్‌లో బెంగాల్, ఢిల్లీ ప్రభుత్వాలుచేరలేదని, రాజకీయ వృత్తికి సంబంధించి, అడ్డుగోడల కారణంగా ఆరాష్ట్రాల్లో అనారోగ్యంతో ఉన్నవారికితాను సేవచేయలేకపోతున్నట్లు తెలిపారు. సొంతప్రజల ప్రయోజనాలను రాజకీయాలకోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవుపలికారు. వైద్యచికిత్సలకోసం ఇళ్లు,భూములు నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేదప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యంచేయించుకోలేని నిస్సహాయతనుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచననుంచే ఆయుష్మాన్‌భారత్ పథకం పుట్టిందని చెప్పారు. ఈ పథకం ద్వారా పేదలకు ఐదు లక్షలవరకూ ఉచితవైద్యం అందుతున్నదని ఆరుకోట్లకుపైగా దేశప్రజలు ప్రయోజనం పొందుతారని వివరించారు. కుటుంబంలో 70కి పైబడిన వారు ఇద్దరుంటే వారికి 50శాతం చొప్పున ప్రయోజనం అందుతుందని అన్నారు. సిజిహెచ్ఎస్,ఎక్స్‌సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ, హెల్త్‌స్కీం, ఆయుష్మాన్ సెంట్రల్‌ఆర్మ్‌డ్ పోలీస్ ఫక్షర్స్ పథకాలకింద ఉన్నవయోవృద్ధులు వాటిని కానీ ఎబిపిఎంజెఏవైనిగాని ఎంచుకోవచ్చని ప్రైవేటు వైద్య ఆరోగ్యబీమా, కార్మికరాజ్యబీమా కిందప్రయోజనంపొందుతున్నవారు ఈప్రయోజనం పొందవచ్చన్నారు.

# వేటాడితే కఠిన చర్యలు

>> చిరుత పులిని చంపిన నిందితులను మూడు రోజుల్లో పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. అలాగే పల్నాడు జిల్లాలో అరుదైన జంతువును చంపిన నిందితులను వ్యవధిలో అదుపులోకి తీసుకున్నారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా వన్యప్రాణులను వేటాడినా, చంపినా, అక్రమ రవాణాకు పాల్పడినా అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురండి. 18004255909 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించండి. అలాగే అటవీ సంపదను నాశనం చేసినా అక్రమ మైనింగ్‌కు పాల్పడిన అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్, చిరంజీవ్ చౌదరి, అటవీ శాఖ ఉన్నతాధికారులు ఎ.కె. నాయక్, శరవణన్, రాహుల్ పాండే శాంతిప్రియ పాండే తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం సీఎం చంద్రబాబును కలిసిన భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్

# సీఎం చంద్రబాబును కలిసిన కపిల్‌దేవ్

## గోల్ఫ్ కోర్టు ఏర్పాటుపై ఇరువురి మధ్యచర్చ

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి ఉండవల్లిలో సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ కోర్టు ఏర్పాటుపై చర్చించారు. సమావేశం అనంతరం కపిల్ దేవ్ మీడియాతో మాట్లాడారు. క్రీడలపై సీఎం చంద్రబాబు చాలా ఆసక్తిగా ఉన్నారు. గోల్ఫ్ గురించి ప్రత్యేకంగా చర్చ మా మధ్య జరిగింది. ఇండియన్ గోల్ఫ్‌కు అధ్యక్షుడిగా ఉన్నా. ఎక్కడ భూమి ఇస్తారనేది ప్రభుత్వానిదే నిర్ణయం. స్పోర్ట్స్ సిటీ ఇస్తే చాలా సంతోషిస్తా అని కపిలన దేవ్ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు తమ అభ్యర్దన పట్ల అత్యంత ఉత్సాహన్ని చూపించారన్నారు. చంద్రబాబు గోల్ఫ్ విషయంలో తమకు హామీ కంటే ఆశ్శీస్సులు అందించారన్నారు. రాష్ట్రంలో గోల్ఫ్ గురించి ముందుగా విస్తృత ప్రచారం చేస్తామన్నారు. అనంతపురం అమరావతి విశాఖలో గోల్ఫ్‌కోర్సులు పెడతామని కేశినేని చిన్న తెలిపారు. ఏపీ అంబాసిడర్‌గా ఉండాలని కపిల్‌దేవ్‌ను కోరాం. రాష్ట్రంలో గోల్ఫ్ అభివృద్ధి చేయాలనే యోచనలో ఉన్నామన్నారు. గోల్ఫ్ డ్రైవింగ్‌కు రేంజ్ లు సిద్దం చేస్తాం. తదుపరి సమావేశాల్లో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ఏపీ క్రీడాకారులు అంతర్జాతీయంగా ఆడేలా చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాకారులను వెలికి తీస్తాం అని తెలిపారు. అంతకు ముందు ప్రత్యేక విమానంలో విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కపిల్‌దేవ్‌కు విజయవాడ ఎంపి కేశినేని చిన్ని స్వాగతం పలికారు.

# అనుమానాస్పద మృతి

>> ఉండటంతో స్థానికులు హత్యగా భావిస్తున్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.

# హైకోర్టులో ఊరట

>> వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీ సులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఆ మేరకు వారు కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేసారు.పిటిషన్‌ను న్యాయస్దానం విచారణకు స్వీకరించింది,.ఈ కేసులో కీలక సమాచారాన్ని నిందితుడి వెల్లడించాల్సి ఉందని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు.అతన్ని కస్టడీలో ఉంచి విచారించేందుకు అనుమతిని కోరారు.

# గవర్నర్‌తో ముఖ్యమంత్రి భేటీ

>> భుత్వం తీసుకుంటుంది.ఈ అంశాలన్నింటిని సీఎం చంద్రబాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు.విజయవాడలో దాదాపు పూర్తి వరద సహాయక చర్యలను అందించిన విషయాన్ని వివరించారు.కేంద్రం నుంచి రాజధాని అమరావతి, పునర్ నిర్మాణ పనులకు,పోలవరం ప్రాజెక్టుకు అందుతున్న సహకారాన్ని గురించి సీఎం చంద్రబాబు గవర్నర్ వద్ద ప్రస్తావించారు.సీఎం చంద్రబాబుకు గవర్నర్‌కు జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ దీపావళి శుభాకాంక్షలను తెలిపారు.సీఎం చంద్రబాబుకుడా ఆయనకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.గవర్నర్‌ను సీఎం చంద్రబాబు సముచిత రీతిన సత్కరించి జ్ఞాపికను అందించారు.

# ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలి

## పులికాట్ ముఖద్వారం పూడికతీతకు చర్యలు
## 2025నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు
## తిరుపతిలో మంత్రి అనగాని సత్యప్రసాద్

**తిరుపతి,అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాంటివని, రెండూ అబివృద్ధిచెందాలని సూచనల మేరకు అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్రరెవెన్యూ మంత్రి, తిరుపతిజిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్ నిర్దేశం చేశారు. తిరుపతి జిల్లాలో పులికాట్ సరస్సుముఖద్వారం పూడికతీత పనులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో గంజాయి అనే పదం వినపడకూడదని, తిరుపతి జిల్లాలో ఇదే నినాదంతో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ అంశంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రజలపై భారం పడిందని, ఇప్పటి ప్రభుత్వం భారం మోపకూడదనే ఆలోచన చేస్తోందన్నారు. 2025నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లుభవనాలశాఖ రోడ్లను తయారుచేయాలని ప్రణాళికలు రూపొందించామన్నారు. తిరుపతి జిల్లాలో అధికారులు సమన్వయంతో, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలన్నారు. ఇన్‌ఛార్జిమంత్రి హోదాలో అనగాని మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, సంయుక్తకలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి నగర కమిషనర్ మౌర్య, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్,జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పాల్గొన్నారు. తిరుపతి జిల్లా అభివృద్ధికి అందరూ కలసికట్టుగా పనిచేద్దామని మంత్రి అనగాని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లాను అతిధ్యరంగం, పర్యాటక పరంగా మరింత అభివృద్ధిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక ఇసుక విధానంలో ప్రభుత్వం పారదర్శకంగా ఉందని, లాభాలు వచ్చే అవకాశం ఉన్నా ప్రజలకు ఉచితంగా అందించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. ఇసుక రవాణాలో ఎవరూ కూడా జోక్యం చేసుకోవద్దని సూచించారు. ఇసుకను తీసుకెళ్ళడానికి ఎలాంటి అభ్యంరాలు లేవని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పనిచేస్తే ముఖ్యమంత్రి ఆశయాలకు మనవంతు సహకారమందిస్తామన్నారు.



# సమస్యను నాబిడ్డలే పరిష్కరించుకొంటారు..

>> రాజశేఖరరెడ్డికి మేము ఎంతో మీరు కుడా అంతే, ఆయన మమ్మల్ని ఏలా ప్రేమించారో .మిమ్మల్ని అంతగానే ప్రేమించారు.మీరు ఇంత కంటే ఎక్కువగా మా కుటుంబాన్ని ప్రేమించారు.ఆదరించి అక్కున చేర్చుకున్నారు.అది నేను ఎన్నటికి మరిచిపోలేను. ఇందుకు జన్మంతా మీకు రుణపడి ఉంటూ,హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.ఇటీవల వైవీ సుబ్బారెడ్డి,విజయసాయిరెడ్డి తదితరులు మాట్లాడుతున్నది,వాళ్ళు ప్రేమించే వైఎస్సార్ గురించేనని మరిచారు.తీస్తున్నది ఆయన కుటుంబ పరువు అనే స్పృహ లేకుండా ఎన్నో అసత్యాలు చెప్పారు.ఆయన బతికి ఉండగానే ఆస్తులు పంచేసారన్నారు.ఇది అవాస్తవం,. వైఎస్సార్ పిల్లలు ఇద్దరు పెరుగుతున్న రోజుల నుంచి ఆస్తులు పాప పేరు మీద, అలాగే కొన్ని ఆస్తులు జగన్ పేరు మీద పెట్టారు, అది ముమ్మాటికి ఆస్తులు పంచడం కాదు,. వైస్సాఆర్ బతికి ఉండగానే షర్మిలకు ఆస్తులు ఇచ్చారంటూ ఓ లిస్ట్ చదివారు.అలాగే జగన్ పేరు మీద పెట్టిన ఆస్తులు లిస్టు చదివి ఉండాల్సిందన్నారు.కొన్ని ఆస్తులు బిడ్డలు ఇద్దరి పేరు మీద పెట్టారు, విజయసాయిరెడ్డి ఆడిటర్‌గా ఉన్నారు.అన్ని ఆయనకు తెలుసు.వైవీ సుబ్బారెడ్డి తమ ఇంటి బంధువుగా ఎంవోయూపై సాక్షి సంతకం పెట్టారు.వైఎస్సార్ చివరి రోజుల్లో జగన్ ఆయనకు ఇచ్చిన మాట "నాన్నా, నీ తరువాత ఈ లోకంలో పాప మేలు కోరే వారిలో నేను మొదటి వాడిని, అని చెప్పింది నిజం అన్నారు." నాలో నాతో వైఎస్సాఆర్" అనే పుస్తకంలో ఈ విషయం ఎప్పుడో రాసాను, విజయవాడలో నా సమక్షంలో ఆస్తుల్లో ఇవి జగన్‌కి,ఇవి పాపకు అనుకున్నాం,చ2019లో రాసిన ఒప్పంద పత్రమే ఇది.,ఇది జగన్ నోటితో చెప్పి,రాసిన ఎంవోయునే ఇది అన్నారు.పాపకు హక్కు ఉంది కాబట్టే రూ.200కోట్లు డివిడెంట్లు ఇచ్చాడు.ఒప్పంద పత్రాన్ని అనుసరించి అటాచ్‌మెంట్‌లో లేవు కాబట్కేట సరస్వతి షేర్స్ 100శాతం, ఎలహంక ప్రాపర్టీలో 100శాతం పాపకు వెంటనే ఇస్తానని జగన్ మాట ఇచ్చి సంతకం పెట్టాడు.అటాచ్‌మెంట్‌లో లేని ఆస్తుల విషయంలో పాపకు అన్యాయం జరిగింది.పాప బాగానికి వచ్చిన భారతీ సిమెంట్స్, సాక్షి మీడియా. వైఎస్సాఆర్ ఇల్లు ఇలాంటివి కేసులు తరువాత ఇవ్వాల్సి ఉంది.209 వరకు కలిసే ఉన్నాం.పాపను వ్యాపారంలో ఇన్వాల్వ్ చేయలేదు.తల్లిగా అన్యాయం జరిగిన బిడ్డ వైపు ఉండటం నా విధి,ధర్మం, నా బిడ్డలు ఇద్దరు వారి సమస్యను వారే పరిష్కరించుకుంటారు. 'మీ రేవ్వరు నా బిడ్డలను రెచ్చగొట్టవద్దు., నేను నమ్మిన దేవుడు నా బిడ్డల సమస్యలను పరిష్కరిస్తాడని నమ్ముతున్నారు.నా బిడ్డలిద్దరు సమాధాన పడతారన్న నమ్మకాన్ని విజయమ్మ తన లేఖలో స్పష్టం చేసారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 351995
2nd Prize Rs.7000/- 08152
3rd Prize Rs.3500/-
12128 16036 43308 44009 49793
55398 67930 69466 85586 99983
4th Prize Rs.200/-
0188 0333 2830 2849 3059
3145 4407 4422 5784 6789
5th Prize Rs.100/-
0491 0879 1637 1702 1713
2621 3152 3957 5969 9742
6th Prize Rs.50/-
0006 1522 3438 4992 6857 8726
0099 1627 3514 5073 6968 8758
0140 1829 3749 5129 6973 8768
0364 2002 3898 5204 6999 8833
0504 2037 4179 5218 7063 8853
0674 2049 4311 5363 7208 8894
0700 2055 4480 5613 7360 8934
0754 2173 4539 5686 7631 8968
0768 2273 4541 5840 7860 9133
1062 2301 4563 6052 7867 9136
1124 2416 4592 6207 7912 9154
1165 2521 4637 6360 8116 9178
1254 2650 4701 6371 8411 9249
1350 2676 4722 6403 8423 9497
1416 2727 4786 6540 8438 9781
1506 2903 4836 6625 8557
1507 3357 4920 6741 8690

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 814124
2nd Prize Rs.7000/- 23326
3rd Prize Rs.3500/-
03664 14046 27921 51537 56063
79145 81210 85410 91760 98858
4th Prize Rs.200/-
0459 0672 1423 2993 3042
4226 6457 6835 7001 7973
5th Prize Rs.100/-
0281 1805 1851 2327 2452
4285 4617 5940 7710 8948
6th Prize Rs.50/-
0220 2118 3415 5574 7620 9026
0235 2304 3505 5603 7657 9072
0365 2316 3547 5608 7669 9153
0375 2345 3774 5732 7691 9396
0455 2448 3949 5819 7845 9474
0473 2500 4239 5845 7877 9493
0668 2541 4502 5933 8124 9532
0690 2627 4518 5942 8175 9570
0910 2672 4638 6090 8198 9682
1045 2685 4741 6164 8254 9794
1186 2742 4743 6418 8339 9818
1240 2899 4794 6788 8369 9830
1252 2953 4926 6802 8428 9882
1297 3050 5089 7134 8551 9936
1469 3083 5114 7262 8676 9938
1547 3199 5431 7394 8717
1822 3214 5486 7513 8950

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 378723
2nd Prize Rs.7000/- 16374
3rd Prize Rs.3500/-
12521 17574 18876 24102 43359
51817 61011 75117 81701 83013
4th Prize Rs.200/-
1124 1736 3250 3676 5216
6029 6580 7352 7389 9084
5th Prize Rs.100/-
0005 1900 5085 5149 6446
7737 7987 8340 8607 9048
6th Prize Rs.50/-
0032 1619 3101 5264 7444 8783
0080 1630 3102 5273 7464 8844
0090 1800 3191 5394 7476 8859
0179 1842 3377 5663 7599 8881
0584 1922 3468 5700 7775 8885
0723 2031 3520 5703 7920 8914
0732 2089 3528 5782 8017 9207
0815 2097 3608 6176 8083 9220
0942 2100 3656 6330 8253 9356
0996 2298 3899 6430 8275 9508
1073 2333 3983 6564 8346 9544
1129 2417 4124 6679 8373 9566
1231 2539 4347 6807 8374 9811
1323 2749 4791 6884 8504 9865
1359 2980 4802 7173 8591 9927
1570 3040 5106 7335 8621
1575 3081 5124 7344 8709

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 763182
2nd Prize Rs.7000/- 60971
3rd Prize Rs.3500/-
05982 07795 25743 27715 45080
76205 89333 89650 94986 99367
4th Prize Rs.200/-
0897 1216 2473 2757 3204
6143 7005 8015 8163 9566
5th Prize Rs.100/-
2745 3366 4093 4673 5098
5969 6710 7080 7427 9454
6th Prize Rs.50/-
0021 1435 3590 5283 7400 8887
0166 1705 3629 5305 7425 8897
0224 1999 3901 5453 7496 8986
0252 2013 3952 5594 7620 9003
0384 2042 3979 5607 7708 9130
0560 2365 4075 5670 7736 9131
0735 2406 4281 5875 7877 9166
0789 2460 4337 6024 8087 9257
0811 2609 4443 6182 8091 9292
0877 2672 4620 6262 8106 9325
0952 2812 4706 6379 8115 9401
1179 2873 4730 6566 8166 9414
1204 2929 4840 6567 8177 9688
1255 3040 4871 6617 8285 9744
1281 3120 5046 6620 8661 9935
1370 3354 5137 6700 8673
1379 3458 5201 6811 8814

KUMARAN SERIES Dr No:18
1st Prize Rs.100000/- 227664
2nd Prize Rs.7000/- 43756
3rd Prize Rs.3500/-
03922 30601 34691 35582 48782
56942 57130 58622 63949 88144
4th Prize Rs.200/-
0622 0715 3419 3661 4054
5041 5323 5999 7187 8811
5th Prize Rs.100/-
0206 4618 5645 5844 6797
7383 8614 9283 9461 9852
6th Prize Rs.50/-
0037 2341 3497 5746 7124 8674
0099 2383 3694 5755 7163 8725
0130 2437 3754 5961 7487 8773
0202 2460 3757 5971 7514 8839
0301 2474 4180 6249 7585 9102
0631 2480 4197 6264 7652 9254
0825 2492 4234 6378 7671 9334
0843 2516 4240 6476 7699 9389
1143 2636 4291 6538 7700 9523
1243 2855 4313 6601 7713 9731
1581 2868 4440 6631 7823 9751
1584 2878 4524 6691 7979 9776
1908 2991 4554 6705 8036 9842
2007 3053 4723 6728 8114 9845
2018 3156 5244 6852 8373 9974
2048 3444 5350 7023 8465
2293 3490 5428 7029 8646

VISHNU SERIES Dr No:18
1st Prize Rs.100000/- 635224
2nd Prize Rs.7000/- 54295
3rd Prize Rs.3500/-
04952 18351 29921 38569 39029
40668 73653 85395 87283 92648
4th Prize Rs.200/-
2362 2637 3571 4778 5137
7600 8275 8281 8650 8710
5th Prize Rs.100/-
2371 2747 2798 3418 4562
4641 7724 7799 8235 8942
6th Prize Rs.50/-
0162 1477 3321 5378 6536 8513
0170 1912 3378 5460 6589 8567
0240 1924 3691 5461 6775 8589
0256 2064 3726 5476 6884 8828
0398 2148 3796 5534 6898 8850
0415 2264 4038 5536 7034 9030
0462 2378 4066 5552 7112 9092
0553 2650 4113 5573 7310 9101
0680 2739 4150 5585 7565 9133
0690 2753 4346 5601 7641 9159
0705 2877 4526 5608 7645 9174
0759 3015 4545 5678 7788 9189
0799 3036 4547 5751 7920 9394
0821 3098 4581 5798 8022 9432
0855 3173 5100 5967 8043 9439
1146 3215 5112 6250 8103
1298 3278 5163 6507 8461

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 598679
2nd Prize Rs.7000/- 46172
3rd Prize Rs.3500/-
03362 05801 30252 32123 58221
61442 92249 92451 96765 99089
4th Prize Rs.200/-
0024 2818 4432 4823 6445
7464 8998 9103 9253 9915
5th Prize Rs.100/-
2735 3568 3574 4839 5066
7555 8212 8335 8732 9073
6th Prize Rs.50/-
0027 1446 3429 5693 7680 8834
0079 1566 3466 5829 7697 8919
0134 1584 3579 6100 7761 8975
0155 1764 3922 6133 7768 9086
0275 1864 4193 6138 7869 9147
0389 1977 4435 6201 7921 9255
0471 2114 4440 6428 7944 9353
0475 2223 4543 6534 8041 9386
0540 2597 4743 6887 8062 9443
0707 2743 4992 6912 8152 9504
0743 2753 5014 6927 8259 9540
0749 2877 5106 7225 8395 9686
0752 3044 5114 7231 8423 9762
1048 3234 5238 7452 8535 9813
1149 3365 5374 7531 8623 9992
1335 3367 5590 7625 8646
1378 3426 5592 7656 8660

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 854454
2nd Prize Rs.7000/- 42181
3rd Prize Rs.3500/-
09108 12166 15367 35074 38132
59777 62641 71402 78196 93725
4th Prize Rs.200/-
0543 0545 1957 2437 2477
3430 4758 6337 6656 8051
5th Prize Rs.100/-
0420 1651 3583 3771 5953
7352 7466 7534 7622 8191
6th Prize Rs.50/-
0158 2175 3941 5633 7251 8706
0207 2262 4015 5903 7302 8745
0253 2328 4097 5937 7349 8779
0430 2364 4152 6116 7411 8833
0617 2509 4254 6125 7450 8841
0645 2625 4338 6200 7460 9016
0715 2706 4475 6250 7566 9216
0748 2952 4784 6321 7573 9237
0806 3047 4942 6401 7591 9396
0897 3074 4974 6477 7778 9405
0925 3078 5066 6670 7839 9419
1087 3333 5145 6672 8090 9493
1126 3562 5360 6891 8166 9611
1197 3595 5396 6916 8255 9836
1214 3696 5434 6986 8267 9840
1940 3766 5533 7110 8298
2088 3887 5545 7208 8583

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 725649
2nd Prize Rs.7000/- 07918
3rd Prize Rs.3500/-
07061 07834 32012 46705 54033
68669 77711 78010 84123 86866
4th Prize Rs.200/-
0971 0986 3035 4617 5214
5492 6591 7230 8054 8947
5th Prize Rs.100/-
2834 3867 3960 5782 6865
7516 7640 7801 8510 8869
6th Prize Rs.50/-
0077 1488 3191 4853 6979 9042
0082 1501 3218 5020 7046 9084
0363 1510 3244 5128 7064 9232
0516 1531 3264 5144 7174 9243
0600 1736 3422 5184 7191 9260
0619 1953 3456 5266 7394 9279
0675 1987 3747 5438 7430 9471
0763 2072 3778 5664 7435 9503
0777 2587 3780 6138 7632 9581
0888 2617 4042 6309 7650 9630
0940 2637 4168 6345 7663 9649
1080 2726 4233 6381 7681 9682
1084 2730 4313 6388 8032 9801
1117 2862 4457 6494 8204 9886
1120 2889 4670 6600 8356 9988
1373 3036 4774 6639 8818
1475 3048 4841 6774 8983

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 964411
2nd Prize Rs.7000/- 67245
3rd Prize Rs.3500/-
08281 18668 19905 31650 57113
59955 70264 76115 84763 95557
4th Prize Rs.200/-
0088 1927 3004 4386 5057
6156 6273 6826 7050 7203
5th Prize Rs.100/-
0735 1746 3249 3525 3832
5431 5515 5878 6237 8550
6th Prize Rs.50/-
0134 1995 3673 5292 6983 8516
0247 1996 3712 5433 6986 8526
0253 2084 3719 5492 7112 8552
0358 2125 3829 5775 7154 8658
0361 2255 4190 6054 7384 8667
0535 2293 4256 6119 7447 8765
0658 2441 4377 6208 7540 8886
0710 2549 4463 6219 7562 8901
0713 2691 4566 6398 7579 9060
0783 2699 4723 6406 7605 9256
0844 2731 4877 6442 7648 9301
1410 2882 5054 6524 7656 9663
1459 2905 5059 6642 8114 9785
1627 3321 5072 6682 8219 9900
1753 3371 5099 6686 8401 9957
1821 3530 5133 6755 8463
1902 3595 5176 6769 8495

SWARNALAXMI SERIES Dr No:18
1st Prize Rs.100000/- 965138
2nd Prize Rs.7000/- 76293
3rd Prize Rs.3500/-
19568 21244 32412 43471 54536
65650 76922 87572 87950 98862
4th Prize Rs.200/-
1428 1621 3697 4448 4778
6015 6207 7970 8505 8954
5th Prize Rs.100/-
0218 2129 3882 5455 5574
5871 6205 6353 7083 7431
6th Prize Rs.50/-
0085 1816 4143 5874 7280 8856
0096 1839 4182 6055 7421 8933
0184 1930 4223 6073 7574 8945
0207 2143 4280 6163 7649 8982
0692 2199 4321 6222 7718 9083
0775 2310 4398 6289 7824 9086
0854 2410 4501 6422 7956 9115
0859 2518 4577 6483 8035 9197
0975 2544 4711 6485 8041 9219
1004 3120 4812 6635 8290 9290
1009 3210 5109 6748 8318 9385
1083 3518 5312 6952 8530 9570
1148 3601 5320 6984 8605 9762
1438 3687 5350 7114 8658 9785
1503 3907 5445 7185 8766 9949
1526 4064 5633 7205 8791
1713 4079 5651 7206 8800

LION SERIES Dr No:18
1st Prize Rs.100000/- 742275
2nd Prize Rs.7000/- 97864
3rd Prize Rs.3500/-
18598 29190 29906 42721 53722
64595 75469 75750 86498 86839
4th Prize Rs.200/-
0055 0151 0164 2233 2868
5156 6290 7465 8115 8646
5th Prize Rs.100/-
1038 1535 2534 4509 5135
5232 6730 7182 7256 9986
6th Prize Rs.50/-
0141 2159 3847 5470 7371 8963
0175 2282 3894 5594 7398 9049
0362 2337 3898 5737 7636 9067
0417 2586 4004 6014 7699 9074
0658 2626 4207 6033 7781 9131
0885 2670 4221 6060 7885 9212
0912 2803 4259 6130 7933 9243
0974 3026 4383 6158 8053 9387
1044 3082 4398 6210 8414 9482
1484 3114 4615 6302 8463 9514
1762 3160 4699 6394 8478 9706
1765 3394 4703 6549 8525 9883
1867 3534 4728 6687 8591 9894
1874 3560 4927 6811 8603 9899
1882 3657 4940 6860 8721 9936
1912 3748 5124 7043 8794
2074 3769 5213 7103 8870

## వారం - వర్జ్యం

తేది : 30-10-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
త్రయోదశి మ.1.16
హస్త రా.9.43
దు.ఉ.11.36-12.22
శుభసమయం: ఉ.6.00-6.40,
సా.4.00-5.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** క్రయవిక్రయాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**వృషభం:** పారిశ్రామిక, సాంకేతిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును.దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**మిథునం:** సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ప్రముఖుల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహనసౌఖ్యం.

**సింహం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు. అనుకోని ప్రయాణాలు.

**కన్య :** అకారణంగా వివాదాలు వస్తాయి. ఇతరులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరం. వస్తు కొనుగోలు.

**తుల :** చిరకాల ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా వుండును. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**ధనుస్సు:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. మిత్రుల కలయిక.

**కుంభం:** మీమాటే అందరికి వేదవాక్కు కాగలదు. కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగావున్న అవసరాలకు డబ్బు అందుతుంది.శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి


ఎవరెస్ట్ బేస్ క్యాంపును అధిరోహించిన ఎస్ఆర్ఎం విద్యార్థులు

**- ఎస్ఆర్ఎం విద్యార్థులతో హోంమంత్రి అనిత**

**- ఎవరెస్ట్ బేస్ క్యాంపు అధిరోహణ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రశంసలు**

**మంగళగిరి,అక్టోబర్ 29,ప్రభాతవార్త :** విద్యార్థులు అన్నిరంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని,అప్పుడే విజయం తథ్యమని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ పూర్తి చేసి విజయ వంతంగా తిరిగి వచ్చిన ఏపి ఎస్ఆర్ఎం విద్యార్థులు, ప్రొఫెసర్లు మంగళ వారం మధ్యాహ్నం విజయవాడ వెళ్ళి హోంమంత్రి అనితను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత విద్యార్థులను పేరు పేరునా అభినందించారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు రాష్ట్రాభివృద్ధికి దోహద పడే కార్యక్రమాల్లో విద్యార్థులు విరివిగా పాల్గొనాలని సూచించారు. వినూత్న కార్యక్రమాలను రూపొందించిన ఎస్ఆర్ఎం యాజమాన్యాన్ని మంత్రి అనిత ప్రశంసించారు. యాత్రలో పాల్గొన్న మహిళా విద్యార్థినుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 11గంటలకు యూనివర్సిటీలో జరిగిన అభినందన సభలో యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్,డీన్ డాక్టర్ భరద్వాజ్ లతో పలువురు డైరెక్టర్లు యాత్రలో పాల్గొన్న విద్యార్థులు,డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్థ ప్రోత్సాహాన్ని, ధైర్యసాహసాలను ప్రశంసించారు. యూనివర్సిటీ పిఆర్ఓ వేణుగోపాల్ యాత్ర కొనసాగిన తీరును పాత్రికేయులకు వివరించారు. అనంతరం ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణలో పాల్గొన్న విద్యార్థులు తమకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. విద్యార్థులు సోహన్,వేదాంశ్, ఆకాష్, ఆదిత్య, చందన, భవ్యశ్రీ, డాక్టర్ రంజన, రామ్, సంజన, రమ్యశ్రీ,ప్రకాష్ జాదవ్‌లకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉదయన్, పంకజ్ భల్వేరియా, పాల్గొన్నారు.

# జాతీయ 9వ ఆయుర్వేద దినోత్సవంలో వర్చువల్ గా పాల్గొన్న సిఎం చంద్రబాబు నాయుడు

## - మంగళగిరి ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలను ప్రారంభించిన మోడీ


ప్రధాని మోడీ వర్చువల్ సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ 9వ ఆయుర్వేద దినోత్సవంలో వర్చువల్ గా పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు. ఆయుర్వేద ఇన్నోవేషన్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని అఖిల భారత ఆయుర్వేద ఇనిస్టిట్యూట్ లో నిర్వహించిన సమావేశంలో ప్రధాన మోదీ పాల్గొనగా ఏపీ నుండిజూమ్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఆయుర్వేద వైద్యరంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశంలో ప్రధానికి సీఎం చంద్రబాబు వివరించారు. మంగళగిరి ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలను ప్రారంభించిన ప్రధాని మోడీ మంగళగిరి ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. దిల్లీలోని ఏఐఐఏ నుంచి వర్చువల్‌గా ఆయన ఈ సేవలను ఆవిష్కరించారు. అనంతరం ఎయిమ్స్‌లో అధికారులు ప్రయోగాత్మకంగా డ్రోన్ పరీక్ష చేపట్టారు. ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్‌సీ వరకూ డ్రోన్‌ను పంపించారు. ఓ మహిళా రోగి నుంచి రక్త నమూనా సేకరించి ఎయిమ్స్‌కు అది తిరిగొచ్చింది. ఎయిమ్స్ నుంచి ఈ పీహెచ్‌సీ దాదాపు 12 కి.మీ దూరంలో ఉంది. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డ్రోన్ల ఉపయోగంపై ఈ ప్రయోగాన్ని నిర్వహించారు.

# నాగార్జున విశ్వవిద్యాలయ దూర విద్యలో ఎంబిఎ, ఎంసిఎ ప్రోగ్రాం

**- దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వేంకటేశ్వర్లు**



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 29,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (2024-25విద్యాసంవత్సరానికి) దూర విద్యావిధానంలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబిఏ),మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఏ) ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ మేరకు వర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి), డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్) నుండి నూతనంగా అనుమతి లభించినట్లు చెప్పారు. ఏపి ఐసెట్-2024 లేదా సిడిఈ నిర్వహించే టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ కోర్సులో ప్రవేశం పొందవచ్చున్నారు. ఎంబిఏ, ఎంసీఏ కోర్సుల వ్యవధి రెండేళ్ళు ఉంటుందని

# కుటుంబ గొడవలు షర్మిల బయటపెడితే టిడిపిపై విమర్శలు ఎందుకు?

## - వైఎస్సార్సీ పుట్టిందే అబద్ధాల పునాదిపైన

## - మంత్రి అనగాని ఘాటువ్యాఖ్యలు



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబ ఆస్తుల తగాదా సమస్యను ఆయన కుమార్తె వైఎస్ షర్మిల బయటపెడితే వైఎస్ జగన్ తెలుగుదేశంపార్టీకి ఆపాదించడం దారుణమని, ఇది ఎంతవరకు మంచిదని రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. వైసిపి పుట్టిందే అబద్ధాల పునాదిమీద అని తీవ్రస్థాయిలో విమర్శించారు. వైఎస్ షర్మిల, వైఎస్ జగన్ కుటుంబతగాదాల సమస్యను కూడా వైసిపి నేతలు అబద్ధాలను నిజం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న అనగాని సత్యప్రసాద్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, టిడిపి నాయకులు పోతుగుంట విజయబాబు, డాక్టర్ బాలసుబ్రమణ్యం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుటుంబ ఆస్తుల వివాదంప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిందని, ఆస్తుల కోసం సొంత తల్లి, చెల్లిని జగన్ కోర్టుకు ఈడ్చడం వంటివి షర్మిల బయటపెడితే టిడిపిపై విమర్శలు చేయడం ఎందుకున్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం ఏపిలో సుభిక్షమైన పాలన కొనసాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 130 కార్యక్రమాలు అమలుచేస్తున్నారని, ఈ కార్యక్రమాలు విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ నిజంగా పండుగధమాకా అన్నారు.

# మనోభావాలకనుగుణంగా కృష్ణమ్మ హారతులు

## - కార్తీకమాసం, భవానీ దీక్షలకు విస్తృత ఏర్పాట్లు

## - రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 29, ప్రభాత'వార్త' :** విజయవాడ దుర్గమ్మవారి ఆలయంలో 2024 శరన్నవరాత్రి ఉత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయప్రాంగణంలోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాల విజయవంతం చేయడానికి కృషి చేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ ఉత్సవాల్లో భక్తుల మనోభావాలకనుగుణంగా పవిత్ర కృష్ణానదికి హారతులందించే కార్యక్రమాన్ని పున: ప్రారంభించామన్నారు. అలాగే ఐవిఆర్ఎస్ ద్వారా దుర్గమ్మను దర్శించుకున్న భక్తుల మనోభావాలు తెలుసుకున్నామని భక్తులంతా తమ ప్రభుత్వం ఉత్సవాలకు చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఇక రాబోయే కార్తీక మాసంలో దుర్గమ్మ ఆలయంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వున్న అన్ని ఆలయాల్లోనూ భక్తులకు సేవలందించడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శైవ, వైష్ణవ క్షేత్రాల్లో ఆయా సంప్రదాయాలకనుగుణంగా పూజాదికాలు, నదీస్నానాలుచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే రాబోయే భవానీ దీక్షల విరమణలకు విస్తృత ఏర్పాట్లుచేస్తున్నట్లు మంత్రి రామనారణ రెడ్డి పేర్కొన్నారు.

**- సలహాలు, సూచనలు స్వీకరిస్తాం:** దుర్గమ్మను దర్శించుకునే భక్తులందించే సలహాలు, సూచనలను ఇకపై స్వీకరించి ఆచరణాత్మకంగా వున్నవాటిని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.

**- మాస్టర్ ప్లాన్ అమలుపై సమీక్ష:** దుర్గమ్మవారి ఆలయాభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌పై మంగళవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆలయ ప్రాంగణంలో సమీక్ష నిర్వహించారు. దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, ఇఒ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఒ రత్నరాజు, ఏఇఒలు ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ ఆలయాభివృద్ధికి కట్టుబడి వున్నామన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**- ఆకట్టుకున్న నృత్యనీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో కళావేదికపై మంగళవారం విజయవాడకుచెందిన శ్రీ నాట్యాంజలి కూచిపూడి నృత్యాలయం నాట్యాచార్యులు మంగుళూరి త్రినాధచారి శిష్యబృందం మూషికవాహన, బ్రహ్మాంజలి, ఆనందతాండవం, అదివో అల్లదివో, అష్టలక్ష్మిస్తోత్రం, నవదుర్గాస్తోత్రం లకు అనుగుణంగా నృత్యరీతులనందించి భక్తుల మన్ననలందుకున్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,11,116 ల విరాళాన్ని గుంటూరు జిల్లా కుంచనపల్లికి చెందిన ఆరుష్ వేంకట్ ప్రత్తిపాటి ఆయన కుటుంబసభ్యులతో కలిసి ఇఒ కెఎస్ రామారావుకు మంగళవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఒగా బాబిరెడ్డి నియామకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళ హస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారిగా నెల్లూరు కార్పొరేషన్ వైస్‌చైర్మెన్‌గా (నుడా) బాబిరెడ్డిని నియమించినట్లు మంగళవారం సమాచారం అందింది. ఈ మేరకు ప్రభుత్వం జిఒ ఆర్‌టి నెంబర్ 1836 తేది 28.10.2024 మేరకు 32 రెవెన్యూ జాయింట్ కలెక్టర్ల స్థాయి అధికారులను బదిలి చేసింది. ఈ నేపథ్యంలో డెప్యూటి కలెక్టర్ గా పని చేస్తూ పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న టి.బాబిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. నెలకు పైగా ఇక్కడి ఆలయానికి తిరుపతి ఆర్‌జెసిగా పని చేసిన ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఇఒగా పని చేస్తున్నారు. రెగ్యూలర్ ఇఒను నియమించాలని స్థానిక నాయకుడు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డిని కోరగా ఆయన నుడా వైస్ చైర్మెన్‌గా పని చేసిన బాబిరెడ్డి పేరును సూచించారు. సుమారు రెండు నెలలుగా ఈ నియామకం ఊగిసలాడింది. చివరకు ఖరారు అయ్యింది, ఉత్తరాంధ్రాకు చెందిన బాబిరెడ్డి తన సర్వీసు ఎక్కువ కాలం నెల్లూరుజిల్లాలోనే పని చేసారని తెలిసింది. గూడురు ఆర్‌డిఒగా పని చేసిన ఆయన సుమారు ఐదేళ్ళకు పైగా నెల్లూరుజిల్లాలోనే పని చేస్తున్నట్లు సమాచారం. నెల్లూరు జెసి 2గా పని చేసిన ఆయన కొంత కాలం మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ వద్ద ఓయస్‌డిగా పని చేసారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
టెండరు ఈ-మార్కెట్ ప్రకటనము
నెం. 05/టి6/2024-25 తేది: 23.10.2024
తూర్పుగోదావరి జిల్లాలో ఆర్.డబ్ల్యు.ఎస్. & ఎస్ డివిజన్, రాజమహేంద్రవరం పరిధిలో వివిధ పనుల నిమిత్తము రూ.6.63 లక్షల అంచనాలతో ICDS-Revamping of AWC నిధుల నుండి 1 పనిని చేపట్టుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. కాంట్రాక్టర్లు టెండర్ షెడ్యూల్‌ను http://www.apeprocurement.gov.in నుండి తేది: 26.10.2024 ఉ.10.30లకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణ కొరకు చివరి తేది: 01.11.2024 మ.3.00గం.ల వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స. మరియు పా.శాఖ, రాజమహేంద్రవరం.
DIPR.NO. 14394/CL/ADVT/1/1/2022-23 తేది: 29.10.2024

# ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని కలుసుకున్న వాకాటి కరుణ

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వాకాటి కరుణ.

# సుబ్రమణ్య స్వామికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 29 ప్రభాతవార్త** మంగళ వారం శ్రీకాళహస్తిలోని పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో వెలసిన వల్లిదేవసేన సమేత స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అభిషేకాలతో పునీతం చేసారు. ఆలయంలోని రంగుల గోపురం, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం,తేరువీదిలోని సుబ్రమణ్యం స్వామి, కుమారస్వామి కొండపైవెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో విశేష పూజలు, షోడశాభిషేకాలు జరిగాయి. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళ వారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే, విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. షణ్ముఖ స్వామి శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-11-24) అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL8903306, 9128815. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL8876584, 8964057, 9113387, 9113902. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL8867118, 8862653, 8891613, 8891816, 8951922, 9006156, 9046405, 9051733, 9058383, 9093272. శృంగవరపు - కోట; PBW6SGL8435762, 8891942, 8958405, 9088123, 9085036, 9113979, 9144574, 9144307. తణుకు - వెలుపురు రోడ్; P6I4SGL8863628, 8914515, 8956921, 9022125, 9140742, 9140378. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL9025097, 9158060. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL8847411, 8882992, 8906841, 9011407, 9098956, 9140791. వైజాగ్ - మధురవాడ; PI93SGL8848789, 9070636, 9120257, 9141556. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL8880695, 8906127, 8906907, 8904333, 8944517, 8953466, 8957664, 8963661. వైజాగ్ - పెందుర్తి; PI92SGL8847162, 8848767, 8850992, 8884719, 8888850, 8942083, 8939476, 8946789, 8944167, 8939897, 8956889, 8958727, 9007192, 9023648, 9060035, 9058990, 9087837, 9091750, 9113013, 9133246, 9128933, 9133702, 9140798, 9157333. (13-11-24) అమలాపురం - మైన్ రోడ్; PGC2SGL8906757, 8951933, 9106306. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL8892113, 8925522. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL8862541, 8867860, 8928990, 8995691, 9019514, 9025004, 9050142, 9101054, 9128189. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL8864270, 8945348, 8941806, 8945709, 8978937, 9005148, 9008778, 9046469, 9099869, 9113734. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL8852921, 8853409, 8867169, 8863792, 8863579, 8942582, 8977969, 8986272, 8984697, 8999149, 8994055, 9005621, 9032066, 9051598, 9090257, 9104197, 9130342, 9129943, 9139907, 9143059, 9142238, 9154059. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL8868366, 8891468, 8888987, 8889130, 8902431, 8956928, 8956830, 8956334, 8989333, 9033781. వైజాగ్ - వీజీఎల్; P408SGL8847273, 8847684, 8863597, 8882088, 8878297, 8890986, 8904725, 8915473, 8925447, 8954549, 8957913, 8952715, 8967703, 9013253, 9052143, 9062793, 9084777, 9106144, 9115012, 9116350, 9140804, 9152116. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL8901570, 8953899, 9046333, 9050863, 9091817, 9118929, 9143828, 9160322, 9160030, 9151997, 9160205, 9159808, 9160114. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL8896216, 8912823, 9010336. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL8189864, 8191930, 8187871, 8212183, 8724957, 8736717, 8764182, 8864095, 9005672, 9019586, 9074081, 9091925, 9102501, 9139783. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL8851497, 8878859, 8882589, 9012788, 9076307. వైజాగ్ - పెద్దవాల్తేర్; PI56SGL9009734, 9060576, 9091395, 9104025, 9132286. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL8925448, 8949411, 8969523, 8964762, 8973007, 9010249, 9019987, 9075195, 9130670, 9134745, 9143327, 9144910, 9143135, 9145786, 9147076. (14-11-24) కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL8945253, 9057583. గుడివాడ; P563SGL6282590, 8869281, 8891729, 8928822. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL8926259, 8963594, 8965144, 9009044, 9011071, 9007538, 9008700, 9020261, 9022869, 9048327, 9048884, 9154090. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL8905485, 8919026, 8939784, 9046191, 9046423, 9063745, 9088080. సుళ్ళూర్‌పేట - పొందు రంగ స్ట్రీట్; PBW7SGL8875694, 8876108, 8895705, 8927683, 8938907, 8938992, 9007748, 9023114, 9134474, 9129657, 9131666, 9131254. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL8996470, 9039991. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL8847850, 8926195, 8967417, 9022258. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL8896774, 9126998, 9145068. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL8867234, 8877379, 9070351, 9088338, 9102788, 9119789. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL8891290, 8891048, 8905526, 8964527, 8974700, 8978058, 9038931, 9093940, 9115955, 9127766, 9128037, 9127957, 9127941, 9127461, 9128146. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL8850601, 8983988, 9011906, 9105329, 9160160, 9160020, 9159806. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL8867452, 8888604, 8901372, 8939043, 8954835, 9012681, 9033466, 9044687, 9159874, 9151808. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; PCZ4SGL8977233, 8997269, 9004896, 9024875, 9032596, 9141164. (15-11-24) చీరాల - సంత బజార్; P6R9SGL8848200, 8864840, 8996892, 9047383, 9113406. కాకినాడ - జగన్నాయక్‌పూర్; PBW1SGL8864282, 8878384, 8878232, 8896844, 8897034, 8901617, 8907010, 8964636, 9011815, 9031815, 9047432, 9062223, 9056407, 9116140, 9144106. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL8279550, 8810691, 8946992, 8987056, 9006521. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL8871644, 8894472, 8903662, 8927865, 8928430, 8941417, 8939369, 8965409, 8978725, 9020409, 9049153, 9062549, 9131180, 9129375. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225183, 8225849, 9047872, 9048221, 9048120, 9048030. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL8849671, 8941921, 8945278, 9045687, 9045511, 9049982. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 8866900, 8882020, 8952445, 9049177. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL8891184, 8938940, 8966571, 9084438, 9102137, 9113428. తుని - సినిమా రోడ్; PBW9SGL8871567, 8869797, 8905348, 8959195, 8993938, 9045174. విజయవాడ - భవానీపురం; PMB1SGL8867798, 8866321, 8940177, 8974543, 8983881, 9012679, 9031502, 9060002. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL8947308, 8959469, 8967577, 8987839, 9050989, 9087865, 9120963, 9125801. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL8684493, 8866578, 8865610, 8877758, 8879602, 8882180, 9103761, 9130233, 9129899, 9128421, 9133768, 9134334, 9129432, 9140236, 9147465. (18-11-24) కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL8878101, 8967745, 8965727, 9086538, 9085745. నెల్లూర్; P468SGL8924804, 9009292, 9101445, 9129029, 9138952. పీలేరు - కడప రోడ్; PEG3SGL8952392, 8967001, 9007369, 9010599, 9010937, 9057765, 9089172, 9154001. తిరుపతి-ఆర్‌సీ రోడ్; PNB2SGL8149793, 8846316, 8947158, 9059677, 9119534, 9157185. (19-11-24) గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8916505, 8930548, 9007983, 9046671. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 8852860, 8866978, 8879934, 8880117, 8896672, 8896346, 8896126, 8896544, 8924919, 8940030. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL8850297, 8865383, 8867019, 8913895, 8952654, 8968007, 9025393, 9036208, 9035775, 9129291. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL8870927, 8877987, 8964051, 8973413, 9013995, 9070318, 9092088, 9101654, 9132484, 9141033, 9147818, 9140897, 9159332. (20-11-24): ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL9145103. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL8963832, 8974275, 9035637, 9060349, 9100113, 9106074, 9105353, 9105536, 9121305, 9113601, 9142922, 9143612. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; PE02SGL8952914, 9072853, 9106997, 9128633, 9127542, 9144775, 9141478, 9141611. తిరుపతి-కొర్లగుంట; PNB1SGL8722970, 8960179, 8965783. విజయవాడ-గవర్నర్‌పేట్; PMB7SGL8881340, 8882815, 8889986, 9049961, 9049840, 9084813. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL8904216. విజయవాడ - రామవరపాడు; PMB5SGL9070511. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL9013223. (21-11-24): గూడూర్; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటేబుల్ మార్కెట్; PBV9SGL8942554. గుంటూర్ - కొత్తపేట; P73FSGL8941523, 8941144, 9010893. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL8939359, 9116681, 9159860. తిరుపతి; P442SGL8542480, 8847529, 8869656, 8867596, 8869508, 8867772, 8869024, 8867292, 8867934, 8868080, 8882979, 8940920, 8996889, 8994448, 9037859, 9089508. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL8869944, 9056530, 9130533, 9130208.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలిప్ మాసింగర్

# 'తేమ'తో చిత్తవుతున్న పత్తిరైతు

'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియని వాడా ..అంటూ రైతులను ఉద్దేశించి పాట రాస్తూ 'పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవయే అని అరిచేవాళ్లు ఓట్లు గుంజి నిన్ను మరిచేవారు, పదవులు స్థిరమని భ్రమిసే వాళ్లు, నీవే దిక్కని ఒత్తురుపదవోయ్ రోజులు మారాయి' అంటూ దాదాపు ఏడుదశాబ్దాల క్రితమే సినీకవి ఆశాభావం వ్యక్తంచేస్తూ ఓ పాట రాశారు. ఆ స్థితికి వచ్చేరోజు ఈ రోజులు మారేరోజు ఆ కవి కల నిజమయ్యే రోజు కనుచూపు మేరలో కన్పించడం లేదు. రోజురోజుకు వ్యవసాయరంగం మరింతగా కుదేలైపోతున్నది. ప్రకృతి కూడా అన్నదాతలపై పగబట్టినట్టు వ్యవహరిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది పరిస్థితి. అయితే పాలకులు చేస్తున్న వాగ్దానాలు, ఉపన్యాసాలు ఆకలి మంటలపై మాటలు చిలకరించినట్లుగా ఉంది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రైతులకు సంబంధించిన సమస్యలు రోజురోజుకు జటిలమైపోతున్నాయి. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టి కురిస్తే మరికొన్ని ప్రాంతాల్లో కరవుఛాయలు నెలకొన్నాయి. ఈ ఆటుపోట్లను తట్టుకునేందుకు తలతాకట్టుపెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేదని రైతులు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పత్తి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.అసలు వాణిజ్యపంటల సాగే ఒకజూదంలా తయారైంది. 'పత్తి పెట్టమాకు ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని' పెద్దలు ఏనాడో సలహా ఇచ్చారు. కానీ మారిన పరిస్థితులు పత్తిపంటల్లో వస్తున్న ఆదాయానికి ఆశపడిదేశవ్యాప్తంగానే పత్తి సాగు పెరిగిపోయింది. వాస్తవంగా చూసినా రైతుకు ఆదాయం పెంచేది,పత్తి, మిరప లాంటి పంటలే. ప్రకృతి సహకరించకపోతే కోలుకోలేకుండా చేసేది కూడా ఈ పంటలే. పత్తి భారత్‌లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా దాదాపు డెబ్భైపైగా దేశాల్లో పత్తిసాగు చేస్తున్నారు. అటు ఆహారంతోపాటు, ఇటు దుస్తులు అందించే ఏకైక పంట పత్తి. పత్తిగింజల నుంచి వంటనూనె, పశువుల దాణా ఉత్పత్తి, కాండం, ఆకులను ఇంధనంగా తయారు చేసుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ యోగ్యమైన భూమిలో సాగులో కేవలం రెండు శాతం వరకే పత్తి పంట ఉన్నా దాదాపు ఇరవైఐదుశాతానికిపైగా వస్త్ర అవసరాలను అదే తీరుస్తుంది. పది కోట్ల కుటుంబాలకుపైగా పత్తిసాగులో నిమగ్నమై ఉన్నారు. లక్షలాదిమంది గ్రామీణ మహిళలతోపాటు చిన్న, సన్నకారురైతులు, కూలీలు పత్తి రంగంపై ఆధారపడి ఉన్నారు. తెలుగురాష్ట్రాల్లో పత్తిసాగు దాదాపు ఎనభై లక్షల ఎకరాలకు చేరుకున్నది. రోగపీడలు ఎక్కువ ఆశించడం, ముఖ్యంగా తెల్లదోమ విజృంభించడంతో ఒక దశలో సాగుతగ్గింది. అయితే వీటిని అధిగమించేందుకు బీటీవిత్తనాలు రాకతో సాగువిస్తీర్ణం ఊహించలేని విస్తీర్ణంలో పెరిగింది. మళ్లీ పదేళ్ల క్రితం గులాబి రంగు పురుగుదాడి పెరిగిపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు. ఎన్ని మందులు వాడినా,ఎన్నిరకాలుగా నియంత్రించే కార్యక్రమాలు చేపట్టినా ఆపురుగు ఉధృతిని నియంత్రించలేకపోతున్నారు. ఫలితంగా పత్తిసాగు క్రమేణ తగ్గిపోతున్నది. తెలంగాణరాష్ట్రంలో ఖరీఫ్‌సీజన్‌లో నలభైరెండు లక్షలఎకరాల్లో పత్తిసాగు అయినట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. దాదాపు ఇరవైఆరు లక్షల టన్నుల వరకు దిగుబడి వస్తుందని అంచనావేశారు. కేంద్రప్రభుత్వం క్వింటాలుకు ఏడువేలఐదువందల ఇరవైఒక్క రూపాయి మద్దతుధర ప్రకటించింది. ఎన్ని వ్యయప్రయాసలకు ఓర్చి తెగుళ్లు, చీడపీడలను అధిగమించి రైతులు పత్తిని తీసి గత రెండునెలలుగా అమ్ముకునేందుకు ఎదురుచూస్తూనే ఉన్నారు.మొత్తంమీద ఆలస్యంగానైనావారంరోజుల కిందట తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగాకాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 269 (సీసీఐ)కేంద్రాలను తెరిచింది. గంపెడంత ఆశతో రైతులు తమ పత్తి పంటను తీసుకుని కేంద్రాలకు చేరుకున్నారు. తేమ అధికంగా ఉందంటూ సీసీఐ అధికారులు వెనక్కి పంపుతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలోపడ్డారు. దీన్నికొందరు వ్యాపారులు అవకాశం తీసుకొని తేమపేరిట ధరలు తగ్గిస్తున్నారు. మొత్తంమీద తేమ నిబంధన రైతులకు శాపంగా మారింది.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం పత్తిలో ఎనిమిది శాతం నుంచి పన్నెండు శాతం మధ్య తేమఉంటే మద్దతు ధరఇవ్వాలి. ఈసారి వర్షాలు, ముసురుళ్లు విడవకుండా పడుతుండడంతో పత్తిలో తేమ శాతం కాస్తఅధికంగానే ఉంటున్నది. ఇవేమీ పట్టించుకోకుండా నిబంధనల ప్రకారమే తాము వ్యవహరిస్తామని చెప్పి రైతులను వెనక్కి పంపడంతో లబోదిబోమంటున్నారు.గతంలో కొన్ని సందర్భాల్లో పదహారు శాతంవరకు తేమఉన్నా కొనుగోళ్లు జరిపారు. ఈ నిబంధనలను సడలించాలని గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా ఇక్కడ ధర ఇప్పించాలని కోరుతూ గత శుక్రవారం ఆదిలాబాద్‌జిల్లాలో పత్తిరైతులు రోడ్లెక్కి ధర్నాలు చేశారు. తేమ పరిగణనలోకి తీసుకోకుండా కొనుగోలు చేయాలని, లేదంటే ధరను అయినా పెంచాలని రైతులు ఆందోళనకు దిగారు. ఉన్నతాధికారులు జోక్యంచేసుకొని చర్చోపచర్చల తర్వాత తేమతో సంబంధంలేకుండా ఆరువేల ఆరువందల తొంభై ఆరు రూపాయల చొప్పున క్వింటాలుకు చెల్లించాలని నిర్ణయించారు. అయితే మిగిలిన ప్రాంతాల్లో ఈ పరిస్థితి లేదు. రైతులు ధర్నాలు, నిరసన లకు దిగారు. పత్తిరైతులే కాదు,వరి రైతుల పరిస్థితికూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇటీవల పడుతున్న వర్షాలకు మార్కెట్ యార్డుకు తెచ్చిన వరిధాన్యం కూడా అన్నదాతల కళ్లముందే నీటిపాలైపోతున్నది. ఇప్పటికైనా రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతి సహాయ నిరాక రణతోపాటు మానవ వంచనకు గురై కృంగి కృశించిపోతున్న రైతన్నలకు అభయహస్తం ఇవ్వాలి.

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి. ఫార్ములా స్థిరాస్తి, భాష చరాస్తి.



ఐన్‌స్టయిన్

ఆలోచన అమృతంతో సమానం. ఆలోచనలేని మనిషి అన్ని విధాలా పతనమవుతాడు.



సిసిరో

## ప్రజావాక్కు



### పళ్లున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు

**తెలంగాణాలో** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఇరుకున పెట్టడానికి ఎప్పుడు అవకాశం దొరుకుతుందా అని గోతికాడి నక్కల్లా కాచుకుని చూస్తున్నారు. గతంలో కాంగ్రెస్‌కన్నఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నబిఆర్‌ఎస్, బిజెపి నాయకులు ఈవిషయంలో చాలా ముందు ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించటంలో ఈ రెండు పార్టీలకి చెందిన నాయకులు బులెట్ ట్రైన్ స్పీడ్‌తో ముందుకెళుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా టన్నుల కొద్దీ బురద చల్లే పనిని మొదలు పెట్టేశారు. ఎనిమిది నెలల క్రితం ఆరు గ్యారంటీలు గారడీ అంటుహేళన చేశారు.ఇప్పుడు హైడ్రా అంతా బూటకమంటూ నవ్వుతున్నారు. డబ్బుమూటల కోసమే మూసీ ప్రక్షాళన అంటున్నారు. ఇలా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పనిని తప్పుపడుతున్నారు.

-మిథునం, హైదరాబాద్

### అత్యాశకు పోవద్దు

**మనిషిలో** దురాశ పెరిగేకొద్దీ మనసులో తప్పుడు ఆలోచనలు పెరుగుతాయి. ఆ ఆలోచనలు చెడు మార్గాలకు కూడా దారితీసేవిగా ఉంటాయి.దొంగతనాలు హత్యలు, మానభంగాలు, మోసాలు, ఇత్యాది నేరాలు చేసే విధంగా వారిని అత్యాశ దురాశ ప్రోత్సహిస్తుంది. నేడు ఎన్ని విధాలుగా ప్రజలు మోసపోవడం కూడా కొంత మేరకు అత్యాశే కారణం.తేలికగావస్తుందని రాత్రికిరాత్రే భారీలాభాలు వస్తాయని ఆశిస్తే ఉన్నవి పోవడం కాయం. కావునా ఇకనైనా అత్యాశను తగ్గించుకుని మన విలువైన ధనాన్ని కాపాడుకుందాం.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### గల్ఫ్‌లో భారతీయుల ఇక్కట్లు

**పొట్టకూటికోసం,**ఏజెంట్ల మాటలునమ్మి,సౌదీ అరేబియా, దుబాయ్,బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు వెళ్లి భారతీయులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అక్కడి యజమాని ఏమాత్రం మానవత్వం చూపకుండా భారతీయులు చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం వెంటనే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఏజెంట్లను కట్టడిచేసి సామాన్య ప్రజల జీవన,ఆర్థిక స్థితిగతులు మారేలా చర్యలుచేపట్టి వారందరికీ బతుకుతెరువు చూపించేలా చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**గత** ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అసెంబ్లీలో ఆడియో సిస్టంను వార్షిక నిర్వహణ కాంట్రాక్టును ఇచ్చేవిషయంలో అర్హత పొందిన ఎల్–1ను కాదని ఎల్–2గా ఉన్న సంస్థకు కాంట్రాక్ట్ ఇవ్వడం వలన ప్రభుత్వానికి 50 లక్షల రూపాయల వరకు అదనపు భారం పడిందని కాగ్ నివేదికలో అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అంటే ఎన్నికల సంఘం మాదిరిగా భారత రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన స్వతంత్ర రాజ్యాంగ సంస్థ. ఆ సంస్థ నివేదికలపై తదుపరిచర్యలుతీసుకోవాల్సిన బాధ్యత పాలకులపైఉంది. లోతుగా పరిశీలిస్తే అప్పటి ముఖ్యమంత్రి బంధువులకు చెందిన సంస్థకి మేలు చేయడానికే కీలక స్థానాల్లో ఉన్న పెద్దలు నిబంధనలకు వ్యతిరేకంగా కాంట్రాక్టు కట్టబెట్టినట్లు అర్థం అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెన్షన్‌దారుల సమస్యలు తీర్చండి

**కేంద్రప్రభుత్వంలోనే** అన్నిశాఖల పెన్షన్‌దారుల ఎన్నో అంశాలు చాలా కాలం నుండి వార్త గానే ఉంటుంది. వాటిలో ఎన్నో కోర్టు తీర్పుఉన్నవే. అయినా ప్రభుత్వం కొంత వరకు మేలు చేసే ముఖ్యమైన వాటి గురించి ఇతర శాఖలకు రిఫరెన్స్‌తో కాలయాపన జరుగుతుంది. పింఛనుదార్లు అందరూ ఆస్తిపరులు కారు. ఒకటో తారీఖుకు ముందే ఎదురుచూపులు తప్పడం లేదు.ఒకపక్క ధరలు,ఛార్జీలు,వగైరాపెంపు తెలిసినదే. యూనియన్ ప్రతినిధులతో చర్చలు నామమాత్రమే. ఈ స్థితిలో పెన్షన్ ధరలు ఆర్థిక భారంతో మానసికంగా వ్యథతో ఉన్నారు. ప్రభుత్వం ఆర్థిక వెసులుబాటు బడ్జెట్‌లో చేసి కామన్ బెనిఫిట్ వచ్చే అంశాలను పరిష్కరించడం అత్యవసరం.

-బొల్లోజు మేఘనాథమ్, విజయవాడ

### కాలుష్యరహిత దీపావళిని జరుపుకుందాం

**దీపావళి** అందరికిఇష్టమైన పండుగ.అయితే కొందరు ఈ దీపావళిని కలుషితం చేస్తున్నారు. అధిక శబ్దములు వచ్చే బాంబులు,పొగవెదజల్లే టపాసులు కాలుస్తూ, పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నారు. అంతేకాదు ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని ఈ ధ్వనులు ఆందోళన కలిగిస్తూ వారి ఆరోగ్యంపైన ప్రభావం చూపుతున్నాయి.కాబట్టి పండుగలనేవి ఆనందంతో, ఇతరులకు ఇబ్బంది కలిగించని రీతిలో, పర్యావరణానికి హాని కలగని విధంగా జరుపుకుందాం.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

# రాజకీయ రాద్ధాంతాలతో ప్రజలకు ప్రయోజనం లేదు!

**ఏ రాజకీయ పార్టీయైనా అధికారంలో వున్నప్పుడు నిండా మునిగిన కుంభకోణాలు, ఆర్థిక నేరాలపై సమగ్రన్యాయవిచారణను ఎదుర్కొని న్యాయ స్థానాల తీర్పుకు కట్టుబడి వుండాల్సిందే.అదేవిధంగా ఎన్ని కలు పూర్తయిన మరుక్షణం నుండి అన్ని రాజకీయపార్టీలు రాజకీయ విమర్శలతోనే పొద్దు గడుపుకోకుండా విశాలమైన ప్రజల సంక్షేమమే తమ ఉమ్మడి ఎజెండాగా కలిసి పనిచే యాలి. అధికార,విపక్ష పార్టీలకు చెందిన నేతలు ప్రజాప్రతి నిధులుగా ఎంతో హుందాగా ప్రజలను రెచ్చగొట్టకుండా పూర్తి సంయమనంతో వ్యవహరిస్తూ సామాన్య ప్రజాజీవనం విధ్వంసం కాకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటూ రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభి వృద్ధి కోసం సమష్టిగా కృషి చేయా ల్సిందే. ప్రజల హితం కోసం అంకితభావంతో పనిచేసే రాజకీయ పార్టీలకూ, నాయకులకే ప్రజలు రాజ్యాధికారాన్ని అప్పగిస్తారనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి.**



డాక్టర్ నీలం సంపత్

ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థ ఫలాలు ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆర్థికంగా సుస్థిరమైన, ఆనందకరమైన జీవనాన్ని ప్రసాదించాలంటే దాని ముఖ్యమైన మూడు మూల స్తంభాలు పటిష్ఠంగా వుంటూ దాని పైనే ప్రజాస్వామ్య సౌధనిర్మాణం జరగాల్సిందే. సదరు భవననిర్మాణం కోసం రాజ్యాంగ రూపశిల్పి బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన ఎన్నికల కమిషన్ పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన రాజ్యాంగ సంస్థగా రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా, నిజాయితీగా ఎన్నికల నిర్వహణను కొనసాగిస్తూ సమర్థులూ, నిజాయితీపరులూ, సేవాతత్పరత గలిగిన వ్యక్తులనే ప్రజాప్రతినిధులుగా చట్టసభలకు పంపగలగాలి. తదనంతరం సదరు ప్రజాప్రతినిధులు తమస్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా దేశ ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధికి అవసరమైన పాలనా విధానాలను రూపొందిస్తూ వాటిని త్రికరణశుద్ధిగా అమలుపరిచే కార్యనిర్వాహక వ్యవస్థ తోడ్పాటుతో నిర్దేశిత లక్ష్యాలవైపు ముందుకు సాగాలి. ఈ అద్భుతమైన ప్రజాస్వామ్య ప్రక్రియపనితీరును మరో స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన రాజ్యాంగ సంస్థగా న్యాయవ్యవస్థ కాలానుగుణంగా విశ్లేషిస్తూ పాలనను మరింత ప్రజా ప్రయోజన దాయకంగా మార్చటానికి అవసరమైన సలహాలను, సూచనలనూ, మార్గదర్శకాలను జారీచేయాల్సిన అవసరమెంతైనా వుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ పాలనా విధానమైన ప్రజాస్వామ్య వ్యవస్థ సృష్టికి ఊపిరులూదుతున్న వయోజన ఓటుహక్కు ప్రాతిపదికన వివిధ రాజకీయ పార్టీలు ప్రభుత్వాల ఏర్పాటు కోసం ప్రయత్నిస్తాయి. అలా ఏర్పాటయ్యే ప్రభుత్వాలు ఐదేళ్లపాటు తమకు పాలించే అవకాశమిచ్చిన ప్రజల సంక్షేమం, అభివృద్ధికవసరమైన ప్రణాళికల రూపకల్పన, వాటి అమలుతో వారి మనస్సులను గెలుచుకొని మళ్లీ ఎన్నికల్లో గెలిచి తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకోవటానికి కృషి చేయటం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓ స్థిరపడిన ఆనవాయితీగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే.ఈనేపథ్యంలో ఇటీవల తెలుగురాష్ట్రాల్లో, మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలనిండక ముందే ఈ ప్రభుత్వం కూలిపోతుందంటూ విపక్ష పార్టీలు చేసిన ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలకు నష్టాన్ని కలిగించేవేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఐతే ప్రభుత్వాల పనితీరుని నిర్ధారించేది, దానిపై తుది తీర్పునిచ్చేది మాత్రం నిస్సందేహంగా రాష్ట్ర ప్రజలేననేది బహిరంగ రహస్యమే. ప్రభుత్వాల పాలనా విధానాల ఫలితాల అంతిమ లబ్ధిదారులైన ప్రజలు నిత్య చైతన్యవంతులుగా కొనసాగుతూ ఏ రాజకీయ పార్టీయైనా ప్రజారంజకంగా పాలన కొనసాగిస్తే సదరు రాజకీయ పార్టీకే రెండోసారి అవసరమైతే మూడోసారి పాలనా పగ్గాలను అందించటానికి వెనుకాడరని చరిత్ర చెబుతోంది. అదేవిధంగాసదరు పార్టీల పాలనతో తాము సంతృప్తిచెందకపోతే రెండోసారి కూడా అవకాశాన్నివ్వరనేది కూడా అదేచరిత్ర ద్వారా ఋజువైన సత్యమేనని అంగీకరించక తప్పదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెరాస, భారాస పాలనతో పది సంవత్సరాల కాలం గడిపిన తెలంగాణ ప్రజలు మూడోసారి సదరు రాజకీయ పార్టీని కాదని భారత జాతీయ కాంగ్రెస్‌కు పాలనా అధికారాన్ని కట్టబెట్టిన వైనం తెలిసినదే. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలననుసరించి రాష్ట్రంలో ఏర్పడిననూతన ప్రభుత్వం ఐదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషిచేయాలి. అలా చేయగలిగితే మళ్ళీ 2028లో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తిరిగి రాష్ట్రంలో తన పాలనాధికారాన్ని చేజిక్కించుకోగలుగుతుంది. అలా కాకుండా అధికారపార్టీ తమను అభివృద్ధి పథంవైపు నడిపించగలుగుతుందని ప్రజలు విశ్వసించనప్పుడు మరో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీకి పాలనాధికారం అప్పగించక తప్పదు. అధికారంలో వున్న పార్టీలు అతినమ్మకంతో చేసే కార్యక్రమాలలో ఏవైనా లోటుపాట్లు కనపడి వాటి మూలంగా ప్రజల సంక్షేమానికి భంగం కలుగుతుందని భావించినప్పుడు ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఊపిరులూదే క్రమంలో ప్రతిపక్ష పార్టీలు నిర్మాణాత్మకంగా చట్టసభల్లోపలా, బయటా సందర్భోచిత సలహాలు, సూచనలతో ప్రభుత్వాలకు వెన్నుదన్నుగా వున్నప్పుడే ప్రజాస్వామ్య పాలన ఫలాలు లాభానుభోక్తలైన ప్రజలకు చేరతాయని చెప్పక తప్పదు. ప్రభుత్వ విధానాలలో లోటుపాట్ల సాకుతో ప్రజలను రెచ్చగొడుతూ వీధి పోరాటాలకు దిగి శాంతియుత ప్రజాజీవనానికి భంగం కలిగించటం సహేతుకం కాదు. నిండా ఏడాది నిండక ముందే భారత రాజ్యాంగం వారికిచ్చిన చట్టబద్ధమైన ఐదు సంవత్సరాల పాలనా హక్కులకు భంగంకలిగించే విధంగాబహిరంగ వ్యాఖ్యానాలు చేయటం సరికాదేమోనని రాజకీయ విశ్లేషకుల నిశ్చితాభిప్రాయం. ఈ క్రమంలో సదరు ప్రతిపక్ష పార్టీలు ఉపయోగిస్తున్న భాష, శారీరక భాష పట్ల సాధారణ ప్రజలు సైతం అసహనానికి లోనవుతున్నారు. దానికి స్పందనగా అధికార పార్టీ నేతలు చేస్తున్న ఎదురు దాడుల్లో ఉపయోగిస్తున్న భాష కూడా అభ్యంతరకరంగా పరిణమిస్తున్నవైనం బహిరంగ రహస్యమే. మానవులందరినీ తరతమ భేదం లేకుండా ప్రేమించే దేవుళ్లను సైతం రాజకీయ రొంపిలోకి లాగుతూ తామే దైవాంశ సంభూతులం, ఆ దేవుడు పంపితేనే ఈ లోకంలోకి వచ్చిన మేము మాత్రమే మీ యోగక్షేమాలను కాపాడగలుగుతామంటున్న నేతలు ప్రజల మధ్య మతపరమైన చిచ్చు రేపుతున్న వైనంతో వందల సంవత్సరాలుగా ప్రజల మధ్యకొనసాగుతున్న సౌభ్రాతృత్వం పెను ప్రమాదానికి గురవుతుందోమోననే ఆందోళన కలుగుతుంది. కుల, మత, వర్ణ, వర్గ వివక్షకు అతీతంగా ప్రజల మధ్య అనాదిగా కొనసాగుతున్న శాంతిసామరస్యాలు విద్వేష రాజకీయాలతో చెడిపోయే ప్రమాదం పెచ్చుమీరుతోంది. ఈ నేపథ్యంలో కొన్నిరాజకీయపార్టీలు విశాలమైన ప్రజలప్రయోజనాల కన్నా తమ తమపార్టీల, వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యమనే విధంగావ్యవహరిస్తూ తమతమ పార్టీలపరమైన వ్యక్తిగతమైన హోదానుమరిచిపోతూ సామాన్యప్రజలు సైతం వినటానికి సిగ్గుపడేభాషతో పరస్పరం బురద జల్లుకునే చర్యలవల్ల ప్రజలకు ఒనగూడే ప్రయోజనమేమీ లేకపోగా వారిని ఓ గందరగోళంలోకి నెట్టివేసే ప్రమాదం పెచ్చుమీరుతోంది.రాజ్యాంగబద్ధమైన పదవులలో కొనసాగుతున్న శాసన సభ్యులు,పార్లమెంట్‌సభ్యులు రాష్ట్రమంత్రులు,కేంద్ర మంత్రులు సైతం అత్యంత అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తున్న వైనం దురదృష్టకరమేననే రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.సోషల్‌మీడియా సైన్యంతో, గోబెల్స్‌ప్రచారంతో ఎదుటి వారిపై బురద జల్లటం ద్వారా తామేవిధంగా పునీతులుగా,పరిశుద్ధులుగాప్రజల చేత పూజలందుకోగలుగుతారో బోధపడటం లేదు.దశాబ్దాల పోరాట చరిత్ర కలిగిన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రాజకీయ నాయకుల మధ్య కొనసాగుతున్న పరస్పర దూషణభూషణలూ అత్యంత దురదృష్టకరమైన ఆరోపణలూ, ప్రత్యారోపణలతో తలెత్తుతున్న రాజకీయ పరిణామాలు తెలంగాణ సమాజానికే తలవంపులు తెచ్చిపెడతాయేమోననే భయం రోజురోజూ పెరిగిపోతుంది. తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన పాలకులు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి,ప్రజాసంక్షేమ కార్యక్రమాలను అనుభవించిన పాలితులైనప్రజలే గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లోసదరు పాలకులకు మళ్లీఅధికారం ఇవ్వటానికి నిరాకరించి ప్రతిపక్షంలో కూర్చోపెట్టారు. అదే ప్రజలు, ఐదేళ్లపాటు ప్రతిపక్షంలో కూర్చొని, తదుపరి ఐదేళ్లలో ప్రతిపక్ష పార్టీ అర్హత కూడా పొందలేని జాతీయ కాంగ్రెస్‌పార్టీకి అధికారాన్ని అప్పగించిన వైనం బహిరంగరహస్యమే. ప్రజాస్వామ్యంలో ప్రజలతీర్పునే శిరోధార్యంగా భావిస్తూ చట్టసభల లోపలా,బయటా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ప్రజల మన్ననలను పొందే ప్రయత్నం చేయాలి. ఇక ఏ రాజకీయ పార్టీయైనా అధికారంలో వున్నప్పుడు నిండా మునిగిన కుంభకోణాలు, ఆర్థిక నేరాలపై సమగ్రన్యాయవిచారణను ఎదుర్కొని న్యాయ స్థానాల తీర్పుకు కట్టుబడి వుండాల్సిందే.అదేవిధంగా ఎన్నికలు పూర్తయిన మరుక్షణం నుండి అన్ని రాజకీయపార్టీలు రాజకీయ విమర్శలతోనే పొద్దు గడుపుకోకుండా విశాలమైన ప్రజల సంక్షేమమే తమ ఉమ్మడి ఎజెండాగా కలిసి పనిచేయాలి. అధికార,విపక్ష పార్టీలకు చెందిన నేతలు ప్రజాప్రతినిధులుగా ఎంతో హుందాగా ప్రజలను రెచ్చగొట్టకుండా పూర్తి సంయమనంతో వ్యవహరిస్తూ సామాన్య ప్రజాజీవనం విధ్వంసం కాకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటూ రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభి వృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాల్సిందే. ప్రజల హితం కోసం అంకితభావంతో పనిచేసే రాజకీయ పార్టీలకూ, నాయకులకే ప్రజలు రాజ్యాధికారాన్ని అప్పగిస్తారనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి. ●



# ఆర్థిక వ్యవస్థకు పునాది పొదుపు

ఆర్. కిష్టయ్య

ప్రపంచ పొదుపు దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 30న నిర్వహిస్తారు. సామాన్య పౌరులకి పొదుపు ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. స్పెయిన్లో 1921లో మొదటి జాతీయ పొదుపు దినోత్సవం జరుపుకున్నారు. 1924లో ఇటలీలోని మిలన్ నగరంలో జరిగిన మొదటి అంతర్జాతీయ పొదుపు సమావేశంలో అక్టోబరు 30ని ప్రపంచ పొదుపు దినోత్సవంగా ప్రకటించింది. ఇటాలియన్ ప్రొఫెసర్ ఫిలిప్పో రవిజ్జా ఈ రోజును 'అంతర్జాతీయ పొదుపు దినం'గా ప్రకటించారు. దీనిని ప్రపంచ పొదుపు దినం అని కూడా పిలుస్తారు. ప్రపంచ పొదుపు దినం ప్రపంచవ్యాప్తంగా పొదుపుల ప్రోత్సాహానికి అంకితమైన రోజుగా నిర్ణయించబడింది. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులన్నీ ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించాయి. ప్రస్తుతం ప్రపంచమంతా 'ఇంటర్నేషనల్ సేవింగ్స్ బ్యాంక్స్ ఇన్‌స్టిట్యూట్'కి చెందిన 940 సేవింగ్స్ బ్యాంక్స్ క్రియాశీలకంగా, నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాయి. భారతదేశంలోనూ అక్టోబరు 30న ఈ పొదుపు దినోత్సవం జరుపుకుంటారు. పొదుపు స్త్రీ, పురుషులు అనే భేధం లేకుండా చిన్న, పెద్ద ప్రతి ఒక్కరూ పొదుపు చేయడానికి అర్హులే. అయితే పొదుపు అనేది అన్ని విషయాలకు వర్తిస్తుంది. విద్యుత్, నీటిని, ఆహారాన్ని, అనవసరంగా చేయకుండా పొదుపు చేసే ఉద్దేశంతో ఈ దినోత్సవం ప్రారంభించారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ పొదుపు దినం 1955, 1970 మధ్య సంవత్సరాలలో దాని ప్రజాదరణ గరిష్ట స్థాయికి చేరుకుంది.




ఇది ఆచరణాత్మకంగా కొన్ని దేశాలలో నిజమైన సంప్రదాయంగా మారింది. మన పెద్దలు, నిరంతరం మనం సంపాదించే దానికంటే తక్కువ ఖర్చు చేసి భవిష్యత్తులో ఉపయోగం కోసం కొంత భాగాన్ని ఆదా చేసుకోవాలని చెబుతారు. వారు మన ఆదాయానికి అనుగుణంగా డబ్బు ఖర్చు చేయమని కూడా బోధిస్తారు. మన ఖర్చులు మన ఆదాయానికి మించకూడదు. పొదుపు విజయానికి మార్గం. ఆదా చేసిన డబ్బు ఏదైనా అత్యవసర వైద్యపరిస్థితి వంటి కఠినమైన సమయాల్లో ఉపయోగించబడుతుంది. పెట్టుబడి ద్వారా ఎక్కువ డబ్బును సృష్టించడానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని జరుపుకుంటాయి. గృహాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పొదుపు ప్రాముఖ్యతలపై ప్రజలకు అవగాహన పెరుగుతుంది. వారు పొదుపు ఎందుకు ముఖ్యం, ఆర్థికవ్యవస్థలో పొదుపుపాత్ర, ప్రతి డిపాజిటర్ దాని అభివృద్ధికి ఎలా దోహదపడుతుంది వంటి అంశాలను హైలైట్ చేసే ఉపన్యాసాలు ఈరోజున నిర్వహిస్తారు. కుటుంబాలు, పిల్లలు, తద్వారా మొత్తం సమాజాన్ని ఆదా చేయడం పొదుపు ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ఒప్పించడం ఈ దినం లక్ష్యం.పొదుపు అనేక రూపాల్లో చేయవచ్చు. విద్యుత్, టెలిఫోన్ ఖర్చులను కేంద్రీకరించడం ద్వారా పొదుపు ప్రారంభించవచ్చు.విద్యుత్ విషయంలో ఒకరు అప్రమత్తంగా ఉండి లైట్లు, ఫ్యాన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించిన వెంటనే ఆపివేయవచ్చు. అదే విధంగా టెలిఫోన్ విషయంలో సరసమైన మోడల్‌ను కొనుగోలు చేయడం ద్వారా ఫోన్‌లో తక్కువ మాట్లాడటం ద్వారా ఆదాచేయవచ్చు.పొదుపు మీకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా, వ్యర్థాలను నివారించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంలో సహాయపడుతుంది. ●

# మహిళా నేతలు సోషల్ మీడియా సవాళ్లను అధిగమించాలి!

శ్రీనివాస్ మాధవ్

మహిళా నేతలు, ముఖ్యంగా మహిళా మంత్రులు, సామాజిక మాధ్యమాలలో వేధింపులపై తరచుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేధింపులు తీవ్రమవుతుండడంతో, సోషల్ మీడియా మహిళా నాయకత్వానికి ఒక కొత్త అడ్డంకిగా మారింది. విద్య, ఉద్యోగ అవకాశాలలో వివక్ష తగ్గినప్పటికీ, రాజకీయరంగంలో మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. సమయ పేదరికం (టైం పావర్టీ) అంటే ఇంటి పనులు, పిల్లల పెంపకంతో తీరిక లేకపోవడం, అభద్రత, నాయకత్వ శిక్షణ అవకాశాల లోపం, నిధులలేమి వంటి సమస్యలు వారిని అడ్డుకుంటున్నాయి. భారతదేశంలో జరి గిన ఏకైక 'టైం యూస్ సర్వే'ప్రకారం 75శాతం మహిళలు రోజూ 204 నిమిషాలు వంట, భోజన ఏర్పాట్ల కోసం, మరో 100 నిమిషాలు ఉచిత గృహ సేవల కోసం వెచ్చి స్తారు. ఇది సమయ పేదరికం సృష్టిస్తుంది. ఈ జాబితాలో కొత్తగా చేరిన సామాజిక మాధ్యమాలు మహిళా నేతల ఎదు గుదలలో ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయి. మహిళలపై వ్యక్తిగత దాడుల ద్వారా వారిని రాజకీయాల నుండి తరిమి కొట్టవచ్చని కొందరు భావిస్తారు. సింట్ మార్టెన్ మాజీ ప్రధాన మంత్రి సిల్వేరియా ఇ జాకబ్స్ ఎత్తి చూపినట్లుగా సోషల్ మీడియా సాధనాల ద్వారా మహిళలపై రాజకీయా ల నుంచి దూరం చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నా యి. అజ్ఞాతంగా కామెంట్ చేయగలిగే అవకాశం ఉండ టంతో ట్రోలర్లు, ధైర్యంగా రాస్తున్నారు. అయితే మహిళల గురించి రాసేటప్పుడు ఆ ధైర్యం ఇంకా ఎక్కువగా ఉండ టానికి తరతరాలుగా ముదిరిపోయిన పురుషాధిక్యత్యాధోరణి ఒక కారణం కావొచ్చు. ఇవి అన్ని దేశాల్లో ఉన్న సమస్యలే అయినా భారతదేశంలో కుల ఆధిపత్య భావనలు అదనం. ఈ ధోరణికి అడ్డుకట్ట వేయకపోతే మహిళలు ప్రజాక్షేత్రం లోకి పరిపాలనా రంగంలోకి రావడానికి ముందుకు రాకపోవచ్చు. మహిళలు లేకపోతే జరగబోయే నష్టం ఏమిటి అని ప్రశ్నించే వారు తెలంగాణ చరిత్రను తప్పనిసరిగా చదవాలి. సొంత పార్టీ లోనే ఎన్నో ఒత్తిళ్లు ఉన్నా, తన పార్టీ నష్టపోయే అవకాశం ఉన్నా తెలంగాణకు కట్టు బడిన సోనియా గాంధీ, యువత ఆత్మహత్యల పట్ల స్పందించి పరంపరగా తెలంగాణ




సమస్యలపై ప్రశ్నలు వేసి నెలల తరబడి పార్లమెంటుపై ఒత్తిడి కొనసాగించిన సుష్మా స్వరాజ్ తెలంగాణ రాష్ట్ర అవతరణలో కీలక పాత్ర పోషిం చారు. సోషల్ మీడియా యాజమాన్యానికి ఉండే దురాలవాటు అల్గారిథమ్‌తో పోస్టు చేయబడే రాతలను, అభిప్రాయాలను కాలక్రమానుసారం కాకుండా, అమర్యాదగా ఆవేశ పూరితంగా ఉండే పోస్టులపైన ప్రదర్శించడం ద్వారా చదు వరులు ఎక్కువ సమయం తమ మీడియాలోనే గడిపట్లే చేస్తారు. ఇది నీతి నియమాలతో నిమిత్తం లేని వ్యాపారం. కాలిఫోర్నియా పది రోజుల క్రితం 'సోషల్ మీడియా వ్యసనం నుండి బాలలను రక్షించే చట్టం' ఆమోదించింది. పోస్టులను వరుసగా కాలక్రమానుసారం మాత్రమే సోషల్ మీడి యా సంస్థలు ప్రదర్శించాల్సి ఉంటుంది. అల్గారిథమ్‌లు, ట్రోలింగ్‌ను ప్రోత్సహించే విధంగా కాకుండా సమర్థవంతమైన నియంత్రణతో పనిచేయాలి. హానికరమైన కంటెంట్‌ను తొలగించడంలో విఫలమైనందుకు సోషల్ మీడియా కంపెనీలపై చర్య తీసుకునేందుకు తగిన చట్టాలను ఫ్రాన్స్,బ్రిటన్ వంటి దేశాలు ఆమోదించాయి. శాసనసభకు ఎంత మంది మహిళలు ఎన్నిక అవుతున్నారు? తెలంగాణ శాసనసభలో 10 మంది మహిళలు (మొత్తం 119శాసన సభ్యులు) ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభలో 22మంది మహిళలు (మొత్తం 175 శాసన సభ్యులు) ఎన్నికయ్యారు. మహిళా శాసనసభ్యులు మొత్తం మీద 13 శాతం దాటలేదు. తూర్పు ఆఫ్రికా దేశం రువాండా తమ పార్లమెంటులో 60 శాతం కంటే మించి మహిళలను ఎన్నుకొని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబడింది. మనదేశంలో కూడా 2029 నాటికి నారీ శక్తి వందన్ చట్టం అమలు అయితే తెలుగు శాసనసభలో 100కిపైగా మహిళా సభ్యులుండాలి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఏడువేలకుపైగా మహిళా సర్పంచులున్నారు. తెలంగాణలో ఆరువేలకు పైగా మహిళా సర్పంచులు ఎన్నిక కాబోతున్నారు. వీరు ఒకటి, రెండు మార్లు సర్పంచులుగా పనిచేసి కనుమరుగు అవుతున్నారు. వీరిలో సామర్థ్యం, పట్టుదల ఉన్న వారిని కొంతశిక్షణతో శక్తివంతమైన నేతలుగా మార్చేఅవకాశంఉంది. అట్టి మహిళా సర్పంచులను గుర్తించి నాయకత్వ శిక్షణ అందిస్తే సర్పంచులుగానే ఆగిపోకుండా శాసనసభ, పార్లమెంటు సభ్యులుగా ఎదుగుతారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేస్తాయి.తద్వారా వారు రాజకీయాలలో మరింత సుస్థిరస్థానాన్ని పొందుతారు. ఏడు శతాబ్దాల క్రితం1261లోనే రుద్రమాదేవిని మూడు దశాబ్దాల పాటు కాకతీయ సామ్రాజ్య చక్రవర్తిగా గౌరవించిన తెలుగు ప్రజలు2024లో తాము ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న మహిళా ప్రతినిధులను మరింత గౌరవించడం న్యాయం. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'మహా' ఎన్నికల్లో రాజుకుంటున్న అసమ్మతి

## రెబెల్ అభ్యర్థులతో పార్టీలకు చిక్కులు



**ముంబయి, అక్టోబరు 29:** మహారాష్ట్ర ఎన్నికలు ఇపుడు దేశం మొత్తం ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. రెండు చీలిక వర్గాలు పోటీ పడుతుండటం ఒకవైపు, మరోవైపు కాంగ్రెస్, బిజెపిలు మహారాష్ట్ర ఎన్నికల బరిలో దూసుకు వస్తున్నాయి. మరోపక్క సీట్లురాని రెబెల్ అభ్యర్థులు కూడా రంగంలోకి దిగి ప్రధాన పార్టీలకు చిక్కులు తెస్తుండటంతో టికెట్లు పొందిన అభ్యర్థులకు కలవరం పెరిగింది. ఇపుడు ప్రధాన పార్టీలకంటే చీలికవర్గాల పార్టీలపైనే అందరి దృష్టిపడింది. ఓటర్ల నజర్ ఎవరివైపు ఉంటుందనేది అందరికీ సందిగ్ధంగానే ఉంది. మహారాష్ట్రలో తీవ్ర తర్జనబర్జనల అనంతరం మహా వికాస్ ఆగడాడి 85 సీట్లచొప్పున మొత్తం మూడుపార్టీలు పోటీచేయాలని నిర్ణయించాయి. అయినా కూడా 16 సీట్లపై ఇప్పటికీ మూడు పార్టీల్లో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఇక మిత్రపక్షాలు అఖిలేష్‌యాదవ్ సమాజ్‌వాదిపార్టీ ఇపుడు పోటీకోసం సీట్లకోసం ఎదురుచూస్తోంది. అధికార పార్టీ మహాయుతి కూటమిలో కూడా ఈ అంతర్గత కుమ్ములాటలుపోలేదు. బిజెపి 150 స్థానాలకు పోటీచేస్తుంటే ఇప్పటివరకూ 146 సీట్లకు పోటీచేస్తున్నట్లుప్రకటించింది. నాలుగు సీట్లు చిన్నపార్టీలకు కేటాయించారు. యువ స్వాభిమాన్‌పార్టీ, రాష్ట్రీయ సమాజ్ పక్ష, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అథవాలే వర్గం, జన సురాజ్యశక్తి పక్షలకు కేటాయించారు. అయితే ఇద్దరు బిజెపి అభ్యర్థులు ఏక్‌నాథ్‌షిండే వర్గంలో ముంబాదేవినుంచి శైనాఎన్సీ, సంగామ్నర్‌స్థానంనుంచి అమోల్ ఖాతల్‌లు ఇద్దరూ షిండే శివసేననుంచే పోటీలో ఉన్నారు.దీనితో శివసేన, ఎన్సీపీ అజిత్‌పవార్ కూటమికి మొత్తం మహాయుతిలో 138 స్థానాలు లభించాయి. షిండే వర్గం అంతకుముందు 65 మందిని ప్రకటించింది. సోమవారం మరో 15 మందిని ప్రకటించింది. మొత్తం 80 మందిని ప్రకటించింది. అలాగే బిజెపి, శివసేనలు రెండుసీట్లచొప్పున చిన్నపార్టీలకు కేటాయించాయి. జన్‌సురాజ్‌పార్టీ,రాజశ్రీ సాహుపక్ష అగాధికి ఒక్కొక్క స్థానం కేటాయించాయి. 58 స్థానాలను అజిత్‌పవార్‌ఖు ఇస్తే 51 స్థానాలను ప్రకటించారు. ఇక ఎంవిఎ పరంగాచూస్తే కాంగ్రెస్ ఇప్పటికే 103 మందినిప్రకటించింది. థాకరే శివసేన 87 మందినిప్రకటిస్తే ఎన్సీపీ శరద్‌పవార్ 82 స్థానాలనుప్రకటించింది. మొత్తం 288 స్థానాల్లో 272 స్థానాలకు అభ్యర్థులనుప్రకటించారు. కొన్ని సీట్లకు ఇప్పటికీ నిర్ణయాలుతీసుకోవడంలో జాప్యం జరుగుతోంది. ఇపుడు జరుగుతున్న ఎన్నికలు గడచిన కొన్నేళ్లుగా మహారాష్ట్రలోఉన్న రాజకీయ పరిస్థితులకు రిఫరెండమ్ లాంటిదనే చెప్పాలి. లోక్‌సభకు 48 స్థానాలున్న మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్ తర్వాత అంతటి ప్రాధాన్యత సంతరించుకుంది. 80 స్థానాలు దిగువసభలో ఉన్నాయి. గేట్‌వేటు ఢిల్లీ అని కూడా మహారాష్ట్రకు పేరుంది. గడచిన రెండేళ్లుగా రాష్ట్రం రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయింది. శివసేన చీలకలు, ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలిపోవడం, మళ్లీ బిజెపి పగ్గాలుచేపట్టడం, శివసేన రెబెల్‌వర్గాన్ని చేరదీయడం వంటివిజరిగాయి. అలాగేనేషనలిస్టు కాంగ్రెస్ పార్టీలో చీలిక తెచ్చి అజిత్‌పవార్ అధికార కూటమిలో చేరి డిప్యూటీ సిఎం కాగలిగారు. ఈపరిస్థితులు బిజెపి ఆ మిత్రపక్షాలపై లోక్‌సభ ఎన్నికల్లో పడ్డాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో విపక్షంలోని ఎంవిఎ పార్టీలు 48 స్థానాల్లో 30 స్థానాలు గెలిచాయి. అధికార కూటమికి కేవలం 17 మాత్రమే దక్కాయి. ఒకస్థానం స్వతంత్ర అభ్యర్థికి వెళ్లింది. థాకరే శివసేన తొమ్మిది స్థానాలు గెలిస్తే షిండే వర్గం ఏడుస్థానాలు గెలిచింది. ఇక ఎన్సీపీ శరద్‌పవార్ ఎనిమిదిస్థానాలు, అజిత్‌పవార్ వర్గం కేవలం ఒకే ఒక్కస్థానం గెలిచింది. కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం నుంచి 13స్థానాలు గెలిచింది. బిజెపి 23 నుంచి తొమ్మిది స్థానాలకు పడిపోయింది.



మంగళవారం వాయనాడ్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ప్రియాంక

# ఉత్తరకొరియా ప్రెసిడెంట్ హత్యకు కుట్ర?

## భద్రత మరింత పటిష్టం



**ప్యాంగ్‌యాంగ్, అక్టోబరు 29:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ హత్యకు కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయన భద్రతను కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. ఈ మేరకు దక్షిణ కొరియాకు చెందిన స్పై ఏజెన్సీ చట్టసభ్యులకు ఈ విషయాన్ని తెలి పింది. ఇంటెలిజెన్స్ సర్వీస్ (ఎన్ఐ ఎస్) పార్లమెంటరీ ఆడిట్ సెషన్‌లో ఈ విషయాలను వెల్లడించింది. కమ్యూనికేషన్ జామింగ్ వాహనాలు, డ్రోన్‌లతో కిమ్‌పై దాడులు జరిపే అవకాశాన్ని గుర్తించినట్లు తెలిపింది. దీంతో ఆయనకు భద్రతను పెంచినట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో సామాజిక కార్య కలాపాల్లో ఎక్కువగా కనిపిస్తున్నట్లు పేర్కొంది. ఈ యేడాదిలో దాదాపు 110 కార్య క్రమాలకు హాజరైనట్లు గుర్తించింది. మరోవైపు కిమ్ తాత కిమ్ ఇల్-సుంగ్ ఏర్పాటు చేసిన క్యాలెండర్, దేశ భావజాలానికి చెందిన జూచేని కిమ్ సర్కారు పాటించడం ఆపేసి నట్లు ఏజెన్సీ తెలిపింది. దీనికి బదు లుగా దేశంలో కిమ్ తనదైన ముద్ర ఉండేలా కొత్త భావజాలాన్ని బలోపే తం చేసేందుకు ప్రయత్నాలు సాగి స్తున్నట్లు సమాచారం.

# జార్ఖండ్ అసెంబ్లీకి కాంగ్రెస్ తుదిజాబితా విడుదల



**రాంచి, అక్టోబరు 29:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తన తుదిజాబితాను ప్రకటించింది. స్వేతా సింగ్‌ను బొకారోనుంచి అజయ్‌దూబేను ధన్‌బాద్‌నుంచి కాంగ్రెస్ పార్టీ పోటీకి దించుతోంది. ఈ రెండు నియోజకవర్గాలు కూడా నవంబరు 20వ తేదీనే పోలింగ్‌కు వస్తున్నాయి. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ మంగళవారం కావడంతో అభ్యర్థులు ముందు హడావిడిగా నామినేషన్లు దాఖలు చేసారు. 2019లో కూడా శ్వేతాసింగ్ బొకారో అభ్యర్థిగాపోటీచేసారు. బిజెపి బిరంచినారాయణ్ చేతిలో 10వేల ఓట్ల తేడాతో ఓటమి చవిచూసారు. మాజీ ఎమ్మెల్యే సమరేష్‌సింగ్ కోడలు అయిన శ్వేతాసింగ్ జార్ఖండ్‌కు సంబంధించి ప్రముఖ నేతల్లో ఒకరుగా కొనసాగుతున్నారు. ఇక అజయ్‌దూబేను ధన్‌బాద్‌కు ఎంపికచేసారు. కాంగ్రెస్ పార్టీలోనే సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. పార్టీలో అనేక పదవులు కూడా నిర్వహించారు. 2014లో లోక్‌సభ అభ్యర్థిగా ధన్‌బాద్ నుంచే పోటీచేసి బిజెపికి చెందిన పిఎన్‌సింగ్‌చేతిలో 2.92 లక్షల ఓట్ల తేడాతో ఓటమి చవిచూసారు. ఇపుడు వీరిద్దరితో కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకూ జార్ఖండ్‌లో మొత్తం 30 మంది అభ్యర్థులనుప్రకటించింది. మొదటిజాబితాలో 21 మంది అభ్యర్థులను నామినేట్‌చేస్తే రెండో జాబితాలో ఏడుగురు, తుదిజాబితాలో తాజాగా మంగళవారం రెండు సీట్లకు అభ్యర్థులనుప్రకటించేసింది. జార్ఖండ్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఒకరికి టికెట్ తిరస్కరించింది. ఉమాశంకర్ అకేలా బర్హి స్థానంనుంచి పోటీ చేసారు. ఆయనకు టికెట్‌ను నిరాకరించింది. దీనితో ఆయన సమాజ్‌వాది పార్టీ టికెట్‌పై పోటీకి దిగారు.జార్ఖండ్ అసెంబ్లీకి జరిగే 81 సీట్లలో పోలింగ్ రెండువిడతలుగా జరుగుతున్నది. నవంబరు 13, 20 తేదీల్లో పోలింగ్, 23వ తేదీ ఓట్లలెక్కింపు వెనువెంటనే ఫలితాలను ప్రకటించడం జరుగుతుంది.

# క్యాస్టింగ్‌కౌచ్ కేసుల్లో 26 ఎఫ్ఐఆర్‌లు నమోదు

## హైకోర్టుకు కేరళ ప్రభుత్వ నివేదిక



**కోచి, అక్టోబరు 29:** క్యాస్టింగ్‌కౌచ్‌కు సంబంధించి జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోనికి తీసుకుని జరిపిన దర్యాప్తుల్లో ఇప్పటి వరకూ 26 ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసినట్లు కేరళ ప్రభుత్వం హైకోర్టుకు నివేదికిచ్చింది. మళయాళ చిత్రపరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులపై జస్టిస్ హేమకమిటీ తన నివేదికను ముఖ్యమంత్రికి ఒదచేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటుచేసి నివేదిక ఆధారంగా దర్యాప్తులకు ఆదేశాలు జారీచేసారు. సిట్ ఇప్పటివరకూ 26 ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసినట్లు తెలిపారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023 లోని సెక్షన్ 173 ప్రకారం ఈకేసులు నమోదయ్యాయని కేరళ ప్రభుత్వం కోర్టుకు విన్నవించింది. అలాగే మొత్తం 10కిపైగా ప్రాథమిక విచారణలు కూడా నిర్వహించామని, మరో నాలుగు కేసులను సిట్ దర్యాప్తుచేయాల్సి ఉందని తెలిపారు. కేసుల విచారణకు సంబంధించిన ప్రగతి నివేదికను కూడా అందచేస్తామని తెలిపింది. జస్టిస్ ఎకె జయశంకరన్ నంబియార్; జస్టిస్ సిఎస్ సుధలతో కూడిన హైకోర్టు బెంచ్ ఈకేసులను పర్యవేక్షణచేస్తోంది. అయితే ఈ 26 ఎఫ్ఐఆర్‌లలో కేవలం ఎనిమిది కేసుల్లోనే నిందితుల పేర్లుఉన్నాయని, 189 కేసుల్లో నిందితులపేర్లను దాచిపెట్టారని, మొత్తం ఇప్పటివరకూ 40 ఫిర్యాదులు వచ్చినట్లు సిట్ కోర్టుకు వెల్లడించింది. జస్టిస్ హేమ కమిటీ నివేదిక ఆధారంగా 51 మంది చిత్రపరిశ్రమలోని ప్రముఖులపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారు. వీరంతా మహిళలను మోసం చేసి వారిని తమ శారీరక అవసరాలకు వాడుకుంటూ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఆగస్టులో ఈ నివేదిక వెల్లడించిన తర్వాత మాజీ నటీమణులు బహిరంగంగానే తమకు ఎదురయిన అనుభవాలను పోలీసులకు వివరించారు. దీనితో పోలీసులు కూడా అప్పటికప్పుడు చిత్రపరిశ్రమకు చెందిన 11 మందిప్రముఖులపై కేసులునమోదుచేసారు. నటుడు సిపిఎం ఎమ్మెల్యే ముకేష్ మాధవన్, నివిన్ పాలీ, జయసూర్య, ఎడవెల బాబు, మనియన్ పిల్లా రాజు, డైరెక్టర్లు రంజిత్, ప్రకాష్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌లు విచు, నోబుల్ వంటి వారిపై కేసులు నమోదుచేసి అరెస్టుచేసారు. వీరిలో సిద్ధికి ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా ముందు తిరస్కరించినా తర్వాత హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.



# టికెట్ దక్కలేదన్న నిరాశతో అజ్ఞాతంలోకి వెళ్లిన మహారాష్ట్ర ఎమ్మెల్యే

**ముంబయి, అక్టోబరు 29:** మహారాష్ట్ర ఎన్నికల వేళ ఓ అనూహ్య విషయం వెలుగులోకి వచ్చింది. టికెట్ దక్కలేదని సిట్టింగ్ ఎమ్మెల్యే ఒకరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తనను కాదని మరొకరికి టికెట్ ఇవ్వడంతో ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మహారాష్ట్రలో ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. టికెట్లు దక్కినవారు విజయం కోసం పోరాడుతుంటే దక్కనివారు నిరాశలో మునిగిపోయారు. అలా సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన శ్రీనివాస్ వంగకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన పార్టీ మరోసారి టికెట్ ఇవ్వలేదు. ఆయనకు బదులు పాల్ఘర్ స్థానం నుంచి మాజీ ఎంపి రాజేంద్ర గోవిట్‌ను బరిలోకి దింపింది. దాంతో శ్రీనివాస్ తీవ్ర వేదనకు గురయ్యారని సన్నిహితులు వెల్లడించారు. 2022లో ఉద్ధవ్ ఠాక్రే వర్గాన్ని వీడి, చీలికవర్గమైన షిండే వర్గంతో వెళ్లినందుకు తగిన శాస్తి జరిగిందని కన్నీటిపర్యంతమైనట్లు పేర్కొన్నారు. విధేయులైన సభ్యులను ఏక్‌నాథ్ షిండే పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఆ తర్వాత నుంచి శ్రీనివాస్ జాడ తెలియ రావడం లేదు. ఆయన ఫోన్ స్విచాఫ్ వస్తుండటంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆయనకోసం గాలిస్తున్నారు. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. 23న ఓట్ల లెక్కింపు చేపడతారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈ రోజే ఆఖరు తేదీ.

# హెజ్‌బొల్లా అధినేతగా డిప్యూటీ జనరల్ నయీం ఖాసిమ్



**బీరూట్, అక్టోబరు 29:** లెబనాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న హెజ్‌బొల్లా గ్రూప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల హత్యకు గురైన సంస్థ చీఫ్ హసన్ నస్రల్లా వారసుడిగా డిప్యూటీ జనరల్ నయీం ఖాసిమ్‌ను ఎన్ను కుంది. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబరు 27న బీరూట్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హసన్ నస్రల్లా మరణించిన సంగతి విదితమే. ఇజ్రాయెల్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో నస్రల్లా మరణంతో హెజ్‌బొల్లాకు భారీ దెబ్బే తగిలింది. నస్రల్లా హత్య తర్వాత అతని బంధువు హాషీమ్ సఫీద్దీన్‌ను వారసుడిగా భావించారు. అయితే, తమ దాడుల్లో సఫీద్దీన్ కూడా మరణించినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ ఐడిఎఫ్ ప్రకటించింది. ఆ తర్వాత హెజ్‌బొల్లా కూడా ఈ విషయాన్ని ధ్రువీ కరించింది. ఈ నేపథ్యంలోనే నయీం ఖాసిమ్‌కు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

**ఎవరీ నయీం ఖాసిమ్?:** హెజ్‌బొల్లాలో నయీం ఖాసిమ్‌కు వ్యూహకర్తగా పేరుంది. నస్రల్లా మరణం తర్వాత ఆయన బంధువు సఫీద్దీన్‌కు పగ్గాలు అప్పగించే అవకాశమున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ.. సీనియారిటీ పరంగా నయీం ఖాసిమ్ ముందు వరుసలో ఉన్నాడు. అంతేకా కుండా నస్రల్లా హత్య తర్వాత తొలిసారిగా పరిష్కారం దిశగా మాట్లాడింది ఈయనే. ఓవైపు హెజ్‌బొల్లా చీఫ్ మరణంతో యుద్ధం ముగియ లేదని హెచ్చరిస్తూనే.. కాల్పుల విరమణే ఈ సమస్యకు పరిష్కారం చూపుతుందని చెప్పాడు. ఈ క్రమంలోనే ఈ నెల 15న ఆయన ఓ ప్రకటన కూడా విడుదల చేశాడు.

అంతేకాకుండా గ్రూప్ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావడంతో నయీం ఖాసిమ్ కీలకంగా వ్యవహరిస్తారు. సంస్థాగత సమస్యలు తలెత్తి నప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని పరిష్కరిస్తారనే పేరుంది ఖాసిమ్ మంచి వక్త కూడా. నస్రల్లా మరణం తర్వాత.. గ్రూప్ సభ్యు లు డీలా పడిపోకుండా వారిలో స్ఫూర్తి నింపేం దుకు ఖాసిమ్ మూడు ప్రసంగాలు ఇచ్చినట్లు స్థానిక మీడియా కథనాలు వెలువరించింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విమరణకు లెబనాన్ పార్లమెంట్ స్పీకర్ నబీబెర్రి చేసిన ప్రయత్నాలకు ఖాసిమ్ పూర్తి మద్దతిచ్చాడు. లెబనాన్‌లో దా డులు ఆపడానికి గాజాలో యుద్ధం ముగియా లన్న షరతు పెట్టకుండా హెజ్‌బొల్లా మద్దతి వ్వడం ఇదే తొలిసారి. 'కాల్పుల ఒప్పందం దిశగా లెబనాన్ స్పీకర్ చేస్తున్న రాజకీయ ప్రయ త్నాలకు మద్దతిస్తున్నాం. అప్పటికీ.. ఒప్పందం కుదుర్చుకోకుండా లెబనాన్ పౌరులే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడితే.. గట్టిగా బుద్ధి చెబుతాం. ఆ దేశపు నడిబొడ్డున దాడి చేసే సత్తా మాకుంది' అంటూ ఓవైపు సంధికి మొగ్గు చూపుతూనే పరోక్షంగా ఇజ్రా యెల్‌కు హెచ్చరి కలు పంపాడు. అయితే, ఓవైపు ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడులకు దిగిన తరుణంలో, నూతన చీఫ్ సారథ్యంలో హెజ్‌బొల్లా కాల్పుల విరమణకు మొగ్గు చూపుతుందా? ఇరాన్‌కు మద్దతిస్తూ దాడులు కొనసాగిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# జీషన్ సిద్ధికీని హెచ్చరించిన యువకుడి అరెస్టు

## సల్మాన్ వర్సెస్ బిష్ణోయ్ కేసులో మరో ట్విస్ట్

**నోయిడా, అక్టోబరు 29:** బాలివుడ్‌నటుడు సల్మాన్ ఖాన్, మాజీ మంత్రి కుమారుడు జీషన్ సిద్ధికీకి హెచ్చరికలు పంపించిన 20 ఏళ్ల బాలుడిని పోలీసులు అరెస్టుచేసారు. ముంబయి పోలీసులు 20 ఏళ్ల గుఫ్రాన్‌ఖాన్‌ను కస్టడీలోకి తీసుకుని ఆ తర్వాత ట్రాన్సిట్ రిమాండ్‌పై తరలించారు. రరెండురోజులక్రితమే అజిత్‌పవార్ వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న జీషన్ సిద్ధికీ కార్యాలయానికి ఈ బెదిరింపులు అందాయి. భారీ మొత్తం నగదు చెల్లించలేనిపక్షంలో సల్మాన్‌ఖాన్, ఎమ్మెల్యేలకు దివంగత మంత్రికి పట్టిన గతే పడుతుందని హెచ్చరికలు జారీ చేసారు. దీనితో జీషన్ సిద్ధికీ కార్యాలయం పోలీసులకు ఫిర్యాదుచేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. దీనితో పోలీసులు మహమ్మద్ తయ్యబ్ అనే వ్యక్తి ఈ హెచ్చరికలు చేసాడని గుర్తించి ఆతడిని అరెస్టు చేసారు. అంతకు ముందు ముంబయి పోలీసులు షేక్ హుస్సేన్; షేక్ మొసిన్ అనే ఇద్దరు వ్యక్తులను అరెసు చేసారు. 24 ఏళ్ల జెంషడ్‌పూర్ కూరగాయల వ్యాపారిని కూడా అరెస్టుచేసారు. ట్రాఫిక్‌పోలీస్ వాట్సాప్ హెల్ప్‌లైన్‌కు ఈ హెచ్చరికలు పంపించాడు. ఈ హెచ్చరికలో సల్మాన్ ఐదు కోట్లు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సల్మాన్‌ఖాన్‌కు అంతకుముందే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌నుంచి బెదిరింపులు వస్తున్నాయి. గ్యాంగ్ అనుమానితులు కొందరు నటుడి బాంద్రా నివాసంవద్ద కాల్పులు కూడా జరిపారు. దీనితో సల్మాన్‌కు సెక్యూరిటీని పెంచారు. అంతకు ముందు ఇదే నెలలో మాజీ ఎమ్మెల్యే ఎన్సీపీ అజిత్‌వర్గం నాయకుడు బాబా సిద్ధిఖీని బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్చిచంపారు. ముంబయిలోని జీషన్ కార్యాలయంలోనే అతిసమీపం నుంచి కాల్పులు జరపగడంతో బాబా సిద్ధికీ చనిపోయారు. ఆ తర్వాత ఇపుడు జీషన్ సిద్ధికీకి మళ్లీ బెదిరింపులు అందుతున్నాయి.



# అకునూర్ సెక్టార్‌లో ఉగ్రవాదుల కాల్చివేత



**శ్రీనగర్, అక్టోబరు 29:** జమ్ముకాశ్మీర్‌లోని అకు నూర్ సెక్టార్‌లో ఆర్మీ అంబులెన్స్‌పై దాడిచేసిన ముష్కరులు ముగ్గురిని భద్రతా దళాలు మట్టు బెట్టాయి. 27 గంటలపాటు కొనసాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో చివరకు ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. సోమవారం ఉగ్రవాదులు ఆర్మీ కాన్వాయ్‌లోని అంబులెన్స్‌పై దాడి చేసారు. అంబులెన్స్‌కు సుమారు 12 వరకూ బుల్లెట్లు కూడా తగిలినట్లు భద్రతాదళాలు గుర్తించాయి. సోమవారం సాయంత్రానికే ఒకరిని మట్టుబెట్టిన ఉగ్రవాదులు మంగళవారం మరో ఇద్దరిని కూడా నిర్మూలించినట్లుప్రకటించారు. జోగ్వాన్ గ్రామం లోని అస్సన్ దేవాలయం సమీపంలో జరిగిన ఈ కాల్పుల్లో ఇద్దరు అంతం అయినట్లు చెప్పారు. ఉదయం ఏడు గంటలనుంచి ప్రారంభించిన కాల్పులు రెండుగంటల్లోనే ఉగ్రవా దులను పట్టుకుని కాల్చివేయగలిగారు. బిఎంపి 2 ఇన్‌ఫాంట్రీ కంబాట్ వాహనాలు, ప్రత్యేక దళాలు, ఎన్ఎస్‌జి కమాండోలు హెలికాప్టర్లు, డ్రోన్లనుంచి కదలికలకు సంబంధించిన సమా చారం అందచేయడంతో ఎన్‌కౌంటర్ మరింత సులువయింది. మంగళవారం ఉదయానికల్లా ఉగ్రవాదులను చుట్టుముట్టి కాల్పులు జరిపారు. దీనితో గత్యంతరంలేని పరిస్థితుల్లో కాల్పులు ఉధృతంచేసారు. నాలుగేళ్ల బెలియం మాలినోయిస్ సర్వీస్ జాగిలం ఈఎన్‌కౌంటర్‌లో తీవ్రస్థాయి గాయాలు చవిచూసింది. ఆపరేషన్‌లో కూడా పాల్గొన్న ఈజాగిలం తీవ్రగాయాలతో మృతి చెందిందని భద్రతా బలగాలు ప్రకటించాయి.

# సర్దార్ పటేల్ కీర్తిని తుడిచిపెట్టే ప్రయత్నాలు జరిగాయి

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** గతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీర్తిని తుడిచిపెట్టడానికి, ఆయన వారసత్వాన్ని అణగదొక్కడానికి ప్రయత్నాలు జరిగాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో జెండా ఊపి ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భారత స్వాతంత్ర్య పోరాటం అనంతరం పటేల్ చొరవతోనే 550 సంస్థానాలు భారత్‌లో విలీనమై దేశం ఏకమైందని పేర్కొన్నారు. జునాగఢ్, హైదరాబాద్, లక్షదీవులను భారత్‌లో కలిపేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయన్నారు. పటేల్ దేశం కోసం ఎంత చేసినప్పటికీ ఆయనకు భారతరత్న ఇవ్వడానికి గత ప్రభుత్వం చాలాకాలం నిరాకరించిందని విమర్శించారు. సర్దార్ పటేల్ 1950లో మరణించారని ఆయన మరణించిన 41 సంవత్సరాల తర్వాత 1991లో ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారన్నారు. అయితే ప్రధాని మోడీ గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కెవాడియాలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, సముచిత రీతిలో సత్కరించారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటివరకు దేశ ప్రజలు ఎంతో ఐక్యంగా ఉన్నారన్నారు. 2047 నాటికి భారత్‌ను సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచంలోనే అగ్ర గామిగా మార్చేందుకు తమ ప్రషభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రతిఏటా పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా జరుపుకుం టోందని ఇందులో భాగంగా రన్‌ఫర్‌యూనిటీని నిర్వహిస్తామని అయితే ఈ ఏడాది అదే తేదీలో దీపావళి పండుగ ఉన్నందున రెండు రోజులు ముందుగానే నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహంగా గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహం చరిత్ర సృష్టించింది. దీని ఎత్తు 597 అడుగులు. ఇది గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలో ఉంది. స్వాతంత్ర్య ఉద్యమ సమ యంలో, ఆ తర్వాత భారత ప్రజలను ఐక్యంగా ఉంచేందుకు పటేల్ చేసిన కృషికి స్మృతిగాదీనిని నిర్మించారు. 180 కి.మీ. వేగంతో గాలులు వీచినా రెక్టార్ స్కేల్‌పై 6.5 తీవ్రతతో భూకంపం వచ్చినా తట్టుకునేలా విగ్రహాన్ని నిర్మించారు. గత వందేళ్లలో గరిష్టంగా వచ్చిన వరద ముప్పును అంచనావేసి దాన్ని తట్టుకునేలా పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

# మహారాష్ట్రలో డ్రోన్లు, పారాగ్లైడర్లు, హాట్ ఎయిర్‌బెలూన్లు ఎగురవేయడంపై నిషేధం



**ముంబయి, అక్టోబరు 29:** మహారాష్ట్ర ఎన్నికల వేళ ముంబయి పోలీసులు కీలక ఆదేశాలు ఇచ్చారు. డ్రోన్లు, పారాగ్లైడర్లు, రిమోట్ కంట్రోల్‌తో నడిచే మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హాట్ ఎయిర్‌బెలూన్లు ఎగురవేయడంపై నిషేధం విధించారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 29 వరకు మొత్తం 30 రోజులు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయని మంగళవారం అధికారులు వెల్లడించారు. ఉగ్రముప్పు కారణంగా ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. ఉత్తర్వుల ప్రకారం వివిఐపిలను లక్ష్యంగా చేసుకునేందుకు, ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేసేలా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసేందుకు ఉగ్రవాదులు, సంఘవ్యతిరేక శక్తులు వాటిని వినియోగించుకునే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఎగిరే వస్తువుల ద్వారా ఎలాంటి విధ్వంసం జరగకుండా తగిన ఆంక్షలు అవసరమని పేర్కొన్నారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించేవారు శిక్షార్హులని తెలిపారు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం వాడివేడిగా జరుగుతోంది. 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. నవంబర్ 26, 2008న ముంబయిలో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. అత్యంత రద్దీగా ఉండే ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రైల్వే స్టేషన్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, నారిమన్ లైట్‌హౌస్ ఇలా వరుసగా 12 చోట్ల ఏకధాటిగా కాల్పులు, బాంబుల మోత మోగింది. దాదాపు 60 గంటల పాటు సాగిన ఆ మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 18 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు.

మొత్తం ప్రాణాలు కోల్పోయిన వారిలో కేవలం భారతీయులే కాకుండా మరో 14 దేశాలకు చెందిన పౌరులు కూడా ఉన్నారు. మరోసారి అలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించారు.

# నేను అందరిలాంటి అమ్మాయినే

## విమర్శలపై సాధ్వి జయాకిషోరి స్పందన



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** లగ్జరీ బ్యాగ్‌తో కనిపించి, మతబోధకురాలు, గాయకురాలు జయాకిశోరి విమర్శలు ఎదుర్కొన్నారు. ఇటీవల ఎయిర్‌పోర్టులో ఆమె రూ.రెండులక్షల విలువైన డియోర్ బ్యాగ్‌తో ఉన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. దాంతో నెట్టింట్లో తనపై వచ్చిన నెగెటివ్ కామెంట్లపై ఆమె స్పందించారు. నేను అందరిలాంటి అమ్మాయినే. ఒక సాధారణమైన ఇంట్లో నా కుటుంబంతో కలిసి నివసిస్తున్నాను. కష్టపడి పనిచేయండి. డబ్బు సంపాదించండి. మీతోపాటు మీ కుటుంబానికి మంచి జీవితాన్ని ఇవ్వండి. మీ కలలు నెరవేర్చుకోండని యువతకు నేను చెపుతుంటాను అని జయ కిశోరీ అన్నారు. అలాగే ఆ బ్యాగ్ లెదర్‌దనే విమర్శలు కూడా వచ్చాయి. వాటిపై ఆమె మాట్లాడుతూ వినియోగదారులు కోరుకున్నట్లుగా ప్రత్యేకంగా రూపొందించిన బ్యాగ్ ఇది. అందుకే దానిపై నా పేరు కూడా ఉంటుంది. నేనెప్పుడూ లెదర్ వాడలేదు. నా మాటలు పూర్తిగా గమనిస్తే ప్రతిదీ మాయ అని నేను ఎప్పుడూ చెప్పలేదు. డబ్బు సంపాదించొద్దు, అన్నింటిని త్యజించండి అని చెప్పలేదు. నేను చేయనివాటిని ఎలా చెప్తాను. నేను సాధ్విని కాదనే స్పష్టత నాకు మొదటి నుంచి ఉంది. ఇదంతా నెగెటివ్ పబ్లిసిటీ అని ఆమె చెప్పారు. తనను అనుసరించి, విశ్వసించేవారికి కోసమే ఈ వివరణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకునేంత పిచ్చిదాన్ని కాదని వ్యాఖ్యానించారు. ఆమె లగ్జరీ బ్యాగ్‌తో కనిపించిన దృశ్యాలు వైరల్ కావడంతో కొందరు నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. డబ్బు, వస్తువులపై వ్యామోహం ఉండకూడదనేలా ఆమె బోధనలు ఉంటాయి అంటూ కామెంట్లు పెట్టిన నేపథ్యంలో ఆమె స్పందన వచ్చింది.

# సిఎల్ఐ. ఎస్‌సి కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**శిక్షణా తరగతులు డిసెంబర్ నుండి 30 ఏప్రిల్, 2025 వరకు**

**సచివాలయం. అకోబర్ 29. ప్రభాతవార్త.** రాష్ట్ర పౌర గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో ఐదు నెలల కాల వ్యవధి గల సీఎల్ఐ. ఎస్‌సి కోర్సుకు అర్హులైన అభ్యర్దుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పౌర గ్రంధాలయ శాఖ సంచాలకులు ఎంఆర్ ప్రసన్న కుమార్ తెలిపారు. శిక్షణా తరగతులు ఈ ఏడాది డిసెంబర్ నుండి 30 ఏప్రిల్, 2025 వరకు జరుగుతాయన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్ధులకు సర్టిఫికెట్‌లు అందిస్తారన్నారు. విజయవాడలోని పి.ఎన్ స్కూల్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, కడపలోని రాయలసీమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, గుంటూరులోని వావిలాల సంస్ధ లైబ్రరీ సైన్స్ నందు శిక్షణా కోర్సులు చేయవచ్చునన్నారు. మూడు శిక్షణా సంస్ధల్లో ఒక్కో శిక్షణా సంస్ధలో ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో 40, 40 సీట్లు ఉన్నాయని, మూడు శిక్షణా సంస్ధల్లో మొత్తం 240 సీట్లు ఉన్నాయన్నారు. రెండు సంవత్సరాల ఇంటర్ లేదా యూజీసీ గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నందు ఉత్తీర్ణులై ఉండాలని, అర్హత పరీక్షలలో అభ్యర్ధి పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుందన్నారు. అర్హత పరీక్షలో పొందిన మొత్తం మార్కులకు అదనంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్ధులకు 5, పీజీ పూర్తి చేసిన విద్యార్ధులకు 10 మార్కులు కలుపుతారన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తింప చేయబడును అని తెలపారు. అసక్తి గల అభ్యర్దులు శిక్షణా సంస్ధ ప్రిన్సిపల్ వారి పేరున రూ.2 పోస్టల్ ఆర్డర్స్‌ను సమర్పించి దరఖాస్తును పొందాలని సూచించారు. నవంబర్ 1 నుండి 15 వరకు దరఖాస్తులు ఆయా కళాశాలల్లో విక్రయిస్తారని, పూర్తి చేసిన ధరఖాస్తులు నవంబర్ 18 సాయంత్రం 5 గంటల లోపు అందించాలని సూచించారు. పోస్టల్ వారి ఆలస్యమునకు సంస్ధకు ఎటు వంటి సంబంధం లేదని పౌర గ్రంధాలయ శాఖ సంచాలకులు ఎంఆర్ ప్రసన్న కుమార్ తెలిపారు.

# నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో దీపావళి విత్ మైభారత్

**విజయవాడ , అక్టోబర్ 29, ప్రభాతవార్త :** నెహ్రు యువకేంద్రం విజయవాడ ఆధ్వర్యంలో మంగళవారం నుండి మూడు రోజులపాటు విజయవాడ నగరంలో దీపావళి విత్ మైభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నెహ్రు యువకేంద్రం అధికారి సుంకర రాము తెలిపారు. ఈమేరకు మంగళవారం ఏపిఐఐసి కాలనీ, నూతన రైతుబజారు వద్ద విజయా ఇన్సిటిట్యూట్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. రైతుబజార్‌లోని ప్లాస్టిక్ వ్యర్దాలు, చెత్తాచేదారాన్ని ఏరి రైతుబజారు ప్రాంగణాన్ని శుభ్రం చేసారు.

# పియం స్వానిధి స్ట్రీట్ వెండర్స్‌కు వరం : మంత్రి నారాయణ




అవార్డులు అందిస్తున్న నారాయణ

**విజయవాడ, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** స్ట్రీట్ వెండర్స్‌కు పీయం స్వానిధి పథకం గొప్ప వరమని రాష్ట్ర పురపాలకశాఖా మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన పీయం స్వానిధి పథకం రాష్ట్రస్థాయి అవార్డుల కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన నారాయణ బ్యాంకర్లు, మున్సిపల్ కమీషనర్‌లకు 38మందికి అవార్డులు అందచేసారు. ఈసందర్బంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది జాతీయస్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ మన రాష్ట్రానికి మరిన్ని అవార్డుల వచ్చేలా అధికారులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కోవిడ్ సమయంలో ఎక్కువగా నష్టపోయిన స్ట్రీట్ వెండర్స్ సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వీటిలో పీయం స్వానిధి పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. పేదల ఆదయం రెండింతలు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మెప్మాలో 2014-19 మధ్య కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాల చేపట్టినట్లు గుర్తుచేసారు. మెప్మాలో చేపడుతున్న పథకాలు సక్రమంగా అమలు అయే ్యందుకుల మెప్మా యండిగా ఐఏఎస్ అధికారిని కావాలని సియంని అడిగి మరీ తీసుకువచ్చానన్నారు. పీయం స్వానిధి పథకంలో మొదటిసారి రూ.10వేల రుణంతో ప్రారంభించి సక్రమంగా రుణాలు చెల్లిస్తూ పోతే కోటిరూపాయల వరకు రుణం తీసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈరుణాలకు కేంద్రప్రభుత్వం 7శాతం వడ్డీరాయితీ ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. మన రాష్ట్రంలో ఈఏడాది పీయం స్వానిధి పథకానికి 5,48,957మంది నమోదు చేసుకున్నట్లు చెప్పారు. అవార్డులు సాధించేందుకు కృషిచేసిన మున్సిపల్ కమీషనర్‌లు బ్యాంకర్లను మంత్రి ఈసందర్భంగా అభినందించారు.



# 'కూటమి పాలన' విఫలం

**- విభేదాలు వీడి సమస్యలపై పోరాటం చేద్దాం**

**- కార్యకర్తల సంక్షేమమే నా ధ్యేయం : మాజీ సీఎం జగన్**

**పులివెందుల, అక్టోబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రతి వైకాపా కార్యకర్త సంక్షేమమే తన ధ్యేయమని, ఏ కార్యకర్తకు ఎటువంటి సమస్య వచ్చినా తాను ఉండి కాపాడుకుంటానని, సమస్యలపై పోరాటం చేద్దామని, కలిసికట్టుగా ముందుకు వెళ్దామని పులివెందుల వైకాపా నాయకులు, కార్యకర్తలతో వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం వేంపల్లె మండలంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం పులివెందులలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఆయన చేరుకున్నారు. ముఖ్య నేతలు, కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్న విషయం తెలిసిందే. దీనిపై జమ్మలమడుగు ముఖ్య నేతలతో సుదీర్ఘంగా చర్చించి కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే జమ్మలమడుగు నియోజకవర్గంలోని జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం మండలాలను రామసుబ్బారెడ్డికి, ముద్దనూరు, కొండాపురం, ఎర్రగుంట్ల మండలాలను సుధీర్‌రెడ్డికి అప్పగించినట్లు సమాచారం. అదే విధంగా జిల్లాలోని వైకాపా నాయకులతో పాటు ప్రతి కార్యకర్తను కలుపుకుని ముందుకు వెళ్దామని, అప్పుడే మనం రాబోయే రోజుల్లో మళ్లీ విజయం సాధించగలమని, ఐకమత్యంగా సమస్యలపై పోరాటం చేద్దామని తెలిపారు. జిల్లాలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు జగన్‌ను కలిసేందుకు పులివెందులకు భారీ ఎత్తున చేరుకున్నారు. రాత్రి సమయంలో కూడా జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి వచ్చిన వారిని ప్రతి ఒక్కరినీ కలిశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా, చిరునవ్వులతో పలకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో వారి వ్యక్తిగత సమస్యలతో పాటు ఆ ప్రాంత సమస్యలను జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతోందన్నారు. త్వరలో వైకాపా ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. గురువారం కూడా మాజీ సీఎం వైఎస్ జగన్ పులివెందులలో అందుబాటులో ఉండనున్నారు.

ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా వైకాపా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి,

మేయర్ సురేష్‌బాబు, నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ వెడల్పుకు బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయించాలి

**-104వ కిలోమీటర్ నుండి హెచ్‌ఎల్‌సీ ఆధునికీకరణకు రూ.500 కోట్లు ఇవ్వాలి**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ**



చిన్నముష్టూరు గ్రామ సమీపంలో హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ

**ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త** హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పునకు 2,000 కోట్ల రూపాయలు, హెచ్‌ఎల్‌సీ ఆధునికీకరణకు 500 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం నవంబర్‌లో పెట్టే బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, పి.రామచంద్రయ్య, అనంతపురం జిల్లా కార ్యదర్శి సి.జాఫర్ తదితరులతో కలిసి పందికోన రిజర్వాయర్ మొదలు ఉరవకొండ మండల చిన్నముష్టూరు గ్రామంవద్దగల హంద్రీనీవా కాలువ, పంప్‌హౌస్, జీబీసీ కాలువలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఉరవకొండ కె.రామకృష్ణ విలేఖరులతో మాట్లాడారు. రాయలసీమలోని పశ్చిమ తాలుకాలు తీవ్ర వర్షాభావాన్ని ఎదుర్కొంటున్నాయని వాటిని సస్యశామలం చేయాలంటే క్రిష్ణా జలాలను తీసుకురావడం ఒక్కటే మార్గమని సాగునీటి రంగ నిపుణులు శ్రీరామక్రిష్ణయ్య అధ్యయనం చేసిన హంద్రీనీవా కాలువను ప్రతిపాదించారన్నారు. దీంతో నాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హంద్రీనీవాను ప్రకటించారన్నారు. 1995లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు హంద్రీనీవా ప్రాజెక్టుకు ఉరవకొండలో శంకుస్థాపన చేశారన్నారు. హంద్రీనీవా ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు కర్నూల్, కడప, చిత్తూరు జిల్లాలో 6.04 లక్షల ఎకరాలకు సాగునీటిని కాలువ వెంబడి గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీటిని అందించడానికి ప్రాజెక్టును రూపకల్పన చేశారన్నారు. ప్రాజెక్టు ప్రారంభించి 30 సంవత్సరాలు అవుతుండగా ప్రాజెక్టు నేటికీ పూర్తీకాకపోగా భూములను సాగునీరు సైతం అందలేదన్నారు. ప్రభుత్వాల్లో చిత్తశుద్ధి లోపించిన కారణంగా ఈ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మల్యాల వద్ద పంప్‌హౌస్‌లో 12 పంపులు ఉంటే కేవలం 6 పంపులతో నీటిని ఎత్తిపోస్తున్నారని అన్ని పంపులు ఆన్ చేయలంటే అందుకు తగ్గట్టు కాలువ సామర్థ్యం లేదన్నారు. ఎన్నికల్లో పార్టీలు తాము అధికారంలోకి వస్తే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని వాగ్దానాలు చేయడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పరిపాటిగా మారిందన్నారు. హంద్రీనీవాను జగన్‌మోహన్‌రెడ్డి 6వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేస్తామని చెబితే చంద్రబాబునాయుడు 10వేల క్యూసెక్కుల సామర్థ్యంలో పూర్తి చేస్తామని ప్రకటించారన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టునూ పూర్తి చేయలేదని విమర్శించిన కె.రామకృష్ణ కడప జిల్లాలోని అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులు సమూలంగా కొట్టుకుపోయాయని విమర్శించారు. ప్రాజెక్టుల పూర్తికు నిధులు కేటాయించలేదని వాపోయారు. తుంగభద్ర జలాశయం నుండి 100 టీఎంసీల నీరు వృధా అయిందని, క్రిష్ణా నుంచి కూడా వందలాది టీఎంసీల నీరు నేటికీ వృధాగానే సముద్రంలోకి వెళుతోందన్నారు. రైతులు సాగునీళ్ల లేక ఇబ్బందులు పడతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగభద్ర జలాశయంలో నీరువున్నా నీటిని తెచ్చుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. హెచ్‌ఎల్‌సీను 4వేల క్యూసెక్కుల సామర్థ్యంతో రాష్ట్ర సరిహద్దు నుండి ఆధునీకరించి లైనింగ్ చేయాలన్నారు. జిల్లాకు చెందిన ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉన్నందున బడ్జెట్‌లో నిధుల విడుదలకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. బడ్జెట్‌లో కరువు, వెనుకబడిన ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ విషయమై త్వరలోనే ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడును కలుస్తామని కె.రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘాల నాయకులు కాటమయ్య, రామకృష్ణ, నాగార్జున, నరసింహులు, ప్రసాద్, నారాయణమ్మ, మలరాయుడు, మల్లికార్జున, సుల్తాన్, చెన్నరాయుడు, రాజేష్‌గౌడ్, శ్రీనివాసులు, గెన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు చందు, కుళ్లాయిస్వామి, హరూన్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమైన పరిశ్రమల మంత్రి

**రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానం 4.0పై వివరణ , పారిశ్రామికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు**




శ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులతో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి

**సత్యవేడు, అక్టోబరు 29 ప్రభాతవార్త:** నూతన పారిశ్రామిక విధానంతో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రగామి పెట్టుబడుల కేంద్రంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంలో భాగస్వాములు కావాలంటూ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ శ్రీసిటీలోని పరిశ్రమల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీసిటీలో పరిశ్రమల ప్రధాన కార్య నిర్వాహకులు(సీఈవోలు) ఇతర ఉన్నతాధికారులతో సమావేశమైన ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధానం 4.0 తీరు తెన్నుల గురించి వివరించారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా రాబోయే ఐదేళ్ళలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను, 10 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా కార్యాచరణను అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ విధానంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ), ఎలక్ట్రానిక్స్, ఆహార శుద్ధి, పర్యావరణ హరిత శక్తి, ప్రైవేటు పారిశ్రామిక పార్కులపై ప్రత్యేక దృష్టి పెట్టామని వివరించారు. వేగం, సామర్థ్యం, సుస్థిరత ద్వారా ఆర్థిక పరివర్తన సాధించే ప్రాథమిక సూత్రాలతో పారిశ్రామిక పాలసీ రూపకల్పన చేయబడిందన్న ఆయన సుస్థిర పారిశ్రామిక అభివృద్ధిని పెంపొందించుకుంటూ ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించే ఆంధ్రప్రదేశ్‌ని నిర్మించాలనే ప్రభుత్వ దృక్పథాన్ని వివరించారు. పాలసీ క్రమబద్ధీకరణలో వ్యాపారవేత్తల సూచనలు, ఆలోచనలు ఎంతో కీలకమైందన్న మంత్రి ఈ సమావేశంలో చురుకైన చర్చల ద్వారా ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. సమావేశానికి హాజరైన వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, నూతన పారిశ్రామిక విధానాన్ని హర్షిస్తూ, ముఖ్యంగా పనులు వేగవంతంగా సాగేలా చేసే(స్పీడ్ ఆఫ్ డూయింగ్‌బిజినెస్) విధానానికి ప్రశంసలు తెలియజేశారు. ఎంఎస్ఎంఈలు, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ఉద్దేశించి ప్రోత్సాహకాలను అభినందిస్తూ, పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను త్వరగా రీయంబర్స్‌మెంట్ చేయాలని అభ్యర్థించారు. అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలను పరిష్కరించడానికి, ఫిర్యాదుల పరిష్కారానికి విధానం సౌలభ్యంపై వారు ప్రస్తావించారు. శ్రామికశక్తి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వృత్తి శిక్షణ కార్యక్రమాల్లో పెట్టుబడిని పెంచాలని సూచించారు. శ్రీసిటీ పారిశ్రామిక వర్గానికి నూతన పారిశ్రామిక విధానం, దాని ముఖ్య అంశాలను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినందుకు మంత్రి, కార్యదర్శి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ చొరవ ప్రపంచ పెట్టుబడులకు రాష్ట్రాన్ని ప్రధాన గమ్యస్థానంగా మార్చడంలో ప్రభుత్వ చురుకైన విధానానికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీసిటీలోని వివిధ అభివృద్ధి కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. డైకిన్ ఇండియా పరిశ్రమను సందర్శించి, ఉత్పత్తి ఇతర అంశాలను ఆరా తీశారు. రాష్ట్ర ఆర్థిక దృక్పథాన్ని సాకారం చేయడంలో ముఖ్యమైన ముందడుగు వేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ ప్రపంచ పారిశ్రామిక గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రతినిధుల భాగస్వామ్య నిబద్ధతతో ఈ సమావేశం ముగిసింది.

# 3.9 లక్షల విలువ గల రెండు వాహనాలు స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** చోరికి గురైన ద్విచక్ర వాహనం ట్రాక్టర్‌ను అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు స్వాధీన పర్చుకున్నారు. దీనికి సంబంధించి శ్రీహరిబాబు తెలిపిన వివరాలు ప్రకారం.. మంగళవారం మద్యాహ్నం అన్నవరం హైవే రోడ్డులో గల శ్రీసత్యదేవా డిగ్రీ కాలేజీ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా కంటారం గ్రామానికి చెందిన కుసిరెడ్డి చంద్రశేఖర్ అనే శేఖర్ నుండి ఈ రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. కంటారం గ్రామం, కొయ్యూరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కంటారం గ్రామానికి చెందిన శేఖర్‌పై అన్నవరం పోలీస్ స్టేషన్ క్రైం నెంబరు 312/2024 యు/ఎస్303(2) బిఎన్ఎస్ కేసులో మధ్య వర్తుల సమక్షంలో అరెస్టు చేసి అతని వద్ద నుండి అన్నవరం పోలీస్ స్టేషన్ క్రైం నెంబరు 316/2024 యు/ఎస్ 303(2) బిఎన్ఎస్ కేసులో చోరీ కాబడిన మోటార్ సైకిల్ ఏపీ 05 డిఎక్స్ 7784ను మరియు ట్రాక్టర్‌ను వశపర్చుకుని అతనిని యూ/ ఎస్ 35(3) బీఎన్ఎస్ నోటీస్ ద్వారా విడుదల చేయడమైందని తెలిపారు. ఆయనతో పాటు స్టేషన్ సిబ్బంది కూడా తనిఖీల్లో పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం



# నవంబర్ 9నుండి యూరప్‌లో శ్రీనివాసకల్యాణం

**తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు.... కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యం తిరుమల ఆలయంలో జరిపించే కల్యాణోత్సవ సేవను యూరఫ్‌లో నిర్వహిం చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. టిటిడి ఆధ్వర్యంలో నవంబర్ ,డిసెంబర్ నెలల్లో యూకె, ఐర్లాండ్, యూరఫ్‌లోని 8దేశాల్లోని 13 నగరాల్లో శ్రీనివాస కల్యాణాలను ఘనంగా నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సూర్యప్రకాష్‌వెలగ, కృష్ణజవాజీ జర్మనీ, షాంక్‌పర్ట్ నుండి టిటిడి ఇఒ శ్యామలరావును మంగళవారం కలిశారు. శ్రీనివాస కల్యాణాల్లో పాల్గోనాలని కోరారు. 13నగరాల్లో నవంబర్ 9వతేదఈ నుండి డిసెంబర్ 21వరకు టిటిడి సహకారంతో జరిపించే శ్రీనివాసకల్యాణాల సన్నాహాలు వివరించారు. నవంబర 9న టెక్సాస్, ఐర్లాండ్‌లో, నవంబర్ 10న డబ్లిన్, ఐర్లాండ్, 16న యూకె బేసింగ్‌స్టోక్, 17న నెదర్లాండ్స్‌లోని ఐండ్‌వోహెన్, నవంబర్ 23న జర్మనీ హాంబర్గ్‌లో ,నవంబర్ 24న ప్రాన్స్ పారిస్‌లో, నవంబర్ 30న పోలాండ్ వార్సాలో, డిసెంబర్ 1వతేదీ స్వీడన్ స్టాక్‌హోమ్, డిసెంబర్ 7న యేకెలోని మిల్టన్‌కీన్స్‌లో, 8న యూకె గ్లాసెస్టర్‌లో, డిసెంబర్ 14న జర్మనీ ప్రాంకపర్డ్‌లో, 15న జర్మనీ బెర్లిన్‌లో, డిసెంబర్ 21న స్విట్జర్లాండ్ జ్యూరిచ్‌నగరంలో స్వామివారి కల్యాణోత్సవాలు జరిపిస్తారు.

# అందరికీ శుభాలు కలగాలి

**- తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు**



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలతో బాటు మధ్యప్రదేశ్ ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి డి.వెంకట రమణ, రాష్ట్రబాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది ప్రజారంజక పాలన

**- హామీలన్నీ నెరవేర్చేలా శక్తిని ప్రసాదించాలని వేడుకున్నా**

**- తెలంగాణ మంత్రి కొండాసురేఖ**



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాత వార్త ప్రతినిధి:** తెలంగాణరాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నారని, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేసి అందరూ సంతోషంగా ఉన్నారని తెలంగాణా మంత్రి కొండాసురేఖ తెలిపారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే శక్తిని ముఖ్యమంత్రికి ప్రసాదించాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అన్ని విధాలా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించానన్నారు. తన కుటుంబంతో కలసి మంగళవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నానన్నారు. టిటిడి ఆలయ అధికారులు చక్కగా ఏర్పాట్లుచేశారని, దర్శనం చేయించారన్నారు. తెలుగురాష్ట్రాలు అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆమె విఐపి బ్రేక్‌లో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


# శ్రీవారి ఆశీస్సులకోసం తిరుమల చేరిన తెలంగాణ సిఎం సతీమణి గీత



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీమణి గీత కుటుంబంతో కలసి మంగళవారం సాయంత్రం తిరుమలకు వచ్చారు. ఆమెకు టిటిడి వసతికల్పన విభాగం ఓఎస్‌డి సత్రానాయక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వచ్చానని, బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకోనున్నట్లు తెలిపారు.

# అవినీతిరహిత సమాజమే లక్ష్యం!

**- రైల్వేలో విజిలెన్స్ అవగాహన ఐక్యతా ర్యాలీ**




రైల్వేలో ఐక్యత ర్యాలీని ప్రారంభిస్తున్న డిఆర్‌ఎం విజయకుమార్

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 29,ప్రభాత వార్త** అవినీతిరహిత సమాజమే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని కాంక్షిస్తూ దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో రైల్వే శాఖ ఆద్వర్యంలో ఐక్యత ర్యాలీ నిర్వహించారు. విజిలెన్స్ వారోత్సవాలు,ఉక్కుమనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రైల్వే శాఖ ఏర్పాటు చేసిన ఐక్యతా ర్యాలీలో అవినీతి వ్యతిరేక నినాదాలతో రైల్వే జంక్షన్‌లోని ప్రధాన కూడళ్ల మీదుగా సాగిన ర్యాలీని మంగళవారం స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలో డిఆర్‌ఎం విజయకుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్‌ఎం సుధాకర్,రైల్వే సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్‌చౌహాన్,మనోజ్,శ్రావణ్ కుమార్,వీరయ్య, సుదర్శన్‌రెడ్డి, యల్లయ్య,మురళీకృష్ణ, మణికుమార్,రామక్రిష్ణ, మంగాచార్యులు,ముఖేష్‌కుమార్ నగార్,క్యాప్రిల్ అరోరా,మధుసూధనరావు,రైల్వే పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, స్కౌట్స్,గైడ్స్ బృందాలు,రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేతల చొరవతో రోడ్డు సమస్యకు మోక్షం



పెద్దాపురం, అక్టోబర్ 29: (ప్రభాతవార్త): పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నం కొత్తూరు గ్రామాలను పెద్దాపురానికి అను సంధానం చేస్తున్న జి ఎన్ టి రోడ్డు తీవ్ర గుంతలతో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిన తరుణంలో ఆర్బీ పట్నం గ్రామానికి చెందిన తెలుగు దేశం యువ నాయకులు చరవతో రోడ్డు సమస్యకు మోక్షం లభించింది. మంగళవారం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రోడ్డో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు పెద్దాపురం నుండి ఆర్బి పట్నం వెళ్లే దారిలో ఉన్న గుంతలను పూడ్చిన ఆర్బి పట్నం టిడిపి నాయకులు. కొత్త రోడ్డు సాంక్షన్ అయినప్పటికీ, వర్షాల వలన రోడ్ వేయటం ఆలస్యం అవుతుండటంతో గుంతల వలన అనేక మంది నిత్యం రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. దాంతో స్వచ్ఛందంగా గుంతలను పూడ్చడం జరిగింది. కార్యక్రమంలో ఆర్.బి పట్నం టిడిపి నాయకులు మన్యం ప్రసన్నకుమార్, కల్లూరి శ్రీను, పెనుమర్తి దొరబాబు, సానిపిని సురేష్, ఆర్బి కొత్తూరు టిడిపి నాయకులు వల్లూరి సోమనాథ్, ఆర్.బి.పట్నం టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మభూషణ్ చిరంజీవికి మల్లాడి అభినందనలు



కాకినాడ రూరల్, అక్టోబరు 29(ప్రభాత వార్త): పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవిని జనసేన నాయకులు, మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ 2024 సంవత్సరానికి సంబంధించి అక్కినేని నాగేశ్వరరావు జాతీయ అవార్డుకు మెగాస్టార్ చిరంజీవి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ అవార్డు కార్యక్రమానికి బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, కాకినాడ సిటీకి చెందిన మల్లాడి రాజేంద్రప్రసాద్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. అవార్డు ప్రదానో త్సవ అనంతరం చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేసి మల్లాడి తమ ట్రస్టు ద్వారా కాకినాడ జిల్లా లోని కూటమి నాయకులకు కార్యకర్తలకు విద్య, వైద్యపరంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించగా, ప్రజలకు మరింత సేవ చేయాలని చిరంజీవి సూచించారు.

## సి.సి.రోడ్డు పనులకు శంకుస్థాపన




మామిడికుదురు, అక్టోబర్29 ప్రభాతవార్త : మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామపంచాయితీ పరిధిలోని బాడిలంక గ్రామంలో 15 ఫైనాన్స్ నిధులు రూ.5లక్షలతో శ్రీ పాలమ్మ అమ్మవారి ఆలయం నుండి వేయు సి.సి.రోడ్డు పనులను స్థానిక సర్పంచ్, పి.గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విల్ల సుబ్బారావు, వార్డు సభ్యులు, వాన రాసి సూరిబాబు, విప్పర్తి రాజకుమార్,అప్పన వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణ రాజు,జనసేన, టిడిపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## పార్టీ అభివృద్ధిలో కార్యకర్తలదే కీలకపాత్ర



అంబాజీపేట,అక్టోబర్ 29, ప్రభాతవార్త: పార్టీ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర కార్యకర్తలదేనని, తెలుగుదేశం పార్టీ కుటుంబంలో కార్యకర్తలకు ప్రత్యేక స్థానం ఉంటుందని పి. గన్నవరం నియోజకవర్గ టిడిపి కన్వీనర్ నామన రాంబాబు అన్నారు. మన మాచవరం గ్రామంలో నిర్వహిస్తున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నామన రాంబాబు మంగళవారం పాల్గొన్నారు. క్లస్టర్ ఇంచార్జి గణపతి వీర రాఘవులు ఆధ్వర్యంలో మాచవరం గ్రామ శాఖ టీడీపీ అధ్యక్షులు దొమ్మేటి శ్యామ్,గ్రామ కమిటీ సహకారంతో నిర్వహి స్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నామన రాంబాబు మాట్లాడుతూ మన నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు రాష్ట్రస్థాయిలో నెంబర్ వన్ స్థానంలో ఉండేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో దొక్కా నాధ్‌బాబు, బొంతు పెదబాబు, చిన్నం బాల విజయరావు, అరిగెల బలరామమూర్తి, నాగాబత్తుల వెంకట సుబ్బా రావు, పెదపూడి శ్రీనివాస్, రవణం రాము,సుంకర గణపతిరావు, మొర్తా సత్తిబాబు, కొప్పినీడి ఈశ్వరరావు, నేదునూరి రాజకుమార్, నేదునూరి నాగరాజు, దొమ్మేటి తాతారావు, మట్టపర్తి సత్యనారాయణ, అరుమిల్లి లాల్ బాబు, పెన్మెట్టి హరిబాబు, మేడిది సాయిబాబు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రావులమ్మ అమ్మవారి జాతర మహోత్సవం





అంబాజీపేట,అక్టోబర్ 29, ప్రభాతవార్త.. మండలంలోని కె.పెదపూడి గ్రామ దేవత శ్రీ రాజరాజేశ్వరి రావులమ్మ అమ్మవారి పంట జాతర మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి రెండేళ్లకు ఒక్కసారి నిర్వహించే ఈ పంటజా తరలో రైతులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి పూజ ఘటాలను పురవీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకొన్నాయి. అమ్మవారికి ముడుపులు, మొక్కుబడులు, చలిమిడి పానకాలు చెల్లించారు. పంట దిగుబడులు పెరగాలని, మహిళల సౌభాగ్య వంతంగా జీవించాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద పరగంగ నైవేద్యం స్వీకరించారు. రాత్రి సమయంలో అమ్మవారి ఆల యం వద్ద మిరుమిట్లు గొలిపే బాణా సంచాను భారీ ఎత్తున కాల్చారు.

# వాడి వేడిగా పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



పెద్దాపురం, అక్టోబర్ 29: (ప్రభాతవార్త): పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సర్వ సభ్య సాధారణ సమావేశం మంగళ వారం మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పద్మావతి 30 అంశాలతో కూడిన సమావేశం అజెండాను సభలో ప్రవేశపెట్టారు. అజెండాలోని మొదటి అంశమైన మున్సిపల్ షాపుల వేలంపాటకు సంబంధించి సుమారు గంటపాటు కౌన్సిల్ సభ్యులు అధికారుల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ కలుగజేసుకొని కౌన్సిలర్ల సందేహాలను నివృత్తి చేశారు సమావేశంలో భాగంగా పలువురు కౌన్సిలర్లు లేవనెత్తిన ప్రశ్నలకు అధికార యంత్రాంగం సమాధానమిచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు కౌన్సిలర్లు దుర్గారావు విద్యపు రాజశేఖర్ ఎర్ర శ్రీను ఆకుల కృష్ణ బాపూజీ ఆరెళ్ల రాఘవ విడ దాసరి రాజా 26వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముప్పన శ్యామలాంబ పెంటకోట సత్యనారాయణ చలికి సత్యభాస్కర్ తదితరులు సంధించిన వివిధ ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు అధికారులు ఇబ్బందులు పడ్డారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వారు కౌన్సిల్లో ఏకరు పెట్టారు. ఒకటవ వార్డు పరిధిలో అనధికారిక డంపింగ్ యార్డ్ వల్ల వార్డు సభ్యులు అటుగా ప్రయాణించే వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణం అక్కడ చెత్త డంపింగ్ తొలగించాలని ఒకటో వార్డు కౌన్సిలర్ రాఘవ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు అన్ని వార్డులలో రోడ్లకు ఇరువైపులా తుప్పలు అధికంగా పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణం వాటిని ఒకరోజు జంగిల్ క్లియరెన్స్ కు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 23వ వార్డులో గల మున్సిపల్ పార్కు నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని దానిని ప్రజా వినియోగానికి తీసుకురావాలని సభ్యులు డిమాండ్ చేశారు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ గతంలో షాపులు పొందిన వారు బకాయిలు చెల్లించకపోగా తిరిగి మరో మూడేళ్ల పాటు వారికే షాపులు కేటాయించేలా నిర్ణయించడం పట్ల కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఖాళీగా ఉన్న షాపులను తక్షణం బహిరంగ వేలం ద్వారా లబ్దిదారులకు కేటాయించడం ద్వారా మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించాలని సూచించారు వాటర్ వర్క్స్ సానిటేషన్ ఎలక్ట్రిసిటీ ల్యాండ్ సర్వేయింగ్ తదితర అంశాలపై కౌన్సిల్ సభ్యులు అభ్యంతరాలను వ్యక్తపరిచారు ఆయా సమస్యలకు చైర్మన్ మందు తయారు వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ కమిషనర్ పద్మావతి తగు విధంగా సమాధానాలు ఇచ్చి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని పరిష్కారానికి తగిన విధి విధానాలు రూపొందిస్తామని సూచించారు రెవిన్యూ స్థలాలు కబ్జాలకు గురి కావడం పట్ల పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు తొమ్మిదవ వార్డ్ లో రూ 14 లక్షలతో నిర్మించిన డ్రైనేజ్ నిరుపయోగంగా మారడం పట్ల, డ్రైనేజీ నుండి మురికి నీరు రోడ్లపై పారుతూ ప్రజలకు అసౌకర్యంగా మారుతున్న పట్ల 9 ,10 వార్డ్ సభ్యులు సత్తిబాబు సత్య భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు తక్షణం ఇంజనీరింగ్ అధికారులు స్పందించి డ్రైనేజీ పూర్తి స్థాయిలో నీరు పోలే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అజెండాలోని పలు అంశాలపై కౌన్సిల్ సభ్యులు తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు సమావేశం ఆది అంతం వాడి వేడిగా సాగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ అజెండాలో ప్రతిపాదించిన కొన్ని అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ కనకాల మహాలక్ష్మి కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు

జేసీ రాహుల్ మీనా



కాకినాడ, అక్టోబర్ 29 (ప్రభాతవార్త): రాష్ట్రంలో అర్హులైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఏడాదికి మూడు సిలిండర్లు అందించే కార్యక్రమం దీపావళి పండుగ నుంచి ప్రారంభం అవుతుందని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా చెప్పారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ఈ మూడు సిలిండర్లను బుక్ చేసుకున్న వారికి ఆ ఏడాదిలో ఇస్తామని వెల్లడించారు. మంగళ వారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న వివేకానంద హాలులో జేసీ రాహుల్ మీనా విలేకరుల సమావేశం నిర్వహించి ఉచిత గ్యాస్ సిలిండర్ల విషయం లను వెల్లడించారు. ముందుగా గ్యాస్ బుక్ చేసుకునేటప్పుడు ఏజెన్సీకి ఆ నగదును చెల్లించాలని ఆ తర్వాత వారి నెంబర్కు ఒక మెసేజ్ వస్తుందని పట్టణ ప్రాంతాల్లో ఒకరోజులోను, గ్రామీణ ప్రాంతాల్లో రెండు రోజుల్లోగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తారన్నారు. మంగళవారం నుండి 31 వరకు సిలిండర్ పొం దే లబ్దిదారులు ఆ గ్యాస్ ఏజెన్సీల వద్ద బుక్ చేసుకోవాల న్నారు. వచ్చే ఏడాది నాలుగు నెలలకు ఒకసారి చొప్పున మూడు సిలిండర్లను ఇవ్వనున్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 88869 03611 ఫోన్ చేసి తెలుసుకో వాలని కోరారు. ఈ పథకాన్ని వినియోగించుకునేవారు వారి సిలిండర్లు బ్లాక్ మార్కెట్లో అమ్మిన అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు చేపడతా మని మీనా తెలిపారు. ఈ సమావేశంలో జేసీ మీనాతో పాటు డీఎస్ఓ ప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



తుని శంకవరం అక్టోబర్ 29 ప్రభాతవార్త: శ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రి నందు ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి జయంతి, జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా, శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ అండ్ రీసెర్చ్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వి.కె. నరసింహారావు, రామసీత దంపతులు, వేద పండితుల శాస్త్రోక్త మంత్రోచ్ఛారణల నడుమ ధన్వంతరి హోమం ఘనంగా నిర్వహించారు. సర్వజనుల ఆరోగ్యం సుభిక్షంగా ఉండాలని గత కొన్ని సంవత్సరాలుగా ధన్వంతరి జయంతి రోజున ఈ హోమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయుర్వేద వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన, సలాక్యతంత్రం (కంటి, ముక్కు, చెవి, మెడ, తల సంబంధిత చికిత్స) లో ప్రావీణ్యం గల ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు మరియు కేరళ రాష్ట్రం త్రిసూర్ లో సునేత్రి ఆయుర్వేదాశ్రమం %ర% పరిశోధన కేంద్రం డైరెక్టర్ డా।। వైద్య ఎమ్.ప్రసాద్, జటాస్ ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సిస్టమ్స్ మేనేజింగ్ పార్టనర్, కాకినాడ డా।। జటావల్లభుల ఎల్.యన్.శాస్త్రి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడారు . ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వి.కె. నరసింహారావు మాట్లాడుతూ, ఈ ధన్వంతరి జయంతి రోజున ఆయుర్వేదంలో విశిష్ట సేవలందించిన వారిని సన్మానించడం ఎంతో ఆనందదాయకమని, కేరళ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన ఆయుర్వేద వైద్యాన్ని ఇక్కడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ ఆయుర్వేద చికిత్సాలయం స్థాపించి వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, సమీరా దంపతులు, శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ %ర% రీసెర్చ్ ట్రస్ట్ అడ్వైజర్ డా. అలపాటి రాజేంద్రప్రసాద్, ఆయుర్వేద చికిత్సాలయం ప్రధాన వైద్యులు డా. రమేష్ బాబు, ఆయుర్వేద చికిత్సాలయం సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, ఆయుర్వేదం పై మక్కువ కలిగిన తుని మరియు పాయకరావుపేటకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమానికి పాటుపడేది తెలుగుదేశం ప్రభుత్వమే

రాష్ట్ర టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ



శంఖవరం అక్టోబర్ 29 (ప్రభాతవార్త): ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని రాష్ట్ర టి ఎన్ టి యు సీ. ఉపాధ్యక్షులు వెన్న శివ పేర్కొన్నారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు శివ ఆధ్వర్యంలో మంగళవారం కత్తిపూడి లో గల పార్టీ కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెన్నా శివ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఆవిర్భవించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుపేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కత్తిపూడి లో సభ్యత్వ నమోదు పరిమితికి మించి చేయాలని సూచించారు. తెదేపాకి నాడు, నేడు ఎల్లప్పుడూ కార్యకర్తలే బలమని, కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునేందుకు పార్టీ సభ్యత్వ నమోదు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, రూ. 100 చెల్లిస్తే పార్టీ సభ్యత్వంతో పాటు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా అమలు కాను న్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాబు కృష్ణ ,కాలింగ్ జనార్దన్ ,దేశ లంక వెంకటరమణ, కొయ్య రమణ, సాధనాల లక్ష్మీ బాబు రౌతు శివ, నాయుడు బుజ్జి, పీర్ల అప్పారావు, నాయుడు ఈశ్వరరావు, ఉగ్గిరాల నాగేశ్వరరావు కంది బోయిన శ్రీను, కొయ్య వీర సత్యనారాయణ, దూది సూరిబాబు అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



కాకినాడ రూరల్, అక్టోబర్ 29(ప్రభాతవార్త): రాష్ట్రంలో అధికార తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు విశేష స్పందన వస్తుందని నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు పేర్కొన్నారు, కార్యకర్తలే కుటుంబంగా తెలుగుదేశం పార్టీ పరిపాలన సాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి అన్నారు. కాకినాడ రూరల్ మండలం వీడిగ, కొవ్వాడ గ్రామాల్లో కో ఆర్డినేటర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి టీడిపి శ్రేణులతో కలిసి మంగళవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల పరువునే కాకుండా సొంత తల్లి , చెల్లిని కోర్టుకు ఇడ్చిన ఘనత జగన్‌రెడ్డికి దక్కిందని విమర్శించారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని, అందులో భాగంగానే సభ్యత్వ నమోదు చేపట్టి కార్యకర్తలకు అండగా నిలుస్తూ కేవలం వంద రూపాయల తో ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా అందిస్తున్నారని, కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చులకు పది వేలు ఇస్తారని, సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్య సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పితాని అప్పన్న, నరసింగరావు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కులు పంపిణీ



కిర్లంపూడి/గండేపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త): జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు పుట్టిన రోజు పురస్కరించుకుని కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఆధ్వర్యంలో మొక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాయల మణికంఠ, సుంకర రాజు, కాయల శ్రీను, రేపూరి శ్రీను,దత్తయ్య, సత్యంశెట్టి ప్రసాద్, కాయల సురేష్, కోటుమల్లా అదియ్య పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతికై క్రిస్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ సైకిల్ యాత్ర



పెద్దాపురం, అక్టోబర్ 29: (ప్రభాతవార్త): ప్రపంచ శాంతికి భగవంతున్ని ప్రార్థించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని క్రీస్తు శాంతి గాస్పెల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు పాస్టర్ రెవరెండ్ నంగిన సత్యానందం పేర్కొన్నారు. ప్రపంచ శాంతిని ఉద్దేశిస్తూ సీజీఎం చేపట్టిన సైకిల్ యాత్రను మంగళవారం తిరుపతి గ్రామంలో ఆయన ప్రారంభించారు. ప్రపంచ శాంతి కొరుతూ ఒక్క స్వచ్ఛంద సంస్థలే కాక ప్రతీ ఒక్కరూ దేవున్ని ప్రార్థించాల్సిన బాధ్యత వారిపై ఉందని క్రీస్తుశాంతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు నంగిన సత్యానందం, ప్రముఖ వైద్యులు చిర్రావూరి గంగారావు (దత్తుడు డాక్టర్), శాంతివర్ధన మినిస్ట్రీస్ అధినేత రాయవరపు వీరబాబు అన్నారు. క్రిస్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ (సిజిఎం) వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్ ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం తిరుపతి గ్రామం నుంచి మల్లావ, తూర్పుపాకల, జె.తిమ్మాపురం, జగ్గంపేట మండలం కాట్రావులపల్లి, గండేపల్లి మండలం రామేశ్వరంపేట, ఆనూరు,సింగంపల్లి, బిక్కవోలు మీదుగా పెద్దబ్రహ్మదేవం, మేడపాడు, వెట్లపాలెం, సామర్లకోట, జి. రాగంపేట, వడ్లమూరు, "గోరింట, దివిలి నుంచి తిరుపతి వరకు ఆయా గ్రామాల్లో ప్రపంచ శాంతి కోరుతూ నిర్వహించే సైకిల్ సువార్త యాత్రను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు సత్యానందం, డాక్టర్ దత్తుడు, వీరబాబు, శామ్యూల్ సుదీప్, వంకా జాన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నెలకొన్న అశాంతి పరిస్థితులు నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ క్రీస్తు ఆచరణలో నడవడం వల్ల ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రపంచ మానవాళి సమాజంలో శాంతి సమాధానం ఉండేందుకు ప్రార్థించాల్సిన అవసరం ఉందన్నారు. సిజిఎం వ్యవస్థాపకులు శామ్యూల్ సుదీప్ మాట్లాడుతూ ప్రపంచ శాంతికై ప్రతీ ఏటా నిర్వహించే సైకిల్ యాత్రలో భాగంగా పదవ యాత్రగా ఈ ఏడాది సైకిల్ యాత్రను ఆరంభించడం జరుగుతుందన్నారు. గతంలో తిరుపతి నుండి మారేడుమిల్లి, వైజాగ్, తుని, అమలాపురం, నర్సీపట్నం,తాడేపల్లిగూడెం, అన్నవరం, రాజానగరం, ప్రాంతాల వరకు సైకిల్ యాత్రలు నిర్వహించి కరపత్రాలు పంచుతూ సువార్తను ప్రకటించడం జరుగుతుందన్నారు. దైవజనులు వంకా జాన్, అభిషేక్, ఫ్లెమ్మింగ్లు మాట్లాడుతూ క్రీస్తు సువార్తలో భాగంగా ప్రపంచ శాంతిని కోరుతూ చేపట్టే సైకిల్ యాత్రకు సుమారు 58 మంది రావడం అభినందనీయమన్నారు. అనంతరం రెవరెండ్ సత్యానందం రిబ్బన్ కట్ చేయగా డాక్టర్ దత్తుడు, వీరబాబులు జెండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలవరపు పైడిరాజు, బొండల త్రిమూర్తులు, అమడాల వీరబాబు, ఇటుకబట్టి సత్యనారాయణ, వల్లభశెట్టి అబ్రహాం, ఇస్సాకు, సీజీఎం సభ్యులు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# పేలుడు బాధితులను రాష్ట్ర పరామర్శించిన మంత్రి వాసంశెట్టి



ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలో సోమవారం జరిగిన దీపావళి సామాగ్రి పేలుడు ఘటనలో ఓ వ్యక్తి మృతి చెంది, మరో ఇద్దరు గాయపడటం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంగళ వారం ఉదయం పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. వైద్యులు మెరుగైన సహాయం అందిస్తున్నారని , త్వరగా కోలుకుం టారని మంత్రి సుభాష్ ధైర్యం చెప్పారు. అనంతరం బాధితులకు అందుతున్న వైద్య సేవలు పై ఆసుపత్రి వైద్యులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన కొల్లు వెంకట కృష్ణ భార్య జయశ్రీ ను, మరో బోటు ప్రమాదంలో విద్యుత్ షాక్ తో గాయప డిన మల్లాడి శ్రీను ను మంత్రి సుభాష్ పరామ ర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే మంత్రి తక్షణం స్పందించి బాధిత కుటుంబ సభ్యులతో గత రాత్రి టెలిఫోన్ ద్వారామాట్లాడి ధైర్యం చెప్పా రు. ఆపదలో, కష్టకాలంలో ఉన్న తమకు, ఓదార్పు, ధైర్యం చెప్పిన మంత్రి సుభాష్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడు తూ దీపావళి పండుగ నేపథ్యంలో ప్రజలు మందుగుండు సామాగ్రితో అప్రమత్తంగా ఉండాలని వుండాలని కోరారు. సంతోషంగా జరుపుకోవాల్సిన దీపావళి పండుగ ఒక కుటుంబంలో విషాదం నెలకొల్పడం చాలా బాధాకరం అన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని, దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.మంత్రి సుభాష్ వెంట ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఇన్చార్జ్ సూపర్ రింటెండెంట్ శ్రీనివాసన్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ అనిత, జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య, డాక్టర్ శివకుమార్, హెల్త్ ఇన్స్పెక్టర్ సువర్ణ రాజు తదితరులు ఉన్నారు.

# ప్రమాదం నుండి బయటపడ్డ మంత్రి, ఎమ్మెల్యే






రౌతులపూడి, అక్టోబర్ 29( ప్రభాతవార్త):

రౌతులపూడి మండలంలో పర్యటించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ప్రమాదం నుండి బయటపడ్డారు. వారి కోవలోనే పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి ఉన్నారు. మంగళవారం మండలంలోని ఎస్. ఎస్.పట్నంలో శెట్టిబలిజ జాతిపిత, బర్మా కేసరి, బర్మామేయర్ అవార్డు గ్రహీత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశ స్టేజ్ పైనుండి ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతుండగా ముందు భాగం ఒక్కసారిగా కుప్ప కూలింది. అప్పటికి నిర్వహకులు స్టేజిపై ఎక్కువ మంది నిలబడవద్దు. క్రిందకు దిగాలి. స్టేజ్ బలహీనంగా ఉంది. పడిపోతాదని పదే పదే వెల్లడించారు. అంతలోనే క్రిందకు ఒరిగింది. వారి రక్షకులు పట్టుకోవడంతో ప్రమాదం నుండి బయటపడ్డారు. అనంతరం విగ్రహ ఏర్పాటు వద్ద నుండి సభికులను ఉద్దేశించి వారు మాట్లాడారు. వంద సంవత్సరాల క్రితం జాతి కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డిఅని మంత్రి అన్నారు. ఆ రోజుల్లో అమలాపురంలో 50,000 మందితో సమావేశం ఏర్పాటు చేసి తన సత్తా సాటారన్నారు. సంఘ ఐక్యతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. సంఘమంతా అందరూ కలిసి ఉండాలని మంత్రి పేర్కొన్నారు. గ్రామంలో అందరిని కలుపుకుని ముందుకు వెళ్లాలన్నారు. నా పై మీరు చూపిన ఆదరాభిమానాలకు రుణపడి ఉంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ వ రుపులతమ్మయ్య బాబు, పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, నరాల గోవింద్, చిన్ని సూరిబాబు, మేడిశెట్టి రాజు, విగ్రహ దాత చెల్లుబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిని కాపాడాలి




ప్రత్తిపాడు అక్టోబర్ 29 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ తమ మాతృ దేశం యొక్క సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ తోట జగన్నాథం, జోన్ ప్రచార ప్రముఖ నండూరి కృష్ణ పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు మండలం మండలం ఒమ్మంగి అచల ఆశ్రమం లో జరిగిన కాకినాడ జిల్లా సమావేశానికి హాజరై మాట్లాడారు. దేశం బయట విదేశీ శక్తులు నుండి మన దేశాన్ని రక్షించడం కోసం సరిహద్దుల్లో సైన్యం ఉందని, అదే దేశం లోపల దేశాన్ని ధర్మాన్ని రక్షించ డం కోసం ఎవరున్నారని ప్రశ్నించారు. మన దేశాన్ని మన కుటుంబంగా భావించి విదేశీ సంస్కృతి నుండి మన దేశ సంస్కృతిని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, జిల్లా కన్వీనర్ జనార్ధన్, సహ కన్వీనర్ కంబాల నారాయణరావు, పరియోజన ప్రముఖ కొప్పన కోటేశ్వరరావు, సహ ప్రముఖ చత్రపతి శివాజీ సంస్కృతి ప్రముఖ సత్యనారాయణ మండల కన్వీనర్ తోలేటి రామకృష్ణ తోలేటి వీరవిష్ణు, ఖండ ధర్మ ప్రచారక్ బి.పేర్రాజు, మహిళా కన్వీనర్లు వి.సూర్యవతి,తేజోమూర్తుల ఉషా రాణి, ఖండ ధర్మ ప్రచారకులు కన్వీనర్లు, సహ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగబాబు పుట్టిన రోజు వేడుక



జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త):

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెగా బ్రదర్ నాగబాబు పుట్టిన రోజు పురస్కరించుకుని జగ్గంపేట నియోజకవర్గం లో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది.అనంతరం కృష్ణవేణి థియేటర్ వద్ద అభిమానుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మెగా బ్రదర్ నాగబాబు పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని అన్నదానం, పర్యావరణ పరిరక్షణ చేసే విధంగా అన్ని మండలాల్లో గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిసే రామకృష్ణ, రాజనాల శ్రీను, సురపరెడ్డి నరేష్, రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించాలి



మండపేట అక్టోబర్ 29, ప్రభాతవార్త

దీపావళి ఆనందం నింపలే కానీ విషాదం కాకూడదని మండపేట రూరల్ సీఐ పీతల దొర రాజు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్ లోని అర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ లో మండపేట కు సంబందించిన దీపావళి బాణసంచా తాత్కాలిక దుకాణాలు ఏర్పాట్లు మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విక్రేతల తో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఖచ్చితంగా నిభందనలు పాటించాలన్నారు. ఇక్కడ సుమారు 40 వరకు షాపులు ఏర్పాటు చేస్తే వేల సంఖ్య లో కొనుగోలు దారులు వస్తారని వారి భద్రత ముఖ్యం అని పేర్కొన్నారు. అలాగే విక్రేతలు భద్రత కూడా ఉండాలన్నారు. లైసెన్స్ పూర్తిగా వచ్చిన తర్వాత మాత్రమే సరుకులు దగ్గర ఉంచుకోవాలని కోరారు.లైసెన్స్ లేకుండా బాణాసంచా ఉంటే సిజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బాణాసంచా వలన కలిగే ప్రమాదాలు, నష్టాలు గురించి తెలియజేశారు. వాటి నివారణ చర్యలు వివరించారు. బాణాసంచా షాపుదారులు గుర్తించిన ప్రదేశాలలో షాప్ షాప్ కు మధ్య 20 అడుగులు దూరం గా ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. అన్ని అనుమతులు లైసెన్స్ లు పొందకుండా బాణాసంచా ను తీసుకుని రావద్దని హెచ్చరించారు. నిబంధనలు ధిక్కరించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండపేట అగ్ని మాపక అధికారి, టౌన్ ఎస్ ఐ లు నిరంతరం ఇక్కడే వుండి ఏర్పాట్లు చూస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట మండపేట టౌన్ ఎస్ ఐ హరికోటి శాస్త్రి , మండపేట ఫైర్ స్టేషన్ అధికారి హనుమంతరావు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ తనిఖీ

## కలెక్టరేట్లో రాజకీయ పార్టీలతో సమావేశం

### కలెక్టర్ పి ప్రశాంతి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం ఈవీఎం గొడవ తనిఖీ చేయడం జరిగిందని కలెక్టర్ పి ప్రశాంతి తెలియజేశారు. స్థానిక ఎఫ్ సీఐ గోడౌన్ లో భద్రపరిచిన ఈవీఎం కేంద్రాన్ని ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి ఈవీఎం భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వివరాలను, సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీస్ భద్రత సెక్యూరిటీ షిఫ్ట్ వారి వివరాలను అడిగి తెలుసుకుని అనంతరం రిజిస్టర్ లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట రాజకీయనాయక ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా, పోలిక పోలింగ్ కేంద్రాలు హేతుబద్దీకరణ తదితర అంశాలపై కలెక్టర్ పి ప్రశాంతి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన పలు అంశాలను పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజం కోసం ఏకతాటిపై ప్రయాణం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 29 (ప్రభాతవార్త):

అవినీతి రహిత సమాజం కోసం ప్రభుత్వం, పౌరులు, ప్రైవేట్ రంగం వంటి అన్ని విభాగాలూ ఏకతాటిపైకి రావాలని ఓఎన్జిసి సీజీఎం సోమశేఖర్ పిలుపునిచ్చారు. మంగళ వారం గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, భారత భవిష్యత్ నిర్మాణం లో యువత కీలక పాత్ర వహించనుం దని, అవినీతి వ్యతిరేక పోరాటం లో వారు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు నైతిక నిష్టతో నడుచుకోవాలని ప్రేరేపించారు, ఎందుకంటే పౌర సమాజానికి మార్గదర్శకత్వం ఇవ్వడంలో వ్యక్తిగత ప్రవర్తన ఎంతో కీలకమని ఆయన చెప్పారు.ప్రత్యేక అతిథిగా హాజరైన ఓఎన్జిసి సీజీఎం భాస్కర్ మాట్లాడుతూ అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 వరకు జరుపబడుతున్న ఓఎన్జిసి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల భాగంగా, విద్యార్థులలో అవినీతి వ్యతిరేక స్ఫూర్తి కలిగించేందుకు వివిధ పోటీలు చైతన్య సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.ఎస్. బాబు కళాశాల నైతిక విలువలను అలవర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందని, ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో నిబద్ధతను పెంపొం దిస్తున్నామని తెలిపారు. సమావేశానికి హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అందరూ అవినీతి రహిత సమాజం నిర్మాణానికి తమ కట్టుబాటు ప్రదర్శిస్తూ నైతికత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోటీల విజేతలకు బహు మతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిజియు డైరెక్టర్ డాక్టర్ పి.ఆర్.కె. రాజు, ఓఎన్జిసి డీజీఎం డాక్టర్ ఎం. శ్రీనివాస్,గైట్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని మరింత స్ఫూర్తిదాయకంగా మలచడంలో వారు పాత్ర వహించారు.




# పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విజిలెన్స్ వాక్ థాన్

గండేపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త):



సూరంపాలెంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో విజిలెన్స్ వారోత్సవాలు-2024 సందర్భంగా సంస్థ ఉద్యోగులు రామేశ్వరంపేట కూడలి వరకు వాక్ థాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పవన్ కుమార్ మాట్లాడుతూ అవినీతి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎవరైనా కేంద్ర ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే 'పిడిపి 'చట్టం ద్వారా సంబంధిత అధికారులకు, విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. ప్రజలంతా తమ వంతు కృషిచేసి అవినీతికి వ్యతిరేకంగా పోరాడి దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళవలసిందిగా ఈ తెలిపారు. చిన్నపిల్లలలో విద్యార్థి దశ నుండి అవినీతి గురించి, దేశ సమగ్రత గురించి అవగా హన కల్పించాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో అవినీ తికి వ్యతి రేకంగా ప్రదర్శించిన "అవినీతి వద్దు నిజా యితీ ముద్దు", "అవినీతి సొమ్ము నిలువదు నమ్ము", "చేయి చేయి కలుపుదాం అవినీతిని తరుముదాం" తదితర నినాదాలు పలువురిని ఆకొట్టుకో వడమే కాక ఆలోచింప చేసాయి. ఈసందర్భంగా నాయ కంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసా రు. మేనేజర్లు వీరేంద్ర, కోటేశ్వరరావు, మహేష్, మూర్తి, ప్రధానోపాధ్యాయులు చిన్నరాజు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అనధికార మందు గుండు సామాగ్రి తయారీపై చర్యలు : ఎస్పీ

మండపేట అక్టోబర్ 29, ప్రభాతవార్త



జిల్లా లో ఎక్కడైనా అనధికార మందుగుండు సామాగ్రి,బాణాసంచా తయా రీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు.మండపేట మండలం ఏడిద లో జరిగిన బాణాసంచా ప్రమాద ఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ జిల్లా లో ఎక్కడైనా అక్రమ మందు గుండు తయారీ ఉంటె పోలీసుల దృష్టి కి తీసుకురావాలని కోరారు.ఏడిద ఘటన లో గ్రామానికి చెందిన కొల్లు వేంకట కృష్ణ మృతి చెందినట్లు చెప్పారు. భార్య పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు.ఈ సంఘటన పై విచారణకు ఆదేశించారు. రామచంద్రపురం డిఎస్పీ బి రామకృష్ణ, మండపేట రూరల్ సీఐ పీతల దొర రాజు, రూరల్ ఎస్ ఐ సురేష్ బాబు ఆయన వెంట ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



రాజమహేంద్రవరం అక్టోబర్ 29, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో గోదావరి గట్టు దగ్గర గల ఎ వై ఎస్ కె సదనము విద్యార్థులకు జగ్గంపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్య బృందం నేతృత్వంలో కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన లయన్స్ పూర్వపు గవర్నర్ లయన్ గ్రంధి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సర్వేంద్రియా నం నయనం ప్రధానం అన్న మన పెద్దల సూక్తులు గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు కంటి సంరక్షణ పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.సదనం స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్, కోట్ల కనకేష్ మాట్లాడుతూ మా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహస్తున్న లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం వారిని, ఉచితంగా కళ్ల జోళ్లు ఇస్తున్నందుకు నేత్రబంధు లయన్ కక్కిరాల బుచ్చిరాజుని అభినందించారు. లయన్ మద్దుల వి ఎస్ శ్రీరామ గుప్త అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో 250 మంది విద్యార్థుల కు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లు, మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మన్ లయన్ తుమ్మిడి అరుణకుమార్, ప్రాజెక్ట్ చైర్మన్ మరియు లయన్స్ జిల్లా కంటి సంరక్షణ ఇంచార్జ్ లయన్ గ్రంధి లక్ష్మి వసంత కుమారి, కార్యదర్శి లయన్ వెన్నా కుమార స్వామి, ట్రెజరర్ లయన్ ఉలగంటి. రాఘవ రావు, జిల్లా కమిటీ మెంబర్ లయన్ మోటమర్రి మాధవరావు తదితరులు పాల్గన్నారు.

# రెండు వాహనాలు స్వాధీనం



అన్నవరం అక్టోబర్ 29 ప్రభాతవార్త

చోరీకి గురైన ద్విచక్ర వాహనం ట్రాక్టర్ ను అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు స్వాధీనపరుచుకున్నారు దీనికి సంబంధించి శ్రీహరిబాబు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం మధ్యాహ్నం అన్నవరం హైవే రోడ్డు లో గల శ్రీ సత్య దేవా డిగ్రీ కాలేజ్ దగ్గర వాహనములు తనిఖీ చేస్తుండగా కంటారం గ్రామానికి చెందిన కుసిరెడ్డి చంద్రశేఖర్ అనే శేఖర్ నుండి రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని కంటారం గ్రామం, కొయ్యూరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కంటారం గ్రామానికి చెందిన శేఖర్ పై అన్నవరం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్. 312/2024 యు/ ఎస్ 303(2) బిఎన్ఎస్ కేసులో మధ్య వర్తుల సమక్షంలో అరెస్టు చేసి అతని వద్ద నుండి అన్నవరం పోలీస్ స్టేషన క్రైమ్ నెంబర్ 316/2024 యు /ఎస్ 303(2) బిఎన్ఎస్ కేసులో చోరీ కాబడిన మోటార్ సైకిల్ ఏపీ 05 డిఎక్స్ 7784 ను మరియు ట్రాక్టర్ వశపరుచుకుని అతనిని యూ / ఎస్ 35(3 )బీఎన్ఎస్ నోటీస్ ద్వారా విడుదల చేయడమైనది తెలియజేశారు. ఆయనతోపాటు స్టేషన్ సిబ్బంది కూడా తనిఖీల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నామని చోరీలు పై ప్రత్యేక దృష్టి సారించామని ఎస్సై శ్రీ హరి బాబు పేర్కొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అంకితభావంతో సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్

కోనసీమ బ్యూరో,అక్టోబర్ 29, ప్రభాతవార్త


మానవ సేవేమాధవ సేవగా భావించి మానవత్వంతో స్వచ్ఛంద సేవ, వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని ప్రత్యేక చొరవతో చురుకుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అంకిత భావంతో సేవలందించాలని కోనసీమ జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్రాంచ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సమావేశం సభ్యు లతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక వాతావరణ సంక్షోభం, మానవ అత్యవసర పరిస్థి తులు విపత్తులో చిక్కుకున్న శరణార్థులకు దయతో కూడి న సేవలను రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందించాలని బాధితుల మన్ననలు పొందాలని కార్యవర్గానికి సూచించారు. ఆహార కొరత, ప్రకృతి వైపరీ త్యాలు అంటు వ్యాధులతో అగ్ని ప్రమాదాలతో బాధపడు తూ ఉన్న %శ్రీ% పేద ప్రజానీకానికి సహాయం చేయుటలో క్రియా శీలకంగా రెడ్ క్రాస్ సేవలు ఉండాలని సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన దృష్టి రక్తాన్ని సేకరించి ప్రాణదానం చేయడం, శరణా ర్థులకు మానవతా దృక్పథం తోసేవలు అందించడంలో కార్యవర్గం పూర్తి సమన్వ యంతో పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలలో స్వచ్ఛంద సేవలు అనే విలు వలకు కట్టుబడి సమాజ హితం కోసం రెడ్ క్రాస్ కార్యవ ర్గం పని చేయాలని



సూచిం చారు. రెడ్క్రాస్ సేవల ద్వారా స్వీయ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుత తరం తరువాతి తరం మను గడకు అవసరమైన సాంకేతిక తను గురించి తెలియజేయ డం ద్వారా యువతలో ఆత్మ విశ్వాసం, విచక్షణ శక్తిని పెం పొందించాలన్నారు. చిన్ననా టి నుండి సేవా భావ%శీ% అల వర్చేందుకై జిల్లా విద్యా శాఖ అధికారి వారి ద్వారా జూని యర్ రెడ్ క్రాస్ సొసైటీలను విద్యార్థినీ విద్యార్థులతో నియమించడం జరుగు తుందన్నారు. యూత్ రెడ్ క్రాస్ సొసైటీలను కోఆర్డినే టర్ను నియమించి ఏర్పాటు చేయాలన్నారు. స్థానికంగా శిధిలమై ఉన్న రెడ్ క్రాస్ భవన స్థానే నూతన భవనానికి మం జూరైన నిధులతో నిర్మాణాని కి సహకారం అందించడం జరుగుతుందన్నారు.కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ఉన్న స్థలంలో రక్త నిధి కేంద్రం ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రాథమిక చికిత్స వైద్య విధానాలు పాఠశాల కళాశాలలో విద్యార్థిని విద్యా ర్థులకు నేర్పించాలని సూచించారని తెలిపారు. రాష్ట్ర రెడ్ క్రాస్ నుండి మంజూరైన సం చార వైద్యవాహనం 104 సంచార వైద్య సేవలు తరహాలోనే వైద్య సేవలు అవసరాలు ఎక్కువగా ఉన్నచోట్ల వైద్యులు ఔషధాలు అందుబాటులో ఉన్న ఈ యొక్క సంచార వాహనాన్ని ఏర్పాటు చేయాలని రెడ్ క్రాస్ చైర్మన్ కు సూచించారు. ఇకపై రెండు మాసాలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామన్నారు సఖినేటిపల్లి లాకులు వద్ద గోదావరి హెడ్ వర్క్స్ నిరుపయోగంగా ఉన్న క్వార్టర్ల పాత భవనాలు రెడ్ క్రాస్ సేవల కొరకు వినియోగించు కునేందుకు సంప్రదింపులు జరుపుతామని తెలిపారు. ఖాళీ అయిన జిల్లా కార్యదర్శి ఎంపిక కొరకు ముగ్గురు పేర్లు ప్రతిపాదిస్తే అందులో ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుం దన్నారు. అధ్యక్షులు కోరు కొండ సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక జిల్లా రెడ్ క్రాస్ యూనిట్ ను ముందంజ లో నిలవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రస్తుతం 432 మంది సొసైటీలో జిల్లా వ్యాప్తంగా సభ్యులుగా ఉన్నారన్నారు. మహాప్రస్థానం వాహన నిర్వహణకు సిబ్బంది నియమకానికి మార్గదర్శకాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు. ఈ కార్యక్ర మం లో జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతి రాజు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# స్మార్ట్‌ఫోన్ జాంబీలుగా..



**ఇప్పటి పిల్లలు ఆకలేలసి అన్నం తినరు. 'ఫోన్ ఇస్తే తింటాం' అంటారు.** ఆ సమయంలో ఏది? ఎంత తింటున్నాం అన్న స్పృహ కూడా ఉండదు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టదు. అంతలా మొబైల్‌లో నిమగ్నమవుతారు. చేతిలో ఫోన్ తీసుకుంటే గిలగిలా కొట్టుకుంటారు. ఇదే పిల్లలు స్మార్ట్‌ఫోన్ జాంబీలుగా మారే దశ అని చెబుతున్నారు నిపుణులు. ప్రస్తుత టెక్నాలజీ పిల్లలపై ఎంతలా ప్రభావం చూపిస్తుందనే దానికి ఇదే ఉదాహరణ. ప్రశాంత వాతావరణంలో శారీరక వ్యాయామాన్ని ఇచ్చే ఆటలు ఆడుకోవాల్సన బాల్యం.. కళ్లను ఫోన్‌కు అతికించి గదిలో ఓ మూలన కూర్చొని చూడటంలో గడిచిపోతోంది. ఫలతంగా స్థిప్రజ్ఞత, సహకరించుకోవడం, సవాళ్లను ఎదుర్కోవడం.. లాంటి కీలక నైపుణ్యాలు నేర్చుకోవడంలో వెనకబడుతున్నారట. ఒక్క గంట మొబైళ్లతో గడిపినా పిల్లల్లో పవర్తనా లోపాలు, ఏకాగ్రతనతగ్గడం లాంటి సమస్యలు వస్తున్నాయని జపాన్‌లో ఫస్ట్ గ్రేడ్ పిల్లలపై చేసిన పరిశోధనలో తేలింది. టీనేజీ పిల్లలైతే నిద్రలేమి సమస్యలూ ఎదుర్కొంటున్నారట. అంతేకాదు, ఫోన్ అతిగావాడడంవల్ల వాళ్ల మెదడు పనితీరుపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తుందట. మిగతావారితో పోలిస్తే ఇలాంటి పిల్లలు కుంగుబాటుకు గురయ్యే అవకాశం రెండున్నర రెట్లు అధికంగా ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే, ప్రస్తుత తరాన్ని ఆటలు ఆడేలా ప్రోత్సహించడం అత్యవసరం అని చెబుతున్నారు నిపుణులు. సాధ్యమైనంత వరకూ తల్లిదండ్రులూ ఫోన్ వాడకాన్ని తగ్గించి పిల్లలకూ ఆ అలవాటు తప్పించాలంటున్నారు. అదే వారికి మనమిచ్చే విలువైన బహుమతి కూడా. ◻

# బధిరుల కోసం యాప్..

**పుట్టుకతోనే ఆమెకు వినికిడి లోపం.. దానికి తోడు మాటలూ రాలేదు.. అయినా మనసులో ఎన్నో ఆలోచనలు, భావోద్వేగాలు.. ఆటిని ఎలా వ్యక్తపరచాలో తెలియని పసితనం! అయితే ఆమె లోపాన్ని పట్టించుకోకుండా అందరూ ఆమెను నిందించేవారు. మాటలతో ఈసడించుకునేవారు. వినికిడి లోపంతో పుట్టిన ఆమె ఎందుకూ పనికిరాదని పద్నాలుగేళ్లకే పెళ్లి చేసేశారు.** ఆమె తల్లిదండ్రులు. ఇలా బాల్యంలో అడుగడుగునా చేదు అనుభవాల్ని మూటగట్టుకొన్న రుష్మానీ ఛత్రీ.. కుమిలిపోలేదు, కుంగిపోలేదు. తనలాంటి వారికోసం నిలబడింది. చెవులు వినిపించకపోయినా, మాటలు రాకపోయినా.. సులభంగా కమ్యూనికేట్ చేసేలా బధిరులకు సంజ్ఞా భాషలు నేర్పుతోంది. ఇందుకోసం ఓ యాప్‌నే అభివృద్ధి చేసిందామె. ఒకటి కాదు, రెండు కాదు.. దాదాపు 12 భాషల్లో సంజ్ఞా నైపుణ్యాలు నేర్పిస్తున్న రుష్మానీ స్ఫూర్తి నిస్తుంది.

**వినలేక.. మాట్లాడలేక..** రుష్మానీది బెంగళూరు, డార్జిలింగ్‌లో పెరిగిందామె. వినికిడి లోపంతో పుట్టిన ఆమెకు పెద్దయ్యే కొద్దీ మాటలూ రాలేదు. అయితే ఆమె శారీరక లోపాన్ని ఆమె తల్లిదండ్రులూ గుర్తించలేకపోయారు. చిన్నతనంలో ఈ ప్రపంచంలో వినికిడి లోపం ఉన్న వ్యక్తిని నేనొక్కదాన్నేనేమో అనుకునేదాన్ని. నా మనసులో ఎన్నో ఆలోచనలు.. అనుక్షణం ఏదో చెప్పాలని పరితపించేదాన్ని. కానీ అదెలాగో అర్థం కాలేదు. అప్పుడు సంజ్ఞా భాష కూడా నాకు తెలియదు. నలుగురితో కలవలేక కుటుంబం, బంధువులకు దూరంగా ఉన్న సందర్భాలెన్నో! మరోవైపు స్కూల్లోనూ ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా. టీచర్లు చెప్పే పాఠాలు నాకు వినిపించేవి కావు. ఏదైనా నాకు తెలిసిన సంజ్ఞల ద్వారా చెబుతుంటే టీచర్లు నా లోపాన్ని అర్థం చేసుకోకుండా నన్ను శిక్షించేవారు. స్నేహితులూ నన్ను దూదరం పెట్టేవారు. ఇలా నా స్కూలింగ్ అంతా పాఠాలు అర్థం చేసుకోవడం కంటే నోట్సులు కాపీ చేసుకోవడంతోనే సరిపోయింది. ఇక మరోవైపు నాతో మాట్లాడించాలని మా అమ్మానాన్నలు నన్ను స్పీచ్ థెరపీకి పంపించారు. కానీ ఈ ప్రయత్నమూ ఫలించలేదు. దాంతో మా బంధువులంతా నేను చదువులో రాణించలేనని తేల్చేశారు. వాళ్ల మాటలు నా మనసును గాయపరిచేవి.. అంటూ ఓ బధిరురాలిగా చిన్నతనంలో తానెదుర్కొన్న చేదు అనుభవాల గురించి చెప్పుకొచ్చింది రుష్మానీ.

**పెళ్లి.. విడాకులు ...** వినికిడి శక్తి లేకపోవడంతో ఇక జీవితంలో ఏదీ సాధించలేదని అందరూ రుష్మానీని హేళన చేసేవారు. ఇంకా ఎన్నాళ్లు భరిస్తారు? పెళ్లి చేసేయమంటూ బంధువులు ఒత్తిడి తెచ్చేవారు. దాంతో 14 ఏళ్లకే ఆమె పెళ్లి పీటలెక్కక తప్పలేదు. నేను తొమ్మిదో తరగతిలో ఉండగానే నాకు పెళ్లైంది. నా భర్త కూడా బధిరుడే! ఇద్దరిదీ ఒకే సమస్య కదా.. అర్థం చేసుకుంటాడనుకున్నా. సవాళ్లనూ కలిసే ఎదుర్కోవచ్చన్న ఆలోచనతో ముందుకు సాగాను. బతుకుతెరువు కోసం ఇద్దరం కలిసి ఢిల్లీ వెళ్లాం. కానీ నా ఆలోచనలన్నీ ఊహలే అయ్యాయి. ఎంత సర్దుకుపోదామన్నా ఏదో ఒక సమస్య వచ్చి పడేది. నా భర్త వేధింపులూ రోజురోజుకీ పెరిగిపోయాయి. ఇక ఈ బంధంలో ఉండడం నా వల్ల కాదని పుట్టిల్లు చేరా. కానీ అమ్మానాన్నలు నా నిర్ణయాన్ని అంగీకరించలేదు. దాంతో ఒంటరిగానే బతకడం మొదలుపెట్టా. ఇక విడాకులొచ్చాక..ఇటు పిల్లలు. ట్యూషన్లు చెబుతూ, అటు ఇతర పనులు చేస్తూ.. మధ్యలో ఆపేసిన నా



చదువును కొనసాగించా. సోషియాలజీలో డిగ్రీ పూర్తిచేశా. ఈ క్రమంలోనే ఢిల్లీలోని కొంతమంది బధిరుల్నికలిశా. వాళ్ల సలహా మేరకే 'నోయిడా డెఫ్ సొసైటీ', 'ది వే డెఫ్' తదితర స్వచ్ఛంద సంస్థల్లో సంజ్ఞా భాష నేరునపతున్నారని తెలిసి అక్కడ చేరాను. మరోవైపు యూట్యూబ్ వీడియోలూ చూస్తూ ఈ భాషపై పట్టు పెంచుకున్నా.. అంటోంది రుష్మానీ.

**'ఐరాస' అవకాశం వచ్చిందలా ...** సంజ్ఞా భాషలో మెలకువలు నేర్చుకొని.. తన భావాల్ని సంజ్ఞల రూపంలో వ్యక్తపరచడం నేర్చుకున్న రుష్మానీకి ఇదెంతో ఉపశమనంగా అనిపించింది. దీన్నే వినికిడి లోపం ఉన్న వారికి చిన్న వయసు నుంచే నేర్పితే మంచిదనకుంది. ఈ ఆశయంతోనే ఢిల్లీలోని పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి సుమారూ రెండుళ్లపాటు పనిచేసింది రుష్మానీ. ఈ అనుభవమే




ఆమెకు 2017లో యూరప్‌లోని 'ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి)తో కలిసి పనిచేసే అవకాశం అందించింది. అక్కడే బధిరుల కోసం అందుబాటులో ఉన్న వీడియో రిలే సర్వీస్ గురించి తెలుసుకుంది రుష్మానీ.

**ఒక్క యాప్..ఎన్నో సేవలు .......** ఐరాసతో కలిసి పనిచేస్తూ.. బధిరుల కోసం ఆయా ప్రపంచ దేశాల్లో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం, సంజ్ఞా భాషలపై పట్టు సాధించిన రుష్మానీ.. ఇండియాకు తిరిగొచ్చాక.. అలాంటి సాంకేతికతను ఇక్కడ వినికిడి లోపం ఉన్న వారికీ అందించాలనుకుంది ఈ ఆలోచనతోనే తన ఫ్రెండ్ తరణ్‌తో కలిసి 2019లో యాప్ అభివృద్ధి చేసిందామె. బధిరులకు సంజ్ఞా భాష నేర్పే ఆన్‌లైన్ వేదిక ఇది. ఇందుకోసం మా వద్ద ప్రస్తుతం సుమారు 50 మందికి పైగా నిపుణులున్నారు. వినియోగదారులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సబ్‌స్క్రైబ్ అయ్యాక. వారు మా నిపుణులతో నేరుగా మాట్లాడొచ్చు. వాళ్ల వద్ద నుంచి సంజ్ఞాభాషకు సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకోవచ్చు. ప్రస్తుతం మా యాప్ ద్వారా 12కు పైగా భాషల్లో బధిరులకు కమ్యూనికేషన్ నైపుణ్యాలు నేర్పుతున్నాం. అంతేకాదు.. వీడియో రిలే సర్వీస్, యూట్యూబ్ కంటెంట్‌ను, ఇతర సమాచారానినన సంజ్ఞల రూపంలోకి మార్చడం, ఆఫ్‌లైన్‌లోనూ మా నిపుణులతో చర్చించేలా.. ఇలావిభిన్న సేవల్ని మా యాప్‌లో అందుబాటులో ఉంచాం. ◻

# కొలెస్ట్రాల్‌తో మతిమరుపు !

**ప్రయోజనాలు తగ్గుతున్నాయని ఇటీవల ఓ అధ్యయనం తేల్చింది.** దీంతో ఆల్జీమర్స్ ప్రమాదం ఎదురయ్యే అవకాశాలూ లేకపోలేదంటోంది. అయతే ఈ



సమస్యను ఆరోగ్యకరమైన జీవనశైలితో అధిగమించొచ్చని చెబుతోంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజీ అండ్ మెటాబాలిజంలో ప్రచురించిన పిట్స్ బర్గ్ విశ్వవిద్యాలయ పరిశోధన బృంద అధ్యయనం.. ఇంకా ఏం చెబుతోందంటే..

మహిళల్లో మంచి కొలెస్ట్రాల్ కణాలు జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అయితే అవే కణాలు మెనోపాజ్‌కు దగ్గరవుతున్నప్పుడు ఆల్జీమర్స్ కీ..కారణమవుతాయి. మెనోపాజ్‌కు ముందు ఈ కణాల సంఖ్య పెరుగుతుంటుంది. వీటి సంఖ్యతోపాటు పరిమాణం కూడా పెద్దదవుతుంది. అయితే మొదట్లో ఉండే చిన్నకణాలు అందించే ఆరోగ్యప్రయోజనాలను ఈ పెద్ద కణాలు పూర్తిగా ఇవ్వలేవని అధ్యయనం ద్వారా తెలిసింది. అలాగే ఇవి మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో అంత ప్రభావంతంగా పనిచేయడంలేదని కూడా గుర్తించారు. దీంతో వయసు పెరుగుతున్నకొద్దీ అధికాస్థాయి. పెద్ద పరిమాణంలో ఉండే కొలెస్ట్రాల్ కణాలు మెదడు ఆరోగ్యంగా ఉండేలా పనిచేయడం లేదనీ దీనికి బదులుగా చిన్నగా ఉండే మరింత చిన్న ఫాస్ఫోలిపిడ్-రిచ్ హెచ్‌డిఎల్ కణాల సంఖ్య పెరిగితే ఆల్జీమర్స్ ముప్పును తప్పించు కోవచ్చు. వృద్ధాప్యం వల్ల మెదడుపై పడే ప్రభావం నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోసిస్తామని తేలింది. కాబట్టి వాటి సంఖ్య పెరిగేందుకు పోషకాహారం, శారీరకశ్రమ, ఆరోగ్యకరమైన జీవనశైలి తప్పనిసరి అంటున్నారు పరిశోధకులు. ◻

# దీపావళి కానుకలు

మనకెన్ని పండగలైనా ఉండనివ్వండి. దీపావళి మాత్రం ప్రత్యేకం కదూ ప్రతి ఇల్లూ దీపాల వెలుగులో కళకళలడుపోతుంది ఇక చిన్నా పెద్దా అంతాకలిసి చేసే సందడే వేరు. మరి పండగవేళకి సిద్ధమవ్వాలిగా..షాపింగ్ చేశారా? అసలు ఆనందం మొదలయ్యేది అక్కణ్నుంచే మరి. ప్రతి పండగకీ స్నేహితులు, బంధువులతోమిఠాయిలు పంచుకోవడం మామూలే! కానీ దీపావళికి మాత్రం నోరు తీపి చేసుకోవడమే కాదు.. బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం రివాజుగా వస్తోంది.



అందుకే పండగకి ముందు నుంచే ఎవరికి ఏమిద్దాం అని సతమతమవుతాం కానీ.. ఈ హడావుడి మన మనసుని తేలికపరుస్తుంది. అదెలా అంటే షాపింగ్‌లో ఉన్న మహత్తే ఇది. మనసు పడే ఒత్తిడి, బాధ అంతటినీ తుడిచేయగలదు. ఎన్నో అధ్యయనాలూ చెబుతున్న మాటిది. బాధ, ఒత్తిడి ఎప్పుడు కలుగుతాయి. మని చేతిలో ఏదీ లేదు. అన్నకున్నట్లుగా జరట్లేదు అనుకున్నప్పుడే కదా! షాపింగ్ అంటేకలర్, మోడల్, ఖరీదు.. ఒకటా రెండా ఎన్నెన్ని చూసుకోవాలి? అన్నింటినీ దాటి చివరగా ఒకటి ఎంచుకుంటాం చూడండి. అప్పుడు కలగే సంతృప్తి మాటల్లోన చెప్పతరమా? ఈ షాపులోదొరుకుతుందేమో.. అక్కడ మన కళ్లను కట్టిపడేసేది కలిపిస్తుందేమో అన్న ఎదురుచూపు, ఆతృత.. సంతోషాన్నిచ్చే హార్మోన్లను విడుదల చేస్తాయి. పైగా ఆ క్లాత్, ఈ మెటల్ అంటూ వెతికేక్రమంలో వేరే ఆలోచనలే దరిచేరవు. ఇక మీరెక్కణ్ణుంచి వచ్చారు. మీకా బంధువులకా? పాప వయసెంత అంటూ కొత్తవాళ్లతో మాటలు కలిపేస్తామా.. ఈ సరికొత్త పరిచయాలూ మరింత ఉత్సాహాన్ని నింపేస్తాయి. ఆన్‌లైన్‌నా ఆఫ్‌లైనన్‌నైనా.. డిస్కౌంట్ కోసం పక్కాగా చేస్తాం. ఎంత తగ్గతే అంత ఆదా చేశామన్న ఉత్సాహం ఇదీ థెరపీనే! మన కోసం ఏమైనా కొనుక్కుంటే కొత్త సరదా ఓవైను అది చూశాక ఇతరులు ఎలాంటి ప్రశంసలు ఇస్తారోనన్న ఉత్సాహం. వాటి గురించి వివరిస్తోంటే మాటల్లో ఒకింత గర్వం.. ఇవన్నీ మనసును ఉత్తేజితం చేస్తాయి.

ఇక స్నేహితులు, బంధువులకు కొంటోంటే వాళ్లకేమిష్టం అని ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తాం. దానిలో వారిపట్ల మన ప్రేమ, కృతజ్ఞతను జోడిస్తాం. ఎలా ఇవ్వాలి? ఇచ్చాక వాళ్ల స్పందన ఎలా ఉంటుంది. అన్న ఆలోచనలు ఉద్వేగానికి గురిచేస్తాయి. ఇక అందుకున్నవారి కళ్లల్లో కనిపించే ఆనందం.. వారితో బంధానికి మనమిస్తున్న విలువకు గుర్తింపే అది ఆత్మసంతృప్తినీ కలిగిస్తుంది. ఇంటి కోసం కొన్నా.. అది చిన్నదే అయినా నా మార్పూ కొత్త ఆశలకు దారితీస్తుంది.



దీపావళి అంటేనే చెడును దూరం చేస్తూ మంచికీ ఆనందానికి పలికే ఆహ్వానం అందుకే వాటిని స్వాగతిస్తూ సరదాగా షాపింగ్ చేసేయండి.

**ఇంతకీ ఏం ఇస్తున్నారు.......** ఫ్యాషన్ అంటే ఇష్టపడేవారికి దుస్తులు, స్టేట్‌మెంట్ నగలు ఇవ్వొచ్చు. మొక్కలంటే ఇష్టపడేవారికి వాజ్‌లే కాదు.. ప్లాంట్ యాక్సెసరీలూ ఉత్తమ ఎంపికే! ఇవైతే హోమ్ డెకార్‌గానూ పనికొస్తాయి. దీపావళి వేళ కదా..సరికొత్త దియాలను ఇవ్వండి. సెలబిలిటీని



ప్రోత్సహిస్తూ మెటల్, రాక్ దియాలు, ఇయా బౌల్స్, కుందన్, రంగోలీ దియా, స్టిక్కర్లనీ ఇవ్వొచ్చు. ఓ వైపు సంప్రదాయానికి విలువిస్తూనే మరోవైపు పర్యావరణానికీ ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుంది. పండగంటేనే మిఠాయిలు..అవి లేకుండా ఎలా? సరికొత్త రుచలతో గిఫ్ట్‌ప్యాక్‌లు ఇవ్వొచ్చు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారికి షుగర్ ఫ్రీ, నట్స్‌తో మిల్లెట్స్‌తో చేసిన రుచులు ఉండేనే ఉన్నాయి. ఏమేం ఉండాలన్నవి మనమే ఎంచుకునే వీలు కల్పిసు_న్నాయి కొన్ని సంస్థలు. ◻

# ప్రతి ఇంటా ఓ దుర్గ !

**దేశంలో ఆడపిల్లల పై జరుగుతోన్న** ఆకృత్యాలు.. ఆమె ఆత్మరక్షణ విద్య నేర్చుకోవలసిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసింది. నవరాత్రులు మొదలుకుని ప్రతి ఇంట్లో ఒక దుర్గ ఉండాలంటూ 'హర్ ఘర్ దురదగ అభియాన్' కార్యక్రమం ప్రారంభించింది. శక్తికి ప్రతీకగా, చెడుపై గెలిచిన దుర్గాదేవి విజయానికి గుర్తుగా జరుపుకొనే దసరా ఉత్సవాలతో వీటిని ప్రారభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వరంగ పారిశ్రామిక సంస్థల్లో (ఐటిఐ) చదువుతోన్న విద్యార్థినులకు ఉచితంగా సెల్ఫ్ డిఫెన్స్ తరగతులు నిర్విహిస్తారు. ఏడాది పొడవునా, వారానికి రెండు రోజులు ఈ కార్యనరకమాలు సాగుతాయి. అతేకాదు. ఇది విద్యార్థులకోసమే రూపొందించినా ఆత్మరక్షణ విద్య నేర్చుకోవలనుకునే ఏ స్త్రీ అయినా నిరభ్యంతరంగా నేర్చుకోవచ్చు. అని చెబుతున్నారు ఆ రాష్ట్ర మంత్రి. ఈ స్ఫూర్తిని అందుకుని ప్రతి ఇంట్లోనూ చెడుపై పోరాడే ఓ శక్తి తయారవ్వాలని మనమూ కోరుకుందాం. ! ◻



# నచ్చేటట్లు తినిపించాలి..

పిల్లలకి అన్నం తినిపించడం తల్లులకు పెద్ద ప్రహసనమే. రంగూ, రుచీ, వాసన..కారణం ఏదైనా సరే! వారికి నచ్చేవి కొన్నే ఉంటాయి. కానీ, ఇలా వారు ఒకేరకం తింటుంటే మాత్రం శరీరానికి అన్నిరకాల పోషకాలు అందవు. మరి వారు అన్నీ తినాలంటే.. పిల్లలకు సరైన ఆకలి వేయాలన్నా, పెట్టిన పదార్థాలు ఇష్టంగా తినాలన్నా..ముందు వారి శరీరానికి తగినంత శ్రమ ఉండాలి. అప్పుడే వారు సమయానికి తినగలరు. అన్ని రకాల పదార్థాలూ రుచి చూస్తారు.

- ఏ కూర వండినా, ఏ వంటకం చేసినా దాని రంగూ, రుచీ, వాసనలతో చిన్నారులను ఆకట్టుకోవచ్చు. చకనకటి అంకరణతో కట్టిపడేయొచ్చు. అందుకే పిల్లల కోసంచేసే



వంటకాల్ని గార్నిష్ చేయడం మరచిపోవద్దు. సాధారణ ఇడ్లీలకు బదులు మసాలా ఇడ్లీ, క్రంచీ దోశ, కలర్‌ఫుల్ నువ్వుల లడ్డూలు.. ఇలా ఎన్నో ప్రయోగాలు చేయొచ్చు. కొనిననంటిని చూసినప్పుడు ఇష్టపడకపోయినా, రుచితో మెపినపంచొచ్చు. వారు మెచ్చునివాటిని పౌడర్‌నో, జ్యూస్‌గానో ఇతర పదార్థాల్లోనో కలిపేయండి కచ్చితంగా తింటారు.

- చిన్నారులకు ఆహారంపై ఇష్టం ఏర్పరచాలంటే..వాటితో అనుబంధమూ పెంచాలి. ఆయా పండ్లూ కూరగాయల గురించి కథలుగానో, పాటలుగానో మలచి చెప్పండి. సులువుగా పెరిగే టొమాటో, వంకాయ కొత్తిమీర, మెంతికూర.. వంటి వాటిని వారితో నాటించండి. అవి పెరిగాక కాయలు కోయించి కూరల్లో వాడేలా చూడండి. ఇదంతా వారికి ఎంతో ఆసక్తికరంగా ఉండా క్రమంగా వాటిపై ఇష్టమూ పెరుగతుంది.

3. పెద్దల ఆహారపుటలవాట్లూ చిన్నారులపై ప్రభావితం చూపుతాయని తెలుసా? మీరేమో ఘుమఘుమలాడేలా మసాలాలూ, జంక్‌ఫుడ్..వంటివి తింటూ మీ పిల్లల్ని మాత్రం ఇవే మంచివి. వీటినే తినాలి అని నియంనరతించలేనరు. మీరు ఆరోగ్యకరమైన అవాట్లను పాటిసేనత వాళ్లూ మిమ్మల్ని అనుసరిస్తారు. ◻

# కన్నయ్య పండ్లు ఆరగించాడు !

**అది మధురానగరం. మాధవుణ్ణి** కళ్లారా చూడాలని పండ్లు అమ్ముకునే యువతి ఎదురుచూస్తోంది. కన్నయ్యకు ఏదైనా తినిపించాలని కలలు కంటూ వీధుల్లో వెతుకుతుండేది. ఎప్పట్లాగే పండ్లు.. పండ్లు అని అరుస్తోంటే. దూరం నుంచి తాజావేనా? అని వినిపించి వెనుతిరిగింది. బాలగోపాలుడు నవ్వుతూ సైగ చేయగా పరవశంతో చెంతకు వెళ్లి ఒడిలో కూర్చోబెట్టుకుంది. బుట్టలోని పండ్లు తీసి, ఒక్కొక్కటీ ఒలిచి తినిపించింది. కన్నయ్య కనపించాడు, పండ్లు అరగించాడు అనుకుని పరమానందం చెందింది. ఒక పండు అడిగితే అన్నీ పెట్టేశావు. నువ్వు చాలా మంచిదానివి అంటూ లేచి, చిన్ని కృష్ణుడు చిటికెలో మాయమయ్యాడు. అప్పటికే చీకట్లు కమ్ముకోవడంతో త్వరగా ఇంటికి వెళ్లాలని గంపను అలవోకగా తలకెత్తుకోబోతే.. అది కదల్లేదు. ఖాళీ బుట్ట ఇంత బరువేంటని చూస్తే దాన్నిండా వజ్రవైడూర్యాలున్నాయి. కన్నయ్య తాను తిన్న పండ్లకు ఇలా మూల్యం చెల్లిండాచా అనుకుని తెల్లబోయింది. కళ్లముందు ఇంకా చిన్ని కృష్ణుడే కనిపిస్తున్నాడు. చిరునవ్వులు చిందిస్తున్నాడు. ఆమె గంపను తలకు ఎత్తుకుని, తన ఊరికి బయల్దేరింది. నల్లని యమునా నదిలో తెల్లని నురగలతో అలలు ఎగసిపడుతున్నాయి. ఆనాడు వసుదేవుడు కన్నయ్యను బుట్టలో మోసుకుని యమున దాటాడు. ఈనాడు కన్నయ్య మహిమతో తన గంపలో నవరత్నాలు నిండాయి. రత్నం లాంటి కన్నయ్య కనిపించాడు. ఈ రంగురాళ్లు నాకెందుకు అనుకుని వాటిని యమునలో గుమ్మరించి, ఆనందంగా నది దాటింది. ఈ కథ హుజూర్ మహారాజ్ సావన్ సింగ్ రాసిన టేల్స్ ఆఫ్ ది మిస్టిక్ ఈస్ట్ పుస్తకంలోనిది. ◻



ఆధ్యాత్మికం

# పాల్‌పోలీ

**కావలసినవి :** గోధుమపిండి 3కప్పులు, పాలు-మూడున్నర కప్పులు, ఉప్మా రవ్వ-అర కప్పు, యాలకుల పొడి, కుంకుమ పువ్వు-పావు చెంచా చొప్పున, పంచదార-పావు కప్పు, నూనె-వేయించేందుకు సరిపడా, బాదం పలుకులు-చారెడు.



**తయారీ :** ఒక పాత్రలో గోధుమపిండి, రవ్వ, కాస్త నూనె వేసి..తగినన్ని నీళ్లతో పిండి కలిపి, కొంతసేపు నానబెట్టి, పూరీలు చేసుకోవాలి. చక్కగా పొంగి, బంగారు రంగులోకి మారిన పూరీలను పక్కనుండాలి. అడుగు మందంగా ఉన్న పాత్రలో పాలు, కుంకుమ పువ్వు వేసి మరిగించాలి. మధ్యమధ్యలో కలియ తిప్పుతుండాలి. పాలు చిక్కబడ్డాక.. పంచదార, యాలకుల పొడి వేసి.. సన్న సెగ మీద ఐదు నిమిషాలుంచి దించేయాలి. ఇప్పుడు పూరీలను సగానికి మడిచి లేదా అలాగే పాలల్లో వేసి బాదం పలుకులు చల్లాలి. అంతే రుచికరమైన పాల్ పోలీ రెడీ. ◻

## 'కాల భైరవ' ఫస్ట్‌లుక్, టైటిల్ పోస్టర్

రాఘవ లారెన్స్ హీరోగా ఏ స్టూడియోస్ ఎల్ఎల్‌పి, గోల్డ్‌మైన్ టెలి ఫిల్మ్స్, నీలాద్రి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రమేష్ వర్మ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్ ఇండియా సూపర్ హీరో ఫిల్మ్ కాల భైరవ. రాక్షసుడు, ఖిలాడి వంటి చిత్రాలను రూపొందించిన ప్రముఖ నిర్మాత కోనేరు సత్యనారాయణ ఇప్పుడు ఏ స్టూడియోస్ ఎల్ఎస్‌పి బ్యానర్‌పై మరో ప్రెస్టీజియస్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏ స్టూడియోస్ ఎల్ఎల్‌పి, గోల్డ్‌మైన్ టెలి ఫిల్మ్స్, నీలాద్రి ప్రొడక్షన్స్, హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వైవిధ్యమైన పాత్రలు, చిత్రాలతో మెప్పిస్తోన్న డైనమిక్ స్టార్ రాఘవ లారెన్స్ ఇందులో హీరోగా నటిస్తున్నారు. కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్‌గా తనదైన ముద్ర వేసిన లారెన్స్ కెరీర్‌లో 25వ చిత్రంగా ఇది రూపొందుతుండడం విశేషం. బ్లాక్ బస్టర్ మూవీ రాక్షసుడు, సెన్సేషనల్ మూవీ ఖిలాడి వంటి చిత్రాలను తెరకెక్కించిన డైరెక్టర్ రమేష్ వర్మ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ యాక్షన్ అడ్వెంచరస్ మూవీ నిర్మాణాత్మక దశలో ఉంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్, టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేయగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాఘవలారెన్స్ లుక్ అందరిలో ఆసక్తిని పెంచుతోంది. ఆర్ఎల్25 చిత్రానికి కాలభైరవ అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఫస్ట్‌లుక్‌ను గమనిస్తే ఇంట్రెస్టింగ్ అంశాలను గమనించవచ్చు. ది వరల్డ్ విత్ ఇన్, ఏ ప్యాన్ ఇండియా సూపర్ హీరో ఫిల్మ్ వంటి లైన్స్ అంచనాలను ఆకాశానికెత్తేస్తున్నాయి. రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని కోనేరే సత్యనారాయణ, మనీష్ షా అత్యంత భారీగా రూపొందిస్తున్నారు.



## 'రహస్యం ఇదం జగత్' ట్రైలర్

పోస్టర్స్, గ్లింప్స్, టీజర్‌తో అందరిదృష్టిని ఆకర్షిస్తున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్స్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో సైన్స్ ఫిక్షన్‌తోపాటు పురాణాలు, ఇతిహాసాలకు సంబంధించిన ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వున్నాయని ఈ చిత్రం ప్రమోషన్ కంటెంట్ చూస్తే అర్థమవుతోంది. మన పురాణాలు, ఇతిహాసాల గురించి, శ్రీచక్రం గురించి వర్ణిస్తూ ఓ కొత్త అనుభూతిని కలిగించడానికి రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. నవంబరు 8న చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. రాకేష్ గలేబి, స్రవంతిపత్తిపాటి, మానసవీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ఈచిత్రం టీజర్‌కు అనూహ్య స్పందన వస్తోంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను మంగళవారం కార్తికేయ-2 చిత్రంతో జాతీయ అవార్డును అందుకున్న సెన్సేషనల్ దర్శకుడు చందుమొండేటి విడుదల చేశారు. ఈసందర్భంగా చందు మొండేటి మాట్లాడుతూ, "ఈ టీజర్ చూసి ఎగ్జైట్ ఫీలయ్యాను. పర్టిక్యులర్‌గా, పర్సనల్‌గా నేను వేటికి అయితే ఎక్కువగా ఎగ్జైట్ అవుతానో, కనెక్ట్ అవుతానో.. చదువుతానో, రిసెర్చ్ చేస్తానో,వాటికి సిమిలర్‌గా ఈ సినిమాకాన్సెప్ట్ వుండటంతో ఎగ్జైట్ అయ్యాను. పర్టిక్యులర్‌గా ఈ వామ్‌హోల్ కాన్సెప్ట్ గురించి చెప్పాలంటే.. 2014లో మిస్ అయిన ఓ ఫ్లైట్ శకలాలు కూడా మిగలలేదు. శకలాలు కూడా దొరకలేదు. టెక్నాలజీ ఇంత డెవలప్‌అయిన టైమ్‌లో ఇలా జరగటం పట్ల నేను డీప్‌గా పరిశోధించినప్పుడు వామ్‌హోల్ అనే కాన్సెప్ట్ కనపడింది. అది బిలీవబుల్‌గా లేదు.. అనిపించినప్పుడు దీనికి పురాణాలు, హనుమం తుడు, స్కంద పురాణం, నారదుడు.. ఆ రెండింటిని బ్యాలెన్స్‌చేస్తూ వస్తే అమేజింగ్‌గా కనపడింది. మన పురాతన ధర్మానికి ఇది రిలేటెడ్‌గా అనిపించింది. ఈ సినిమా తీయటం చాలా కష్టం. ఐ థింక్ సో.. ఎనీ థింగ్ రిలేటెడ్ సైన్స్.. జనాల్లో ఇలాంటి సినిమాలు చూస్తారు.





కేతిక శర్మ నయా లుక్

## 'క'లో థ్రిల్లింగ్ కంటెంట్, సర్‌ప్రైజింగ్ క్లైమాక్స్ చూస్తారు

యంగ్ టాలెంటెడ్ కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీపీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. ఈ సినిమాలో నయన్‌సారిక, తన్వీరామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'క' సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కన్ తన వేఫర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. లేటెస్ట్ ఇంటర్వ్యూలో 'క' సినిమా హైలెట్స్‌తో పాటు ఈ చిత్రంలో నటించిన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు. హీరో కిరణ్ అబ్బవరం.మా 'క' సినిమాకు మీడియా నుంచి మంచి సపోర్ట్ వస్తోంది. అందుకే మీ అందరికీ థాంక్స్ చెబుతున్నా. టైటిల్ జస్టిఫికేషన్ నా పేరు కాదు టైటిల్ అలా కుదిరింది. క ఏంటి, ఈ మూవీ కథ ఏంటి అనేది మీకు మూవీ క్లైమాక్స్‌లో రివిల్ అవుతుంది. దర్శకులు సందీప్, సుజీత్ ఈకథ చెప్పినప్పుడు నెక్ట్స్ ఏం జరుగుతుంది. అనేది ఊహించ లేకపోయాను. నేను ఇలా జరుగుతుందనేమో అనుకుంటే మరో ట్విస్ట్ వచ్చింది. ఇలాంటి పాయింట్‌తో 70వ దశకం నేపథ్యంలో కొత్తగా మూవీ ప్లాన్ చేసుకోవచ్చు అనే ఫీలింగ్ కలిగింది. దర్శకులు చెప్పిన షాట్ మేకింగ్ కూడా కొత్తగా అనిపించింది. ప్రేక్షకులు ఈ కథను తప్పకుండా బాగా రిసీవ్ చేసుకుంటారని నమ్మాం. క మూవీ క్లైమాక్స్‌ను కొత్తగా చెప్పడానికి ప్రయత్నించాం. ఇలాంటి క్లైమాక్స్‌తో ఇంత వరకు మూవీ రాలేదు. అందుకే కొత్తదనం మీరు ఫీల్ కాకుంటే నేను సినిమాలు చేయను అనే బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చాను. చాలా మంది కాంతార, విరూపాక్ష మూవీస్‌తో క సినిమాను పోలుస్తున్నారు. కానీ అలా ఏమాత్రం ఉండదు. ఇదంతా సైకాలాజికల్‌గా వెళ్తుంది. డివోషినల్ పాయింట్స్ ఉండవు. ఎవరు ఏంటి ఎక్కడ అనే సస్పెన్స్‌తో మూవీ సాగుతుంది. అయితే మీడియా ఫ్రెండ్స్ అంతా ట్విస్ట్‌లు బాగున్నాయని పాజిటివ్ రివ్యూస్ ఇస్తారని ఆశిస్తున్నాం. దర్శకుడు సందీప్, సుజీత్ కథ చెప్పినప్పుడే వాసుదేవ్ క్యారెక్టర్ ఎలా ఉంటుందో అనే క్లారిటీ వచ్చాను. ఊరినుంచి వచ్చాను కాబట్టి కృష్ణగిరి అనే ఊరు నేపథ్యంలో దర్శకులు చెప్పిన ఈ కథను త్వరగా రిలేట్ చేసుకోగలిగాను. ఈ సినిమా క్లైమాక్స్‌లో యాక్షన్ సీక్వెన్సులు ఉంటాయి. ఎద్దుల బండి మీద చేసే ఫైట్స్, అలాగే ఇంటి కప్పుల మీద పరుగులు పెట్టెవి. ఈ యాక్షన్ సీన్స్ రియలెస్టిక్‌గా వచ్చేందుకు చాలా కష్టపడ్డాం. నా గత రెండు చిత్రాల విషయంలో ప్రేక్షకులు నిరాశకు లోనయ్యారు. క సినిమా కంటెంట్ ట్రీట్‌మెంట్ కొత్తగా ఉంటుంది. అందుకే పదే పదే మీ మూవీ ఫ్రెష్‌గా ఉంటుందనిచెబుతున్నాం. రస్టిక్‌గా మూవీ ఉంటుంది. ఫైట్స్ పాటలు ఉంటాయి. క్లైమాక్స్‌లో సస్పెన్స్ రివిల్ చేశాం.


హీరో కిరణ్ అబ్బవరం

శివకుమార్ రామచంద్ర వరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన 'నరుడి బ్రతుకు నటన' చిత్రం అక్టోబర్ 25న విడుదలై మంచి రెస్పాన్స్‌ను దక్కించుకుంది. శృతి జయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వైవా రాఘవ్ ఇతర ప్రముఖ తారాగణంతో వచ్చిన ఈ చిత్రానికి థియేటర్లో ఇప్పుడు మంచి స్పందన వస్తోంది. టిజి విశ్వప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, డాక్టర్ సింధు రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి రిషికేశ్వర్ యోగి దర్శకత్వం వహించారు. మంచి రెస్పాన్స్ వస్తుండటంతో ఆడియెన్స్‌కు థ్యాంక్స్ చెప్పేందుకు సోమవారం చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చింది. శివకుమార్ రామచంద్రవరపు మాట్లాడుతూ..

## 'నరుడి బ్రతుకు నటన'ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్

'మా సినిమాకు మీడియా నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇంత బాగా రివ్యూలు వస్తాయని, ఆడియెన్స్ ఇంత బాగా ఆదరిస్తారని మేం కూడా ఊహించలేదు. ఇందా చూడని వాళ్లంతా చూసి మా సినిమాను సపోర్ట్ చేయండి' అని అన్నారు. రిషికేశ్వర్ యోగి మాట్లాడుతూ.. 'మా చిత్రానికి



మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇంత గొప్పగా ఆదరిస్తున్న ఆడియెన్స్, మీడియాకు థ్యాంక్స్' అని అన్నారు. నిర్మాత సింధు రెడ్డి మాట్లాడుతూ.. ఈ సినిమాకు చాలా మంచి రివ్యూలు వచ్చాయి. ఆడియెన్స్ సైతం మా సినిమాను ప్రశంసిస్తున్నారు. మాలాంటి కొత్త వారిని ఆడియెన్స్ ఎంకరేజ్ చేస్తుంటే ఇంకా మరిన్ని మంచి చిత్రాలు చేస్తాం. మా సినిమాను ఇంకా చూడని వాళ్లు థియేటర్‌కి వెళ్లి చూడండి' అని అన్నారు.

## గూస్ బంప్స్ తెప్పించేలా 'జాతర' ట్రైలర్

గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీ టెక్ ఎల్ఎల్‌సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి 'జాతర' చిత్రాన్ని నిర్మించారు. సతీష్ బాబు రాటకొండ నటిస్తూ, దర్శకత్వం వహించిన జాతర చిత్రానికి సంబంధించి ఇది వరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్‌తో రగ్డ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో జాతర చిత్రం రాబోతోంది. చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో ఈ సినిమా నవంబర్ 8న థియేటర్లోకి రాబోతోంది. ఈ క్రమంలో ట్రైలర్‌ను ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి రిలీజ్ చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. 'అమ్మోరు తల్లి ఊరు వదిలి వెళ్లిపోయిందహో' అంటూ దండోరా వేస్తున్నట్టుగా మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. 'నువ్వు ఎక్కడ పడితే అక్కడ కట్టేసుకోవటానికి అమ్మోరు నీ ఇంట్లో గొడ్డు అనుకున్నారా? 'తోలేసుకుని బతికే వాళ్లమే కాని తోలు అమ్ముకుని బతికే వాళ్లం కాదు' అనే డైలాగ్స్ అదిరిపోయాయి. టెక్నికల్‌గా హై స్టాండర్డ్‌లోఉంది. విజువల్స్ ఆర్ఆర్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ అదిరిపోయాయి. మరీ ముఖ్యంగా ట్రైలర్ లాస్ట్ షాట్ అయితే గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ఈ చిత్రంలో దీయా రాజ్ కథానాయికగా నటించగా.. ఆర్.కె.నాయుడు, గోపాల్ రెడ్డి, మహబూబ్ బాషా, సాయి విక్రాంత్ సహాయక పాత్రల్లో నటించారు. కె.వి.ప్రసాద్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శ్రీజిత్ ఎడవణ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ నవంబర్ 8న భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది, తారాగణం: సతీష్ బాబు రాటకొండ, దీయా రాజ్, ఆర్.కె.నాయుడు, గోపాల్‌రెడ్డి, మహబూబ్ బాషా, సాయి విక్రాంత్, సాంకేతిక బృందం: సమర్పణ: గల్లా మంజునాథ్, నిర్మాతలు: రాధాకృష్ణారెడ్డి,శివశంకర్ రెడ్డి, బ్యానర్లు: రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ, మూవీటెక్ ఎల్ఎల్‌సి, రచన, దర్శకత్వం: సతీష్ బాబు రాటకొండ, కెమెరామెన్: కె.వి.ప్రసాద్, సంగీతం: శ్రీజిత్ ఎడవణ, పిఆర్ఓ: సాయి సతీష్.



## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'లక్కీభాస్కర్'

వైవిధ్యభరితమైన సినిమాలు, పాత్రలతో దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. ఎన్నో ఘనవిజయాలు సొంతం చేసుకున్న దుల్కర్ ఇప్పుడు 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించటానికి సిద్ధమైంది. దేశవ్యాప్తంగా అతనికంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మలయాళ స్టార్ దుల్కర్ కథానాయకుడిగా నటించి ఈ చిత్రానికి ప్రతిభ గల దర్శకుడు వెంకీఅట్లూరి దర్శకత్వం వహించారు. మీనాక్షి చౌదరి కథానాయిక, చిత్రానికి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబర్ 31వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక మీనాక్షి చౌదరి, చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**లక్కీభాస్కర్ ప్రయాణం ఎలా సాగింది? సితార సంస్థలో పనిచేయడం ఎలావుంది?** గుంటూరు కారం తర్వాత సితార ఎంటైర్టైన్మెంట్‌లో ఇది నా రెండో సినిమా. ఈ మంచి సినిమాలో భాగం కావడం నాకు సంతోషంగా ఉంది. సితార సంస్థ నన్ను కుటుంబ సభ్యురాలిగా చూస్తుంది. ఈ అవకాశమిచ్చిన చినబాబుకి, వంశీకి కృతజ్ఞతలు. మధ్యతరగతి భార్యగా, తల్లిగా ఈ సినిమాలో నటించాను. **పాత్రకోసం ఏమైనా హోం వర్క్ చేశారా?** డబ్బు కారణంగా మధ్యతరగతి మనిషి జీవితంలో, అతని కుటుంబంలో ఎలాంటి మార్పులు వచ్చా యనే దాని చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నేను మొదటి సారి తల్లి పాత్ర పోషించాను. ఇది నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. **కెరీర్ స్టార్టింగ్‌లో తల్లి పాత్ర చేయడం రిస్క్ అనిపించలేదా?** మొదటినుంచి నా ఆలోచన ఏంటంటే మంచి కథలు చేయాలి, మంచి టీంతో పని చేయాలి. వయసు తగ్గ పాత్రలే చేయాలని పరిమితి పెట్టుకోకూడదు. అందుకే నటిగాపాత్ర ఎంపికలో వైవి ధ్యం చూపించాలని అనుకుంటున్నా అందుకు తగ్గ సినిమాలెం చుకుంటున్నాను. **సుమతి పాత్ర ఎలా ఉండబోతుంది?** భాస్కర్ దగ్గర ఏమీ లేనప్పుడు తనని తనగా ఇష్టపడుతుంది సుమతి. ప్రేమను పంచే కుటుంబం, బ్రతకడానికి అవసరమైన డబ్బు ఉంటే చాలు అనుకనే స్వభావం. **కథ విన్న తర్వాత మొదట మీకు ఏమనించింది?** బ్యాంకింగ్ నేపథ్యంలో కొన్ని సిరీస్ వచ్చాయి. కానీ భావోద్వేగాలను ముడిపెడుతూ వెంకీ అట్లూరి రాసిన కథ విధానం నచ్చింది. **చైల్డ్ ఆర్టిస్ రిత్విక్ గురించి?** నేను చూసిన ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టలలో రిత్విక్ ఒకడు. ఎంతో ప్రతిభ ఉంది. మర్చిపోకుండా డైలాగ్స్ చెపుతాడు. ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తాడు.


కథానాయిక మీనాక్షి చౌదరి

## 'మట్కా' ఫస్ట్‌లుక్ రిలీజ్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీ టీజర్, ఫస్ట్, సెకండ్ సింగిల్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సినిమాలో ప్రతిపాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. నారాయణ మూర్తి పిరవిశంకర్ ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు. కథలో రవి శంకర్ క్యారెక్టర్ చాలా కీలకంగాఉండబోతోంది. ఇందులో ఆయన రూత్ లెస్ జైలర్‌గా కనిపించబోతున్నారు. ఇంటెన్స్ లుక్‌లో రెండు చేతుల్లో రెండు గన్స్ పట్టుకొని కనిపించిన రవి శంకర్ ఫస్ట్ లుక్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరాఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమా టోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్‌ఆర్. ఎడిటర్. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షిచౌదరి,నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవిశంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్టన్మెంట్స్, సంగీతం: జివి ప్రకాష్‌కుమార్,డీవోపీ: ఎ. కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్ ఆర్, సీఈఓ: ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కేజానా, ప్రశాంత్ మండవ, సాగర్ కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



## 'జీబ్రా' నవంబర్ 22న విడుదల

టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు.ఈ రోజు, సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. జీబ్రా మూవీ నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో సత్యదేవ్, డాలీ ధనంజయ, ఫెరోషియస్‌గా కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో కరెన్సీ నోట్లు, లైట్‌హౌస్, ఫ్యాక్టరీ మొదలైన ఎలిమెంట్స్‌ని మనం చూడవచ్చు. ఇప్పటికే ఫస్ట్‌లుక్ పోస్టర్స్, మోషన్ వీడియో, టీజర్‌తో మేకర్స్ క్యూరియాసిటీని పెంచుతూ సినిమా ప్రమోషన్స్ జరుగుతున్నాయి. టీజర్ మంచి రెస్పాన్స్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది. లక్ ఫేవర్స్ ది బ్రేవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా సత్యరాజ్, సత్య అక్కల, జెన్నిఫర్ పిషినాటో, సునీల్,ప్రియాభవానీ శంకర్ కీలక పాత్రలు పోషించారు. రవిబస్రూర్ సంగీతం అందిస్తుండగా, సత్య పొన్మార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్. నటీనటులు: సత్యదేవ్, డాలీ, ధనుంజయ, సత్యరాజ్, ప్రియాభవానీ, శంకర్, జెన్నీఫర్ పిషినాటో, సత్య అక్కల, సునీల్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఈశ్వర్ కార్తీక్, ఎడిషినల్ స్క్రీన్‌ప్లే: యువ, నిర్మాతలు: ఎస్ఎన్ రెడ్డి, ఎస్. పద్మజ, బాలసుందరం, దినేష్ సుందరం, బ్యానర్లు, పద్మజ ఫిల్మ్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్, సహనిర్మాత: ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి, డీవోపీ: సత్య పొన్నార్, సంగీతం: రవి బస్రూర్, ఎడిటర్: అనిల్ క్రిష్, డైలాగ్స్: మీరాఖ్, స్టంట్స్: సుబ్బు, కాస్ట్యూమ్ డిజైనర్: అశ్విని ముల్పూరి, గంగాధర్ బొమ్మరాజు, పీఆర్వో: వంశీ- శేఖర్.



# పేలుడులో గాయపడిన బాధితులను ఆసుపత్రిలో పరామర్శించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 29, ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలో సోమవారం జరిగిన దీపావళి సామాగ్రి పేలుడు ఘటనలో ఓ వ్యక్తి మృతిచెంది, మరో ఇద్దరు గాయపడటం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను మంగళ వారం ఉదయం పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. వైద్యులు మెరుగైన సహాయం అందిస్తున్నారని, త్వరగా కోలు కుంటారని మంత్రి సుభాష్ ధైర్యం చెప్పారు. వైద్య సేవలుపై ఆసుపత్రి వైద్యులను మంత్రి అడిగి తెల్సుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన కొల్లు వెంకట కృష్ణ భార్య జయశ్రీను, మరో బోటు ప్రమాదంలో విద్యుత్ షాక్‌తో గాయపడిన మల్లాడి శ్రీనును మంత్రి సుభాష్ పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే మంత్రి తక్షణం స్పందించి బాధిత కుటుంబ సభ్యులతో గత రాత్రి టెలిఫోన్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆపదలో, కష్టకాలంలో ఉన్న తమకు, ఓదార్పు, ధైర్యం చెప్పిన మంత్రి సుభాష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో ప్రజలు మందుగుండు సామాగ్రితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంతోషంగా జరుపుకునే దీపావళి పండుగ ఒక కుటుంబంలో విషాదం నెలకొల్పడం చాలా బాధాకరం అన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని, దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి సుభాష్ వెంట ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ శ్రీనివాసన్, సిఎస్ఆర్ఎంఒ అనిత, జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య, డాక్టర్ శివకుమార్, హెల్త్ ఇన్స్పెక్టర్ సువర్ణరాజు తదితరులు ఉన్నారు.

# జనసేనలోకి విడదల రజని?

## - బాలినేనితో రాయబారం - జగన్‌కు షాక్..

ఒంగోలు, ప్రభాతవార్త రాజకీయాలు ఎప్పుడు ఎవరిని ప్రత్యర్థులుగా మారుస్తాయో, విడిపోయిన నేతలు తిరిగి ఎప్పుడు కలుస్తారో తెలియదు. బద్ధశత్రువులుగా ఒకరిపై ఒకరు మాటలు దాడులు చేసుకున్న నేతలు ఏదొక సందర్భంలో కలిసిపోతారు. ఏపీ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ హాట్‌గా నడుస్తున్నాయి. మొన్నటి దాక తిరుగులేని అధికారం సొంతం చేసుకుని వైనాట్ 175 అంటూ దాదాపు మళ్లీ అధికారంలోకి వచ్చేసినంతగా ప్రచారం చేసుకున్న వైసీపీ నేత జగన్ కనీసం ప్రతిపక్ష హోదాకు తగినంత బలం లేనంతగా ఓటమి పాలయ్యారు. అధికారం కోల్పోయాక గత నాలుగు నెలలుగా రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా జగన్ ఒంటరి పోరాటమే చేస్తున్నారు. జగన్‌కు అప్పట్లో అండగా నిలిచిన మంత్రులు గాని, పార్టీలో జగన్‌కు సన్నిహితంగా ఉన్న నేతలెవ్వరూ జగన్ దరిదాపుల్లో కనిపించడం లేదు. జగన్ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పని చేసిన విడదల రజని, జగన్ రెండో విడతలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించి పని చేశారు. తనకు ఏ బాధ్యత అప్పగించినా అంకితభావంతో పని చేయడం ఆమె నైజం. రాజకీయ ఆర్గేటం చంద్రబాబే చేయించారు. తెలుగుదేశంలో కీలకంగా వ్యవహారించారు. అయితే వైఎస్ జగన్ పార్టీ స్థాపించిన కొత్తలో ఆ పార్టీ పట్ల ఆకర్షితురాలై వైసీపీలో చేరారు. సొంతూరు యాదాద్రి భువనగిరి అయిన ఆంధ్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం అధికారం కోల్పోయి నైరాశ్యంతో ఉన్న విడదల రజని తన అడుగులు వ్యూహాత్మకంగా వేస్తున్నారు. జగన్ తన తీరు మార్చుకోవడం లేదు, ఇంకా నిరంకుశ ధోరణితోనే ఉన్నారు, మొన్నటి దాక తన పార్టీలో రాజా, విడదల రజని కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. అయితే ఇటీవల కాలంలో జగన్ వారిని పక్కన పెట్టేసినట్లు కనిపిస్తుంది. కొత్తగా బుల్లితెర నటి యాంకర్ అయిన శ్యామలను పార్టీలో తీసుకుని కీలక పదవి అప్పగించారు. ప్రస్తుతం రోజా బయట పడకపోయిన రజని మాత్రం లోలోపల రగిలిపోతున్నారని రాజకీయ విమర్శలు భావిస్తున్నారు. విడదల రజని రాజకీయాల్లో సరికొత్త స్కెచ్ వేయడానికి వడివడిగా ముందడుగు వేస్తున్నారు. త్వరలోనే వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్దమవుతున్నారని సమాచారం. చిలకలూరి పేట ఎమ్మెల్యేగా, స్థానికంగా ప్రజలతో మమేకమవుతూ తన సేవా కార్యక్రమాలను నిరంతరం చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారు. తెలుగుదేశంలో హేమాహేమీలైన పత్తిపాటి పుల్లారావు వంటి నేతనే ఓడించారు. ఎమ్మెల్యేగా గెలిచిన మలి విడతలోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పైగా కీలకమైన ఆగర్యోశాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో జరిపిన సర్వేలో విడదల రజని చిలకలూరి పేట నుంచి ఓడిపోతారని సర్వే రావడంతో చివరి క్షణంలో గుంటూరు వెస్ట్ నుండి పోటీ చేయించారు. అయితే 50 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇటీవల మాజీ మంత్రి వైసీపీకి చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలో చేరారు. ప్రస్తుతం రజని బాలినేనితో పవన్ కళ్యాణ్‌తో జనసేనలో చేరేందుకు మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. గత కొద్ది రోజులుగా ఇదే టాపిక్ ఆంధ్ర రాజకీయాల్లో వైరల్ అవుతుంది. దీనిపై విడదల రజనిని క్లారిటీ ఇవ్వలేదు. పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు కూడా ఇలాంటి సమాచారం ఇవ్వలేదు. అవన్నీ ఊహాగాణాలు అని వైసీపీ నేతలు కొట్టిపరేస్తున్నారు. అటు టీడీపీ నుంచి, బీజేపీ నుంచి కూడా విడదల రజనికి ఆఫర్లు వస్తున్నాయి. అయితే వీటన్నింటిని కాదని రజని జనసేనలోకి వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. మరో వారం రోజుల్లో విడదల రజని నిర్ణయం తీసుకోబోతుందన్న వార్త సోషల్ మీడియాలో హల్చల్‌గా మారింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో మంత్రి సత్సబంధాలు ఉన్నాయి. తరచూ ఆయనతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఇటీవల బాలినేని జనసేన పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న తరుణంలో కూడా జగన్ రజనిని మాజీ ఎమ్మెల్యే సతీష్‌రెడ్డి ఇద్దరిని బాలినేని వద్దకు రాయభారంగా పంపించినట్లు సమాచారం. ఏదీ ఏమైనా ఒక వారంలో రజని పార్టీ మారేది మారంది క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# పిఎం కిసాన్ నుండి 1.72 కోట్ల మంది తొలగింపు

## వీరిలో ఎక్కువ తెలంగాణ, బీహార్‌కు చెందిన వారే

హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (పీఎం కిసాన్) పథకం పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితా నుండి 1.72 కోట్ల మందిని తొలగించింది. ఈ పథకం లబ్దిదారుల్లో వీరంతా అనర్హులుగా ఉన్నారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ గుర్తించింది. తొలగించిన ఈ 1.72 కోట్ల మందిలో ఎక్కువగా తెలంగాణ, బీహార్ రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు. పీఎం కిసాన్ ద్వారా ఇప్పటి వరకూ కేంద్రం 2.59 లక్షల కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. ఈ మొత్తంలో అనర్హులైన వారిని నుండి 2.3 శాతం మేర రికవరీ చేయనుంది.పీఎం కిసాన్ లబ్దిదారుల సంఖ్య తొలుత 10.47 కోట్లు ఉండగా, అనర్హులును గుర్తించి వారిని పీఎం కిసాన్ డేటా బేస్ నుండి తొలగించడంతో ఇప్పుడది 8.75 కోట్లకు తగ్గింది. సరైన భూ రికార్డులు, పత్రాలు, బ్యాంకు వివరాలు లేని వారిని లబ్దిదారుల జాబితా నుండి తొలగించే కార్యక్రమాన్ని 2022 మొదట్లో ప్రారంభించింది. ఇందులో భాగం మొత్తం లబ్దిదారుల్లో 16.42 శాతం మందిని అనర్హులుగా గుర్తించింది. జాబితా నుండి తొలగించిన 1.72 కోటన మంది రైతుల్లో దాదాపు 25 శాతం మంది వద్ద సరైన పత్రాలు లేనట్లు అధికారులు చెబుతున్నారు. అనర్హుల జాబితాల వీరే అత్యధికంగా 43 లక్షల మంది ఉన్నారు. ప్రధానంగా భూ రికార్డులు లేకపోవడం, ప్రభుత్వం పెన్షన్లు తీసుకుంటున్నవారు, ఆదాయపు పన్ను చెల్లించే వారు కూడా ఈ జాబితాలో ఉండటంతో వారిని తొలగించారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డికి ఎబివిపి వినతి

హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యారంగంలో ఉన్నత విద్యా మండలి పరిధిలోని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డికి ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాలయ ఝాన్సీ, నాయకులు శ్రీకాంత్, పృధ్వితేజ, కళ్యాణిలు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఉన్నత విద్యారంగంలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగానికి కేటాయించాల్సిన బడ్జెట్‌పై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. గడచిన పదేళ్లల్లో బీఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలు, కాలేజీల్లో నియామకాలు చేపట్టకుండా, నిధులు ఇవ్వకుండా, విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు మరుగునపడ్డాయన్నారు.

మౌలిక వసతులు కల్పించకుండా ఉన్నత విద్యను పూర్తిగా నీరుగార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్నారని అన్నారు. కోర్సు ఫీజుతోపాటు పరీక్ష ఫీజులను పెంచుతూ ఫీజులను పెంచడంలో ప్రైవేటు విద్యా సంస్థలతో ప్రభుత్వ విద్యాసంస్థలు పోటీ పడుతున్నాయని మండిపడ్డారు.

గతంలో శ్రీనిధి, గురునానకన విద్యా సంస్థలు యూనివర్సిటీ పర్మిషన్ రాకముందే దాదాపు 4వేల ఇంజనీరింగ్ అడ్మిషన్లు తీసుకుని లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేసి వేల మంది విద్యార్థుల జీవితాలను

రోడ్డుపాలు చేసిన తీరుకు ఉన్నత విద్యా మండలి బాధ్యత వహించాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఇంజనీరింగ్ బీ కేటగిరి సీట్ల పేరుతో లక్షల దందా సాగిస్తుంటే కనీసం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.

# యోగా, ఆయుర్వేదాన్ని గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లాలి

## వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త : యోగ, ఆయుర్వేదం మన వేదజ్ఞానమనీ, ఈ రెండింటినీ గ్రామీణ ప్రాంతాల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అన్నారు. యోగా, ఆయుర్వేదం మతానికి కాకుండా, మానవాళికి, జ్ఞానం, మనస్సుకు సంబంధించిన అంశాలని పేర్కొన్నారు. 9వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఎర్రగడ్డలోని ఆయుర్వేద వైద్య కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఇటీవల ప్రభుత్వం నియమించిన 628 మంది పార్ట్‌టైం యోగా టీచర్లకు నియామక పత్రాలను అందజేశారు. మంత్రి మంత్రి దామోదర మాట్లాడుతూ మన పూర్వీకులు వందల సంవత్సరాల క్రితమే ప్రకృతిలోని రహస్యాలను ఛేదించి మానవాళికి అందజేశారనీ, యోగ అద్భుతాలను భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. హైదరాబాద్, వరంగల్‌లోని కళాశాలల్లో ఆయుస్ యూజీ, పీజీ సీట్ల సంఖ్యను పెంచుతామనీ, వైద్య విద్యార్థుల కోసం కొత్త హాస్టల్ భవనాలను నిర్మిస్తామని తెలిపారు. వారం రోజుల్లో విద్యార్థుల స్టైపెండ్ చెల్లిస్తామనీ, అలాగే పెంపు విషయాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు మాట్లాడుతూ 1935లో ఆయుర్వేద కాలేజీ ఏర్పడిందనీ, 421 మంది యోగా టీచర్లను నియమించామన్నారు. ఈ సదుపాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలనీ, పిల్లలకు యోగా అలవాటు చేయాలన్నారు. ఆరోగ్య మందిరాల్లో యోగా ఇన్‌స్ట్రక్టర్లు ఉచితంగా యోగా నేర్పిస్తారని చెప్పారు.

# జనగణనలో బిసి కులగణన జరపాలి

## ప్రధానిని ఒప్పించాలని సిఎం చంద్రబాబును కోరిన 26 బిసి సంఘాల నాయకులు



సిఎం చంద్రబాబుకు వినతిపత్రాలను అందజేస్తున్న బిసి నాయకులు జాజులశ్రీనివాస్‌గౌడ్, కేసనశంకరరావు, క్రాంతికుమార్, మల్లేశ్వరరావు, సరళాదేవి, సురేంద్ర, లింగమూర్తి, శివరాం తదితర నాయకులు

హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 29 ప్రభాతవార్త : భారతదేశవ్యాప్తంగా 2025 సంవత్సరం జనవరి నుండి మొదలు కానున్న జాతి జనగణనలో బిసి కులగణన జరిగేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో స్వయంగా మాట్లాడి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించాలని, దేశవ్యాప్తంగా ఉన్న బిసిల డిమాండ్లను కేంద్రం పరిష్కరించాలే బిసిల తరఫున ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ఏపిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 34 శాతానికి పెంచాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఏపి రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం అమరావతి ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో బిసి నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కె.శంకరరావుల నేతృత్వంలో 26 బిసి సంఘాల ప్రతినిధుల బృందం భేటీ అయ్యి చంద్రబాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛమిచ్చి ఏపి ముఖ్యమంత్రిగా రెండవసారి పదవీ బాధ్యతలు చేపట్టిన దరిమిలా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రస్థాయిలో 10, రాష్ట్రస్థాయిలో 12 డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను విడివిడిగా ఆయనకు అందజేశారు. అనంతరం ఏపి వరద బాధితుల సహాయార్థం ఏపి రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం తరఫున సిఎం సహాయనిధికి 10లక్షల రూపాయల చెక్కును శంకరరావు చంద్రబాబుకు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడుతో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణనలో బిసి కులగణన చేపట్టాలని, బిసి రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదిక 50శాతంకు పెంచాలని, సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50శాతం పరిమితిని ఎత్తివేయాలని, పార్లమెంటులో బిసి బిల్లుపెట్టి చట్టసభల్లో బిసిలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించడానికి ప్రధానమంత్రి మోదీతో మాట్లాడి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తిచేశారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో అత్యంత కీలక భాగస్వామ్యంగా ఉన్న తెలుగుదేశం పార్టీ తరఫున బిసిలపట్ల చొరవ తీసుకొని కేంద్రం బిసి డిమాండ్లను పరిష్కరించేలా చూడాలని వారు కోరారు. ఏపిలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 34 శాతం పెంచాలని, ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు 50శాతం వాటా కల్పించాలని, రాష్ట్రప్రభుత్వంలోని బిసి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయాలని, బిసి స్టడీసర్కిళ్లను ఏర్పాటుచేసి బిసి విద్యార్థుల వసతిగృహాలకు పక్కాభవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు బిసి సంఘాల డిమాండ్లపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సావధానంగా విని సానుకూలంగా స్పందించారని ఆయన్ను కలిసిన బిసి నాయకులు తెలిపారు. ఏపి రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి బిసి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారన్నారు. కేంద్రప్రభుత్వ పరిధిలోని బిసి డిమాండ్ల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ తరఫున చొరవ తీసుకుని ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడుతానని, బిసి డిమాండ్ల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తానని బిసి ప్రతినిధుల బృందానికి సిఎం చంద్రబాబు హామీనిచ్చారని వారు తెలుపుతూ సానుకూలంగా స్పందించినందుకు జాజుల, కేసనలు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబునాయుడును కలిసిన వారిలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరి క్రాంతికుమార్‌యాదవ్, నాయకులు నాగమల్లేశ్వరరావు, సరళాదేవి, సురేంద్ర, బ్రహ్మానందశర్మ, భాస్కర్, వెంకటేశ్వరరావు, లింగమూర్తి, శివరాం, బాబూజీ తదితరులున్నారు.

# విద్యార్థుల్లో చదువుతోపాటు, వ్యక్తిత్వం పెంపొందించాలి

## ఎంఇఒ ప్రతిరోజు రెండు స్కూళ్లు సందర్శించాలి

## శిక్షణా కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం దృష్టి పెట్టిన నేపథ్యంలో.. పర్యవేక్షణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధకారులు నిర్ణయించారు. అందులో భాగంగా మండల విద్యా శాఖాధికారులు(ఎంఈవో) ఇకపై ప్రతి రోజూ రెండు స్కూల్స్‌ను సందర్శించాలని.. విద్యార్థుల్లో చదువుతోపాటు సంపూర్ణ మూర్తిమత్వం, వ్యక్తిత్వం పెంపొందేలా కార్యక్రమాలను నిర్వహించాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం సూచించారు. ఎంఈవోలకి అకడమిక్, అడ్మినిస్ట్రేషన్‌లపై శిక్షణ ఇవ్వడానికి మంగళవారం హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 624 మంది ఎంఈవోలు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమంలో బుర్రా వెంకటేశం ఎంఈవోలకి ఎలా వ్యవహరించాలనే అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, పాఠశాల విద్య డైరక్టర్ ఈవీ నరసింహారెడ్డి, ఎస్‌సీఈఆర్‌టీ డైరక్టర్ జి రమేష్, అడషనల్ డైరక్టర్ లింగయ్య, ఏఎస్‌పీడీ రాజీవ్, జేడీలు మదన్ మోహన్, సోమిరెడ్డి, వెంకట నర్సమ్మ పాల్గొన్నారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఎంఈవోల పాత్ర అత్యంత ముఖ్యమైనదని తెలంగాణ విద్యా కమిషన్ ఆకునూరి మురళి అన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేసేలా మండల విద్యాధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్కౌట్స్ అండ్ గైడ్స్ లేదా జూనియర్ రెడ్‌క్రాస్‌లో చేరేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి పాఠశాలలో 5 నుంచి 6 విద్యార్థి క్లబ్బులు ఏర్పాటు చేసి విద్యార్థులు చర్చించుకునేలా ప్రోత్సహించాలన్నారు. నిర్భయంగా మాట్లాడేలా ఆత్మ విశ్వాసాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలన్నారు. మండల స్థాయిలో పనిచేసే వివిధ శాఖలకి చెందిన అధికారులను పాఠశాలకు ఆహ్వానించి, వారిచే విద్యార్థులకు ఆయా రంగాల పట్ల అవగాహన కలిగించాలన్నారు. పాఠశాల స్థాయిలో అలవడే క్రమశిక్షణ జీవితాంతం కొనసాగుతుందని.. కాబట్టి విద్యార్థుల్లో క్రమశిక్షణ, సున్నితత్వాన్ని పెంపొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తే.. చదువులో వెనుకబడిన విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించగలరని గుర్తించి అటు వంటి వారికి అవకాశాలను కల్పించి ప్రోత్సహించాలని బుర్రా వెంకటేశం ఎంఈవోలకి సూచించారు. వినూత్న ఆలోచనలతో విద్యాభివృద్ధికి కృషి చేసిన ఎంఈవోలకి రాష్ట్రస్థాయిలో అవార్డులను అంద జేయడం జరుగుతుందన్నారు. ఎంఈవోలు నాయకత్వ లక్షణాలతో, బృందంగా కలిసి పనిచేయడం ద్వారా మండల విద్యావ్యవస్థకు మార్గదర్శకత్వం వహించాలని పాఠశాల విద్య డైరక్టర్ ఈవీ నరసింహారెడ్డి సూచించారు. ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ వంటి గుణాత్మక విద్యా కార్యక్రమాల ద్వారా నాణ్యతాసాధన జరగాలన్నారు. డిసెంబర్ 4న నిర్వహించే ఎన్ఏఎస్‌లో రాష్ట్రస్థాయి మెరుగుదలకు కృషి చేయాలని డైరక్టర్ ఎంఇఒలకు సూచించారు.

# జాతీయస్థాయి జనాభా గణనలో కులగణన చేపట్టాలి

## ప్రధానమంత్రి మోడీకి ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 29, ప్రభాతవార్త:



సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది జాతీయ స్థాయిలో జనాభా గణన చేపడుతన్న నేపథ్యంలో కులగణన కూడా చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. జనాభా గణన కరోనా, ఇతర కారణాల వల్ల 4 సంవత్సరాలు అలస్యం అయ్యిందని, ఇప్పటికైనా కేంద్రం జనగణన చేపట్టాలని నిర్ణయించడంతో దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నదన్నారు. కులగణన చేయాలని ఎన్‌డిఎ ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్షాలు, టిడిపి, జనతాదళ్, అప్నాదళ్, ఆర్‌పిఐ, లోక్ జనశక్తి తదితర పార్టీలు కులగణన చేయాలని డిమాండ్ చేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వాలు, వామపక్షాలు, దేశంలోని అన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు కులగణన చేయాలని డిమాండ్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని, అన్ని ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు ఏకమై పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు లాల్‌కృష్ణ, వేముల రామకృష్ణ, గోరిగె మల్లేష్‌యాదవ్, సుధాకర్, కోల జనార్దన్, జల్లిపల్లి అంజీ, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్ చేసిన పోలీసులను విధుల్లోకి తీసుకోవాలి

## డ్యూటీకి సంబంధం లేని పనులు చేయించొద్దు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త: సర్వీస్ నుంచి డిస్మిస్ చేసిన 10 మంది, సస్పెండ్ అయిన 37 మంది బెటాలియన్ పోలీసులను తిరిగి సర్వీసులోకి తీసుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సెలవులు ఇవ్వకపోవడం, డ్యూటీలో భాగం కాని పనులను చేయించడంతో తీవ్ర నిస్పృహతో బెటాలియన్ కానిస్టేబుళ్ళ కుటుంబాలు వీధుల్లోకి వచ్చాయని.. దీనిని మానవతా దృక్పథంతో అర్థం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి కూనంనేని విజ్ఞప్తి చేశారు. డ్యూటీతో సంబంధం లేని మట్టిపనులు, పైపులు ఎత్తించే పనులను, అనధికారికంగా ఆర్డర్లీ సేవలకు వినియోగించే వలసకాలపు ధోరణులను సమూలంగా తొలగించాలని, సివిల్ పోలీసుల మాదిరిగానే ఒకే పోలీసు విధానం అమలు చేయాలని బెటాలియన్ పోలీసుల డిమాండ్‌ను పరిశీలించాలని ప్రభుత్వాని కూనంనేని సాంబశివరావు కోరారు. యూనిఫామ్ సిబ్బంది రోడ్డెక్కడంపై నిబంధనలు ఉన్నప్పటికీ వారి సమస్యలు న్యాయమైనవేనని.. వాటిని దీర్ఘకాలం పరిష్కరించకపోవడంతోనే అసంతృప్తి వెల్లడైందనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వారి చర్యలను క్షమాగుణంతో అర్థం చేసుకొని డిస్మిస్, సస్పెండ్ చేసిన సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కూనంనేని ప్రభుత్వాన్ని కోరారు. బెటాలియన్ పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా వారి కుటుంబాలలో వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందన్నారు. తద్వారా బెటాలియన్ పోలీసులు మరింత ఉత్సాహంగా విధులు నిర్వహిస్తారని, సమస్య పరిష్కరించకుండా అణచివేస్తే గూడుకట్టుకున్న అసంతృప్తి భవిష్యత్తులో కూడా బద్దలయ్యే ప్రమాదం ఉంటుందనే విషయాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. తక్షణమే ప్రభుత్వం న్యాయమైన అంశాలను పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాలల పరీక్ష ఫలితాలు విడుదల

హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 29, ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 13 ప్రభుత్వ సంగీత, నృత్యపాఠశాలలు/కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ఈ ఏడాది జూలైలో నిర్వహించిన డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు వివిధ అంశాలలో నిర్వహించిన వార్షిక పరీక్షల ఫలితాలను మంగళవారం విశ్వవిద్యాలయంలో విడుదల చేశారు. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఫలితాలను ప్రకటిస్తూ ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ ఫలితాలను తెలుగు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. తెలుగుయూనివర్సిటీ. ఎసి.ఇన్, డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. మనబడి.కొ.ఇన్‌లలో వీక్షించవచ్చని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రాధికారి ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు.

ఆట





మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ..

# భారత్ జట్టు ఖరారు

## మలేసియాతో 11న తొలి మ్యాచ్

**ఢిల్లీ:** భారత్ వేదికగా జరగనున్న మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ హాకీ జట్టు ఖరారైంది. నవంబరు 11వ తేదీ నుండి 20వ తేదీ వరకూ బీహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియం వేదికగా ఈ ఛాంపియన్స్ టోర్నమెంట్ జరగనుంది. నవంబరు 11వ తేదీన భారత్ జట్టు తమ తొలి మ్యాచ్‌లో మలేషియాతో తలపడనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి హాకీ ఇండియా భారత్ మహిళల జట్టును ప్రకటించింది. సలీమా టెటే నాయకత్వంలో 18 మంది సభ్యులతో కూడిన జట్టును ఆసియా సమరానికి ఎంపిక చేసింది. నవనీత్ కర్ డిప్యూటీగా వ్యవహరించనున్నారు. గోల్ కీపర్లుగా సవిత, బిచు దేవి ఖరీబామ్ ఎంపికయ్యారు. గత ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా అవతరించిన భారత్, భారీ అంచనాలతో బరిలోకి దిగనుంది. ఒలింపిక్ రజత పతక విజేతలైన చైనా, జపాన్, కొరియా, మలేషియా, థాయ్‌లాండ్ జట్ల నుండి భారత్ మహిళా జట్టు గట్టి పోటీని ఎదుర్కోనుంది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ హాకీ జట్టులో మిడ్ ఫీల్డర్లుగా సలీమా టెటే (కెప్టెన్), నేహా, షర్మిలా దేవి, మనీషా చౌహాన్, సునేలితా టోప్పో, లాల్ రెమ్సియామి, గోల్ కీపర్లుగా సవిత, బిచ్చు దేవి ఖరీబామ్, డిఫెండర్లుగా ఉదిత, జ్యోతి, వైష్ణవి విఠల్ ఫాల్కే, సుశీల చాను పుఖ్రంబం, ఇషికా చౌదరి, ఫార్వర్డ్‌లుగా నవనీత్ కౌర్, ప్రీతి దూబే, సంగీత కుమారి, దీపిక, బ్యూటీ దంగ్‌డంగ్ వ్యవహరించనున్నారు.



వరల్డ్ టెన్నిస్‌లో ముగిసిన

# మనిక పోరాటం

**ఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) ఛాంపియన్స్ టోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. ఫ్రాన్స్‌లోని మాంటెపెరియర్‌లో జరిగిన ఈ ఛాంపియన్స్ టోర్నీలో భారత్ స్టార్ ప్యాడ్లర్ మనిక బత్రా పోరాటం క్వార్టర్స్‌లోనే బ్రేక్ పడింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో మనిక 8-11, 8-11, 10-12తో చైనాకు చెందిన క్వియాన్ టియాన్యి చేతిలో అపజయం పాలైంది. 25 నిముషాల్లోనే ముగిసిన ఈ పోరులో టియాన్యి జోరు ముందు మనికా నిలువలేకపోయింది. ఈ టోర్నీలో క్వార్టర్స్ చేసిన తొలి భారత్ ప్యాడ్లర్‌గా రికార్డుల కెక్కిన ఆమె ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ 14వ ర్యాంకర్, రొమేనియాకు చెందిన బెర్నాడట్టెను ఓడించినా కీలక మ్యాచ్‌లో మనిక ఓటమి పాలైంది.





# దక్షిణాఫ్రికాతో భారత్ మరో పోరు

## నవంబరు 8 నుండి టి- 20 సిరీస్

**ఢిల్లీ:** ప్రస్తుతం న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఆడుతున్న టీమిండియా ఆ తర్వాత దక్షిణాఫ్రికాతో మరో పోరుకు సిద్ధమవుతోంది. తొలుత నవంబరు 8వ తేదీ నుండి 15 వరకూ భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య 4 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. డర్బన్, గెకెబెర్హా సెంచూరియన్, జోహన్నెస్‌బర్గ్ నాలుగు ఆఫ్రికన్ నగరాల్లో ఈ మ్యాచ్‌లు జరగుతాయి. ఈ మ్యాచ్‌లన్నీ రాత్రి 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. రాత్రి 9 గంటలకు టాస్ జరగనుంది. ఇరు జట్ల మధ్య సిరీస్‌లో మొదటి మ్యాచ్ 8వ తేదీన ప్రారంభం కానుంది. మొదటి టి20 మ్యాచ్ నవంబరు 8వ తేదీన దర్బన్ స్టేడియంలోను, రెండో టీ20 10వ తేదీన గెకెబెర్హా స్టేడియంలోను, 3వ టీ20 మ్యాచ్ 13వ తేదీన సూపర్ స్పోర్ట్ పార్క్,సెంచూరియన్ మైదానంలోను, నాలుగో టి20 మ్యాచ్ 15న జోహన్నెస్‌బర్గ్‌నూ జరుగుతాయి. దక్షిణాఫ్రికాతో తలపడే టీమిండియా జట్లును భారత్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో సూర్యకుమార్‌యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెటన కీపర్), రింకు సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్) హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రమణదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, వైశాఖ్ విజయకుమార్, అవేశ్ ఖాన్, యష్‌దయాల్ ఉన్నారు. దక్షిణాఫ్రికాతో టీ20 తర్వాత మరోసారి ఆస్ట్రేలియా టూరుకు సన్నాహాలు ప్రారంభించనుంది.



## ఎటిపి ఫైనల్స్‌కు బోపన్న

**ఢిలీ:** భారత్ స్టార్ టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న ప్రతిష్టాత్మక అసోసియేషన్ ఆఫ్‌టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ)ఫైనల్స్‌కు అర్హతసాధించాడు. దాంతో ఈ టోర్నీలో ఆడుతున్న నాలుగో భారతీయుడిగా బపన్న రికార్డు సృష్టించాడు. డబుల్స్ భాగస్వామి, ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి బోపన్న ఈ ఏడాది చివర్లో ఏటీపీ ఫైనల్స్ బరిలోకి దిగనున్నాడు. రొలెక్స్ పారిస్ మాస్టర్స్ టోర్నీ నుండి నాథనీల్ లామ్మన్స్-జాక్సన్ విత్రోల జోడీ నిష్క్రమించడంతో బోపన్న ద్వయానికి అవకాశం వచ్చింది. గత ఏడాది ఏటీపీ సెమీ ఫైనల్స్‌లోనే ఇంటిదారి పట్టిన బోపన్న-ఎబ్డెన్ జంట ఈసారి టైటిల్ సాధించాలనే పట్టుదలతో ఉంది. నవంబరు 10న ఇటలీ వేదికగా ఏటీపీ ఫైనల్స్ ప్రారంభం కానున్నాయి. 8 రోజుల పాటు సాగే ఈ టోర్నీలో బోపన్న జోడీ ఎలైట్ గ్రూప్‌లో ఉంది. ఈ ఏడాది బోపన్న-ఎబ్డెన్‌లు ఆస్ట్రేలియా ఓపెన్ డబుల్స్ టైటిల్ కొల్లగొట్టారు. అంతే కాకుండా వరల్డ్ నంబర్ 1 ర్యాంక్ కూడా ఈ జోడీ సొంతమైంది.

# ఈ స్టార్ ప్లేయర్లే టార్గెట్



## వదులుకునేందుకు ఇష్టపడని ఫ్రాంచైజీలు

## రిటైనర్ల జాబితాలకు 36 గంటలే గడువు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో మెగా వేలం జరగనుంది. వచ్చే నెలలో ఆటగాళ్ల వేలం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వేలానికి ముందు రిటైన్షన్స్‌కు సమయం దగ్గరపడింది. ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5 గంటలకు వరకూ అన్ని ఫ్రాంచైజీలు వాళ్లన అట్టిపెట్టుకునే ప్లేయర్‌రిటైనర్ల జాబితాలను సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో దాదాపు అన్ని జట్లు రిటెన్షన్స్‌పై ఓ స్పష్టతకు వచ్చాయి. ఇప్పటికే రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను కూడా సిద్ధం చేసుకున్నాయి. ఇదే సమయంలో పలువురు స్టార్ ప్లేయర్లను వదులుకునేందుకు వివిధ ఫ్రాంచైజీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. మరోపక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం మాత్రమే కాదు, ఈ రిటెన్షన్ కూడా లైవ్‌లో ప్రసారం కానున్నాయి. రిటెన్షన్ పేరిట ఐపీఎల్ నిర్వాహకులు స్పెషల్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అన్ని జట్లు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను లైవ్‌లో చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశాన్ని ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు కల్పించున్నారు. కాగా ఆయా ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకునే ప్లేయర్ల జాబితాలు ఈవిధంగా ఉన్నాయి. ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ జాబితాలో రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, జస్ప్రిత్ బుమ్రా, హార్దిక్ పాండ్యను రిటైన్ చేసుకోనుంది. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ రిటైన్ జాబితాలో రవీంద్ర జడేజా, రుతురాజ్ గైక్వాడ్, శివం దూబే, ఎంఎస్ ధోనీ, డెవాన్ కాన్వే, మతీషా పతిరన, సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ రిటైన్ చేసుకునే జాబితాలో హెన్రిచ్ క్లాసెన్, పాట్ కమిన్స్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీశ్ కుమార్‌రెడ్డి, రాయల్స్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ రిటైన్ జాబితాలో విరాల్ కోహ్లీ, మహ్మద్ సిరాజ్, కోల్‌కత్తా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ రిటైన్ ప్లేయర్ల జాబితాలో రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, హర్షిత్ రానా, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ జాబితాలో రిటైన్షన్స్ కింద సంజూ శాంసన్, యశస్వీ జైస్వాల్, రియాన్ పరాగ్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రిటైనర్ల లిస్ట్‌లో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అభిషేక్ పోరెల్, గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ జాబితాలో శుభమన్‌గిల్, రషీద్‌ఖాన్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ సిద్ధం చేసిన ఆటగాళ్ల రిటైనర్ల జాబితాలో శశాంక్ సింగ్, అశుతోష్ శర్మ ఉన్నారు.

# వాణిజ్యం

# ఐఫోన్ల ఎగుమతుల్లో భారత్ దూకుడు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** భారత్‌లో ఆపిల్ ఐఫోన్ల తయారీ కేంద్రం వేగంగా ఎదుగుతోంది. ఈ యేడాది తొలి ఆరు నెలల్లో దాదాపు 6 బిలియన్ డాలర్లు అంటే రూ.50వేల కోట్లకుపైగా విలువైన ఐఫోన్లను ఎగుమతి చేసినట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. మొత్తంగా 2024 ఆర్థిక సంవత్సరంలో ఈ ఎగుమతులు దాదాపు 10బిలియన్ డాలర్లను దాటేయొచ్చని అంచనా. గతేడాది విక్రయాలతో పోలిస్తే ఇది మూడోవంతు వృద్ధి సాధించినట్లే. స్థానిక సబ్సిడీలు, నైపుణ్యం ఉన్న ఉద్యోగులను వినియోగించుకొని ఆపిల్ భారత్‌లో ఐఫోన్ల తయారీ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తోంది. ఇటీవలకాలంలో అమెరికా-చైనా మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దీంతో బీజింగ్‌పై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలన్న ఐఫోన్ లక్ష్యాలను సాధించడంలో న్యూఢిల్లీ కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే ఆపిల్‌కు ప్రధాన సరఫరాదారులుగా ఉన్న ఫాక్స్‌కాన్, పెగట్రాన్ సంస్థలు టాటా ఎలక్ట్రానిక్స్‌తో జట్టు కట్టాయి. ఫాక్స్‌కాన్ చెన్నై శివార్లలో అసెంబ్లింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. ఇక కర్ణాటకలోని టాటా గ్రూప్ ఫ్యాక్టరీ నుంచి ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యలో 1.7 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను ఎగుమతి చేశారు. ఈ ఫ్యాక్టరీని విస్ట్రాన్ నుంచి టాటాలు కొనుగోలు చేశారు. భారత్ నుంచి అమెరికాకు అత్యధికంగా ఎగుమతి అయ్యే రెండో సరకుగా ఐఫోన్ నిలిచింది. తొలి ఐదు నెలల్లో వీటి విలువ 2.88 బిలియన్ డాలర్లని ఫెడరల్ ట్రేడ్ మినిస్ట్రీ డేటా చెబుతోంది. మరోవైపు భారత్ మార్కెట్లో మాత్రం ఆపిల్ ఫోన్లు 7శాతం వాటాను మాత్రమే దక్కించుకుంది. ఇక్కడ కొత్తగా రిటైల్ స్టోర్లను ప్రారంభించింది.



తొలి స్టోర్‌ను న్యూఢిల్లీలో ఆ సంస్థ ఇసిఒ టిమ్‌కుక్ స్వయంగా ప్రారంభించారు. భారత్‌లో ఐఫోన్ల విక్రయాలు 2030 నాటికి 33 బిలియన్ డాలర్లకు చేరొచ్చని కూడా అంచనా వేసింది. భారత్‌లో ఆపిల్ వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొంది.

# ఫైనాన్షియల్ యాప్‌లో రూ.10కే డిజిటల్ గోల్డ్

**ముంబై, అక్టోబరు 29:** జియో ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన జియో పేమెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఆన్‌లైన్ పేమెంట్స్ అగ్రిగేటర్‌గా కొనసాగేందుకు ఆర్‌బిఐ నుంచి అనుమతి లభించింది. ఈ విషయాన్ని కంపెనీ మంగళవారం స్టాక్ ఎక్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది. అక్టోబరు 28 నుంచి సర్టిఫికేషన్ చెల్లుబాటు అవుతుందని కంపెనీ పేర్కొంది. ఈ నేపథ్యంలో జియో ఫైనాన్షియల్ షేరు మంగళవారం రాణించింది. ఎన్ఎస్ఇలో స్వల్పంగాలాభపడి రూ.323 వద్ద కొనసాగింది. మరోవైపు దన్‌తేరస్ సందర్భంగా జియో ఫైనాన్షియల్ సంస్థ కొత్త సేవలకు శ్రీకారం చుట్టింది. జియో ఫైనాన్షియల్ యాప్ ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేసేందుకు స్మార్ట్ గోల్డ్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. తమ యాప్ ద్వారా ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేయొచ్చని తెలిపింది. రూ.10 నుంచి పెట్టుబడి పెట్టొచ్చని పేర్కొంది. కావాలంటే డిజిటల్ గోల్డ్‌ను క్యాష్ రూపంలో గానీ, ఫిజికల్ గోల్డ్‌లోనూ పొందొచ్చని తెలిపింది. జియో ఫైనాన్షియల్, బ్లాక్‌రాక్ కలిసి రెండుజాయింట్ వెంచర్ కంపెనీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాయి. జియో బ్లాక్‌రాక్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, జియో బ్లాక్‌రాక్ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటు చేశాయి. ఈ మేరకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి సర్టిఫికెట్ అందుకున్నట్లు ఇరు కంపెనీలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి మ్యూచువల్ ఫండ్ కార్య కలాపాలను త్వరలో ప్రారంభించనున్నాయి.





# సుజ్లాన్ ఎనర్జీ నికర లాభం 96% వృద్ధి

**ముంబై, అక్టోబరు 29:** సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ తన రెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈక్రమంలో సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 96శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఫలితాల ప్రకటన తర్వాత ఇంట్రాడేలో కంపెనీ షేర్లు దాదాపు 4 శాతం పెరుగుదలను నమోదుచేశాయి. జులై-సెప్టెంబరు మధ్య త్రైమాసిక కాలంలో కంపెనీ లాభం రూ.200.20 కోట్లకు చేరుకుంది. అలాగే సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.2092.99 కోట్లుగా ఉంది. గడచిన యేడాది ఇదే త్రైమాసిక కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.102.29 కోట్లుగా ఉన్న విషయం విదితమే. అలాగే గత యేడాది ఆదాయం రూ.417.21 కోట్లుగా ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన కంపెనీ లాభాల్లో దాదాపు 96శాతంవృద్ధిని సాధించడంతో పాటు ఆదాయం 47.68 శాతం పెరగడంపై ఇన్వెస్టర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే త్రైమాసిక ప్రాతిపదికన మాత్రం కంపెనీ నికర లాభం త్రైమాసికంలో పోలిస్తే 34శాతం క్షీణతను చూసింది. ఇక కంపెనీ మంచి ఆర్డర్ పైప్ లైన్ కలిగి ఉండడం భవిష్యత్తు గ్రోత్‌పై ఆశావాదాన్ని క్రియేట్ చేస్తోంది. రెండవ త్రైమాసికంలో సుజ్లాన్ ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్‌టిపిసి సబ్సిడరీ కంపెనీ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీతో 1166 ఎండబ్ల్యూ విండ్ ఎనర్జీ ప్రాజెక్ట్‌పై సంతకం చేసింది. వాస్తవానికి దేశంలో జరిగిన విండ్ ఎనర్జీ డీల్స్‌లో ఇది అతిపెద్దది కావడంవిశేషం. ఈఒప్పందంలో ఎన్‌టిపిసి రెన్యూవబుల్ ఎనర్జీ కోసం 2 ప్రాజెక్టులు, ఇండియన్ ఆయిల్ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కోసం ఒక ప్రాజెక్ట్ ఉన్నాయి.





# క్షీణించిన మారుతి సుజుకీ లాభం

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** దేశీయ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకీ త్రైమాసిక ఫలితాల్లో లాభాల్లో క్షీణత నమోదు చేసుకుంది. సెప్టెంబరుతో ముగిసిన రెండవ త్రైమాసికంలో రూ.3,102 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.3,786 కోట్లతో పోలిస్తే 18శాతం క్షీణించింది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం రూ.37,339 కోట్ల నుంచి రూ.37,449 కోట్లకు పెరిగిందని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో మొత్తం విక్రయాలు 5,41,550 యూనిట్లకుచేరాయి. ఇక దేశీయ విక్రయాలు 4,63834 యూనిట్లకు, ఎగుమతులు 77,716 యూనిట్లకు చేరాయని పేర్కొంది. దేశీయ విక్రయాలు తగ్గుముఖం పట్టగా, ఎగుమతుల్లో మాత్రం 12.1 శాతం వృద్ధి నమోదైంది. ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేర్లు 6శాతం మేర క్షీణించాయి. ప్రస్తుతం 2.62 శాతం క్షీణించి రూ.11,184 వద్ద ట్రేడయ్యాయి.



# ఎన్‌టిపిసి గ్రీన్ ఐపిఒకు సెబి ఓకే

**ముంబై, అక్టోబరు 29:** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు మార్గం సుగమమైంది. ఐపిఒకు సెబి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.10వేల కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఐపిఒకు రానుంది. ఐపిఒ కోసం సెబీకి ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఈ యేడాది సెప్టెంబరు 18న దరఖాస్తు చేసుకోగా, తాజాగా ఆమోదం లభించింది. ఈ ఐపిఒ ద్వారా రూ.10 ముఖ విలువ కలిగిన కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. సబ్‌స్క్రిప్షన్‌లో ఉద్యోగులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని కంపెనీ తెలిపింది. రిజర్వేషన్ పోర్షన్‌లో భాగంగా అర్హులైన ఉద్యోగులకు డిస్కౌంట్ అందిస్తున్నట్లు పేర్కొంది. ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీలో షేర్ హోల్డర్ల కోటా ఉందని వెల్లడించింది. ఎవరి వద్ద అయితే ఎన్‌టిపిసి షేర్లు ఉంటాయో వాళ్లు ఈ కోటా ద్వారా ఐపిఒకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపిఒ ద్వారా వచ్చిన మొత్తంలో రూ.7,500 కోట్లను అనుబంధ సంస్థకు, రుణాలను చెల్లించడానికి కొంత మొత్తాన్ని, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం మిగిలిన డబ్బును ఉపయోగించనుంది. మొత్తం రూ.10 వేల కోట్లు సమీకరించాలకుంటున్న ఈ ఐపిఒ నవంబరు మొదటి వారంలో రానున్నట్లు తెలిసింది. అయితే ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ఎప్పుడు ప్రారంభం కానుందనే విషయాన్ని సంస్థ ఇంకా వెల్లడించలేదు. ఎన్‌టి పిసి గ్రీన్‌ఎనర్జీ, అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ప్రభుత్వ రంగ సంస్థ. జూన్‌లో ముగిసిన త్రైమాసికంలో సంస్థ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ.578.44 కోట్లుగాఉంది. ఐడిబిఐ కేపిటల్‌మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా ఉన్నారు.





# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 29:** దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. కొనుగోళ్ల అండతో లాభాల బాటపట్టాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి బ్యాంకింగ్ రంగ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. చివరికి సెన్సెక్స్ 363 పాయింట్లు లాభపడి 80,369 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా 127 పాయింట్లు పెరిగి 24,466 పాయింట్ల వద్ద నిలిచింది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రాఅండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్‌క్రూడాయిల్ బ్యారెల్‌ధర 71.95 డాలర్ల వద్దట్రేడయింది.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.